అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:06 సంచిక :138 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 29 - జనవరి - 2026

## బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు



2 లో

8 వ్యక్తిగత హోదాలో కాంగ్రెస్ సమావేశానికి వెళ్లా
8 ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్
8 బీఆర్ఎస్ పిటిషన్‌పై అఫిడవిట్ దాఖలు చేసిన దానం నాగేందర్
8 మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా బీఆర్ఎస్ నేను పార్టీ మారినట్లు భావిస్తోందని వెల్లడి
8 బీఆర్ఎస్ పార్టీకి తాను రాజీనామా చేయలేదన్న దానం నాగేందర్

## వైభవంగా మేడారం మహాజాతర



8 దేశంలో కుంభమేళా తర్వాత అంతటి గుర్తింపు
8 వైభవంగా జరుగుతున్న మేడారం మహాజాతర
8 ఆదివాసీల కోసం సమ్మక్క సారలమ్మల పోరు
8 వారి త్యాగానికి ప్రతీకంగా మేడారం మహాజాతర

## ఇది మద్యం తయారీదారు ప్రభుత్వమా? రైతు ప్రభుత్వమా?

- రాష్ట్రంలో మరో భారీ కుంభకోణం !
- సంచలన ఆరోపణలు చేసిన హరీశ్ రావు
- తెలంగాణలో మరో కొత్త స్కామ్ జరుగుతోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి సంచలన ఆరోపణ
- అబ్కారీ శాఖలో ఓ ముఖ్యనేత, మంత్రి కోటా కింద అవినీతి జరిగిందని ఆరోపించారు
- ఎక్సైజ్ శాఖలో కొత్తగా మైక్రో బేవరేజెస్ కు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు
- మైక్రో బేవరేజెల కోసం 110 అప్లికేషన్లు వచ్చాయని అంటున్నారని అలాంటప్పుడు వైన్స్ లకు లాటరీ తీసినట్లు వీటికి ఎందుకు లాటరీ తీయడం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు



హైదరాబాద్ : అబ్కారీ శాఖలో ఓ ముఖ్యనేత, మంత్రి కోటా కింద అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన హరీశ్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎక్సైజ్ శాఖలో కొత్తగా మైక్రో బేవరేజెస్ కు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని ఇందుకోసం 110 అప్లికేషన్లు వస్తే తొలుత 25 ఇవ్వబోతున్నట్లు చెప్పారు. అయితే ఇందులో మంత్రి కోట 4, మరో ముఖ్య నేత కోట కింద 21 మైక్రో బెవరేజులను సెలెక్ట్ చేసుకున్నారని పంచుకున్నారని ఆరోపించారు. ఈ మధ్య ముఖ్య నేతకు తోడై, నీడై, ఇంట్లోనే ఆ నాయకుడు ఉంటున్నాడని.. - మిగతా 2 లో

## రాజధానిలో భూములు లేని పేదలకు, అనాథలకు పింఛన్లు

- కేబినెట్ నిర్ణయాలివే
- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం
- పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్
- అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరు
- ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి 4,451 కోట్లు ప్రభుత్వ రుణ గ్యారెంటీ
- అర్జున్ అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం, డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం
- యువ క్రీడాకారులకు భవిష్యత్‌కు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ



అమరావతి : సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి పలమనేరులో లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అర్జున్ అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం, డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదించింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి 4,451 కోట్లు ప్రభుత్వ రుణ గ్యారెంటీని కేబినెట్ ఆమోదించింది.రాజధాని అమరావతి పరిధిలో వీధిపోటు - మిగతా 2 లో

## వెలిగొండపై జగన్‌ది అతిపెద్ద మోసం

8 ఆధారాలతో సహా బయటపెట్టిన మంత్రి నిమ్మల
8 వెలిగొండపై జగన్ ప్రభుత్వం ప్రజలను దగా చేసిందన్న మంత్రి నిమ్మల
8 పూర్తి కాని ప్రాజెక్టును ఎన్నికల ముందు జాతికి అంకితం చేశారని ఆరోపణ
8 టన్నెళ్లు, హెడ్ రెగ్యులేటర్, ఫీడర్ కెనాల్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని వెల్లడి
8 రూ.900 కోట్ల నిర్వాసితుల ప్యాకేజీని గత ప్రభుత్వం చెల్లించలేదని విమర్శ
8 2026 నాటికి వెలిగొండను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టీకరణ



అమరావతి : గత వైసీపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలను ఘోరంగా మోసం చేసిందని, పనులు పూర్తికాకుండానే ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించి 'క్రెడిట్ చోరీ'కి పాల్పడిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల నిర్లక్ష్యాన్ని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న పనుల పురోగతిని గణాంకాలు, ఫొటోలతో సహా వివరించారు. 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్టును - మిగతా 2 లో

## రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై జనసేన చర్యలు

8 విచారణకు కమిటీ ఏర్పాటు
8 రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై మహిళ ఆరోపణల దుమారం
8 ఆరోపణలపై విచారణకు జనసేన త్రిసభ్య కమిటీ ఏర్పాటు
8 విచారణ పూర్తయ్యేంత వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని శ్రీధర్‌కు ఆదేశం
8 వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిటీకి సూచన



అమరావతి : ఏపీ రాజకీయాల్లో కలకలం రేపిన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంలో జనసేన పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీధర్‌పై ఓ మహిళ చేసిన ఆరోపణలు, విడుదల చేసిన వీడియోల నేపథ్యంలో ఈ అంశంపై విచారణ జరిపేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన - మిగతా 2 లో

## వికసిత్ భారత్‌కు 2026 పునాది సంవత్సరం

8 రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
8 పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
8 ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
8 ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల
8 బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు
8 ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామన్న కాంగ్రెస్ పార్టీ



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు.బంకిం చంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి ం- మిగతా 2 లో




2 లో..

అమెజాన్‌లో మరో భారీ లేఆఫ్స్.
16,000 మంది ఉద్యోగుల తొలగింపు

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి

8 సీఎం ఫడ్నవీస్‌కు ప్రధాని మోదీ, అమిత్ షా ఫోన్
8 ప్రమాదంలో అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి చెందినట్లు డీజీసీఏ ధ్రువీకరణ
8 ల్యాండింగ్ సమయంలో అదుపుతప్పి కూలిపోయిన విమానం
8 సీఎం ఫడ్నవీస్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్న ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా
8 స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా జరిగిన దుర్ఘటన



2 లో

# సంపాదకీయం

## దీర్ఘకాల ఆకాంక్ష

ఆలోచనకూ, అది సాకారం కావటానికీ మధ్య ఇరవై రెండేళ్ల సుదీర్ఘకాలం పట్టిందంటే కొంత ఆశ్చర్యం కలుగుతుంది. భారత్, యూరోపియన్ యూనియన్(ఈయూ)ల మధ్య మంగళవారం సంతకాలైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) వెనక ఇలాంటి ఆశ్చర్య పోయే సంగతులు చాలానే ఉన్నాయి. బహుశా 'నియమాల ఆధారిత' అంతర్జాతీయ క్రమాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ధ్వంసించటం మొదలెట్టకపోతే ఈ ఎఫ్‌టీఏకు మరికొంత సమయం పట్టేదేమో! ఈయూతో ఒప్పందమంటే ఆర్థిక స్థోమత పుష్కలంగా ఉన్న 27 యూరోప్ దేశాలతో బహువిధ రంగాల్లో ప్రగాఢమైన అనుబంధం ఏర్పడటమే! అందుకే ఈ ఒప్పందాన్ని 'సకల ఒప్పందాలకూ తల్లిలాంటిద'ని చెప్పటంతో పాటు, దీన్ని కేవలం వాణిజ్య ఒప్పందంగా కాక, ఉమ్మడి శ్రేయస్సు కోసం రూపొందించిన 'బ్లూ ప్రింట్'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు.భారత్, ఈయూలు రెండూ ప్రపంచ జీడీపీలో 25 శాతం, వాణిజ్యంలో మూడోవంతు వాటా కలిగివున్న రెండు ప్రధాన ఆర్థికవ్యవస్థలు. విడిగా చూస్తే మన దేశం ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థికవ్యవస్థ. కూటమిగా ఈయూ రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ. ఉక్రెయిన్ యుద్ధం వంటి ఆటుపోట్లు... అమెరికా, చైనాల నుంచి తీవ్రమైన పోటీ ఉన్నా ఈయూ ఆర్థిక వ్యవస్థ నిలబడగలుగుతోంది. మన డెయిరీ రంగానికి ఎఫ్‌టీఏలో మినహాయింపు ఇచ్చేందుకు ఈయూ అంగీకరించింది. అయితే చిన్న, మధ్యతరహా సంస్థల ప్రవేశానికీ, సర్వీసుల రంగానికీ మన దేశం వెసులుబాటు నిచ్చింది. కార్ల దిగుమతిపై ఉన్న 110 శాతం సుంకాలు పది శాతానికి పడిపోతాయి. ఎన్నడో 2004లో ఒక ఆలోచనగా బయల్దేరిన ఎఫ్‌టీఏ జాప్యం కావటంలో ఈయూ మొండి వైఖరే ప్రధాన కారణం. అసలు దానిపై చర్చల ప్రారంభానికే మూడేళ్లు పట్టింది. అప్పట్లో ఈయూకు చైనాయే ఇష్టసఖి. అందుకే భారత్‌ను పెద్దగా పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ అమెరికాతో మనకు కుదిరిన పౌర అణు ఒప్పందం '123' దాని కళ్లు తెరిపించింది. 2013లో ఎఫ్‌టీఏ కోసం ఈయూ విధించిన షరతులు లీకైనప్పుడు నిరస నలు వెల్లువెత్తాయి. మేధాసంపత్తి హక్కుల పేరిట తన ఫార్మా రంగాన్ని రక్షించుకోవ టానికి ఎఫ్‌టీఏలో ఈయూ పెట్టిన నిబంధన మన ప్రజారోగ్య రంగానికి చేటు తెస్తుందని, జెనెరిక్ మందుల ఉత్పత్తి నిలిచిపోతుందని ఆక్స్‌ఫామ్ వంటి సంస్థలు హెచ్చరించాయి.సాగు రంగంపై అది చూపగల ప్రభావంపైనా భయాందోళనలు వ్యక్తమ య్యాయి. ఇవి గాక అనంతర కాలంలో కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తినిచ్చే 370వ అధికరణం రద్దు, పౌరసత్వ సవరణ చట్టం వగైరాలు ఈయూకు అభ్యంతరకరం అనిపించాయి. ఈమధ్య పలు దేశాలతో మనకు ఎఫ్‌టీఏలు కుదిరాయి. ఆస్ట్రేలియా, బ్రిటన్, న్యూజిలాండ్, ఒమన్, మారిషస్, యూఏఈలతోపాటు ఐస్‌ల్యాండ్, లిచెన్‌స్టీన్, నార్వే, స్విట్జర్లాండ్‌లతో కూడిన యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య సంఘం(ఈఎఫ్‌టీఏ)తో సైతం ఎఫ్‌టీఏలపై సంతకాలు చేసింది. ఈయూతో సంబంధంలేని కూటమి ఈఎఫ్‌టీఏ. ఉభయపక్షాల ద్వైపాక్షిక వాణిజ్యం విలువ నిరుడు మార్చి ఆఖరునాటికి 13,600 కోట్ల డాలర్లు. ఈయూ సరుకుల ఎగుమతుల జాబితాలో భారత్‌ది అగ్రస్థానం. అయితే తాజా ఎఫ్‌టీఏ అమల్లోకి రావటానికి కొన్ని అవరోధాలున్నాయి. ఈ నెల 1 నుంచి కార్బన్ బోర్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం(సీబీఏఎం) పేరిట ఈయూ అమల్లోకి తెచ్చిన 'పర్యా వరణ పన్ను' ప్రధాన అవరోధం. ఉక్కు, సిమెంట్, అల్యూమినియం, ఎరువుల వంటివి చవగ్గా ఉత్పత్తి చేయటానికి కర్బన ఉద్గారాల ముప్పును భారత్ పట్టించుకోవటం లేదని, అందుకే ఇది అవసరమని ఈయూ వాదన. దీన్ని మన దేశం ఖండిస్తోంది. కేవలం తమ ఉత్పత్తుల్ని రక్షించుకోవటానికి ఇదొక సాకు మాత్రమేనన్నది మన వాదన. సీబీఏఎం నుంచి భారత్‌కు మినహాయింపు ఇస్తుందా, అసలు దాని అమలునే ఈయూ వాయిదా వేస్తుందా అన్నది చూడాలి. ఇవిగాక ఆరోగ్యం, భద్రత ప్రమాణాలు... కార్మిక హక్కులు, పర్యావరణ పరిరక్షణ, లింగ సమానత్వం వంటివి కూడా ఉన్నాయి. కానీ ట్రంప్ దూకుడు నుంచి కాపాడుకోవాలంటే ఇలాంటి సాకులు వదులుకోక తప్పదు. మొత్తానికి 27 యూరోప్ దేశాల చట్టసభలతోపాటు ఈయూ పార్లమెంటు, మన పార్లమెంట్ ధ్రువీకరించాక ఎఫ్‌టీఏ అమలు

## రాజధానిలో భూములు లేని పేదలు, అనాథలకు పింఛన్లు



**మొదటిపేజీ తరువాయి** - భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరును ఆమోదించింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయి ంపులకు కేబినెట్ ఆమోదించింది. పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం తెలిపింది. ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదించింది. తిరుపతి, విశాఖపట్నంలో శిల్పారామం ప్రాజెక్టుల కోసం ఎం&ఎస్ గార్డెన్‌సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌కు జారీ చేసిన ఎల్వోఐలను రద్దు చేసి, కొత్తగా ఈవోఐలను ఆహ్వానించాలని మంత్రివర్గం నిర్ణయించింది.పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం & వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం తెలిపింది. పీఎంవై(యూ) మౌలిక సదుపాయాల పనులను రద్దు చేసి, తిరిగి టెండర్లు పిలవడం, రూ.226.36 కోట్ల సవరించిన అనుమతిని ఆమోదించింది. శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ చట్టం, 2006 లోని "లెప్రసీ" అనే పదాన్ని తొలగిస్తూ సవరణకు ఆమోదం తెలిపింది. ఏపీఎస్పీసీఎల్ రుణాల ద్వారా వనరుల సమీకరణకు సంబంధించి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన మెమోలను ఆమోదించింది. ద్వారకా తిరుమలలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణానికి 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) బిల్లు, 2026ను రాష్ట్ర శాసనసభ ముందు ప్రవేశపెట్టేందుకు మంత్రివర్గం అనుమతి తెలిపింది.టీటీడీ లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కేబినెట్‌లో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారంపై చర్చించారు. దీనిపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ చార్జిషీట్ వేసిన విషయాన్ని అధికారులు చెప్పారు. సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన దానిపై స్పందించాలని సీఎం చంద్రబాబు మంత్రులకు సూచించారు.ఒలింపియన్, అర్జున అవార్డు గ్రహీత యర్రాజీ జ్యోతికి ప్రోత్సాహకాలు కేబినెట్ ఆమోదంపై క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పేరు తెచ్చిన క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో క్రీడాకారుల భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉంటుందని అన్నారు. యర్రాజీ జ్యోతికి ప్రోత్సాహకాలు అందించడంలో మంత్రి నారా లోకేశ్ చూపిన ప్రత్యేక చొరవకు ధన్యవాదాలు తెలిపారు. యువ క్రీడాకారులకు భవిష్యత్‌కు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

## వెలిగొండపై జగన్‌ది అతిపెద్ద మోసం

**మొదటిపేజీ తరువాయి** - పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశంలో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.గత మార్చి 6న, ఎన్నికలకు ముందు, నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, కానీ ఆ రోజుకు ప్రాజెక్టులో కీలకమైన పనులన్నీ అసంపూర్తిగానే ఉన్నాయని నిమ్మల ఆరోపించారు. "ప్రాజెక్టు పూర్తయితే పండగ వాతావరణం ఉండాలి. కానీ, ఆనాడు 144 సెక్షన్ పెట్టి, రైతు నాయకులను, నిర్వాసితులను హౌస్ అరెస్టులు చేసి పోలీసు పహారా మధ్య ప్రారంభోత్సవం చేయడం, జగన్ ప్రభుత్వ మోసానికి నిలువెత్తు నిదర్శనం" అని ఆయన విమర్శించారు.

**పూర్తి కాని పనులు.. ప్రమాదకర స్థితి**

మంత్రి నిమ్మల ప్రాజెక్టులోని ప్రతి దశలోనూ వైసీపీ ప్రభుత్వం వదిలేసిన పనులను వివరంగా తెలియజేశారు.శ్రీశైలం నుంచి నీటిని టన్నెల్‌లోకి మళ్లించే హెడ్ రెగ్యులేటర్ వద్ద 4,300 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పని మిగిలి ఉండగానే ప్రాజెక్టును ప్రారంభించారని తెలిపారు. దానికి రక్షణగా ఉండే వింగ్స్, రిటర్న్స్ నిర్మించకపోవడంతో నీటిని వదిలితే మొత్తం నిర్మాణం కూలిపోయే ప్రమాదం ఉండేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.టన్నెల్ 1 & 2: టన్నెల్ 1లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించాల్సి ఉందని, టన్నెల్ 2లో దాదాపు 7 కిలోమీటర్ల లైనింగ్, 4,924 మీటర్ల బెంచింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. "లైనింగ్ చేయకుండా నీటిని వదిలితే సొరంగం కూలిపోయే ప్రమాదం ఉంది. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 702 మీటర్ల లైనింగ్ చేస్తే, మేము 18 నెలల్లోనే 3,708 మీటర్ల పని పూర్తి చేశాం" అని ఆయన పోల్చి చెప్పారు.టన్నెల్ బోరింగ్ మెషిన్ (దీవీ): టన్నెల్ 2లో 11వ కిలోమీటరు వద్ద 600 అడుగుల పొడవైన భారీ టన్నెల్ బోరింగ్ మెషిన్ (దీవీ) చిక్కుకుపోయిందని, అది నీటి ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకుంటుందని తెలిపారు. దాన్ని తొలగించకుండా హైకోర్టు ఇచ్చిన స్టేను వెకేట్ చేయించడానికి కూడా గత ప్రభుత్వం ప్రయత్నించలేదని ఆరోపించారు.ఫీడర్ కెనాల్, నిర్వాసితులు: 11,500 క్యూసెక్కుల నీటిని తట్టుకోవాల్సిన 21 కిలోమీటర్ల ఫీడర్ కెనాల్, చిన్నపాటి వర్షానికే గండ్లు పడిన దారుణ స్థితిలో ఉందని ఫోటోలు చూపించారు. ఇప్పుడు రూ.456 కోట్లతో ఈ పనులను ప్రారంభించామని తెలిపారు. అత్యంత ముఖ్యంగా, ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ఇవ్వాల్సిన రూ.900 కోట్ల ఆర్&ఆర్ ప్యాకేజీని గత ప్రభుత్వం చెల్లించలేదని, పునరావాస కాలనీల నిర్మాణం చేపట్టలేదని మండిపడ్డారు.

**పదేపదే తప్పుడు తేదీలు**

జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు 2020 నుంచి 2023 వరకు నాలుగుసార్లు వేర్వేరు తేదీల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పి, చివరకు ఏ పనీ చేయకుండా ఎన్నికల ముందు ప్రారంభోత్సవ నాటకమాడారని నిమ్మల విమర్శించారు. పూర్తికాని ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కావాలని వైకాపా ఎమ్మెల్యేలే అడగడం వారి మోసానికి సాక్ష్యమని అన్నారు. హంద్రీనీవా తరహాలోనే, వెలిగొండను కూడా 2026 నాటికి పూర్తి చేసి ప్రకాశం జిల్లా రైతుల దశాబ్దాల కలను నిజం

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి

**మొదటిపేజీ తరువాయి** - మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతి సమీపంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. విమానంలో ప్రయాణిస్తున్న ఇదుగురూ మరణించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారికంగా ధ్రువీకరించింది.బుధవారం ఉదయం ముంబై నుంచి బయలుదేరిన విమానం, సుమారు 9 గంటల సమయంలో బారామతి వద్ద ల్యాండింగ్ అవుతుండగా అదుపుతప్పి కూలిపోయింది. ప్రమాద తీవ్రతకు విమానంలో మంటలు చెలరేగి, దట్టమైన పొగలు అలముకున్నాయి. విమాన శకలాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. జిల్లా పరిషత్, పంచాయతీ సమితి ఎన్నికల నేపథ్యంలో బారామతిలో



ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు ఆయన వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

**ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి**

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారు వెంటనే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఫోన్ చేసి ప్రమాద వివరాలను, తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాద వార్త తెలియగానే అజిత్ పవార్ కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటనా స్థలానికి బయలుదేరారు.సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సేవలు, భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మూడు మృతదేహాలను బారామతి మెడికల్ కాలేజీకి తరలించామని, మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని పుణె ఎస్పీ తెలిపారు. డీజీసీఏ అధికారుల బృందం కూడా ప్రమాద స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించింది.

## రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై జనసేన చర్యలు

**మొదటిపేజీ తరువాయి** - కమిటీని నియమించింది. విచారణ పూర్తయ్యేంత వరకు శ్రీధర్‌ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది.ఈ మేరకు జనసేన పార్టీ ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "తిరుపతి జిల్లా రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీ అరవ శ్రీధర్‌పై ప్రసార మాధ్యమాలలో వచ్చిన వార్తలు, ఒక మహిళ చేసిన ఆరోపణలపై విచారణ చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది" అని ప్రకటనలో పేర్కొంది. టి. శివశంకర్, తంబళ్ళపల్లి రమాదేవి, టి.సి. వరుణ్‌లతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపింది.ఏడు రోజుల్లోగా కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను ఆదేశించారు. ఆరోపణల్లోని నిజానిజాలను విచారించి, వారం రోజుల్లోగా పార్టీకి నివేదిక సమర్పించాలని కమిటీకి సూచించారు. ఈ నివేదికను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం ఉంటుందని, అప్పటివరకు శ్రీధర్ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనరాదని జనసేన స్పష్టం చేసింది.

## వికసిత్ భారత్‌కు 2026 పునాది సంవత్సరం

**మొదటిపేజీ తరువాయి** - చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు.కాగా, సమావేశాలకు ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో తెలిపింది.

## ఇది మద్యం తయారీదారు ప్రభుత్వమా? రైతు ప్రభుత్వమా?

**మొదటిపేజీ తరువాయి** - ఈ మధ్య వార్తల్లో కూడా ఉన్నారని ఆరోపించారు. కారు నేరుగా ముఖ్య నేత ఇంట్లోకి వెళ్తుందని, ఈ మధ్య ఈ ముఖ్య నేత తిరుపతి వెళ్తే సదరు నేత నీడగా వెంటే ఉన్నాడని ఆరోపించారు. ఒక్కో బ్రేవరీకి 1.80 కోట్లుగా ధర నిర్ణయించారని ఇందులో రూ.ఒక్కటిన్నర కోటి ముఖ్యనేతకు, మిగతా రూ.30 లక్షలు తోడు నీడ కు అని ఆరోపించారు. 21 తోడు నీడ ఫైనల్ చేసుకుంటే 4 మంత్రి ఫైనల్ చేసుకున్నారన్నారు.

**లాటరీలు ఎందుకు తీయలేదు?:**

మైక్రో బేవరేజేల కోసం 110 అప్లికేషన్లు వచ్చాయని అంటున్నారని అలాంటప్పుడు వైన్స్ లకు లాటరీ తీసినట్టు వీటికి ఎందుకు లాటరీ తీయడం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా లిక్కర్ సరఫరా చేసే సంస్థలకు 4500కోట్లు బకాయిలు పడ్డారని, కొన్ని బకాయిలు 16 నెలలకు పైబడి ఉన్నాయన్నారు. గతంలో ఎన్నడు కూడా ఈ విధమైన పరిస్థితి లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 15 రోజుల్లో చెల్లింపులు జరిగేవన్నారు. బకాయిల వల్ల సరఫరా ఆగిపోయిందని దీంతో చాలా షాప్‌లలో సరుకు అందుబాటులో లేకుండా పోతోందన్నారు. ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు కూడా సరఫరా నిలిపివేస్తామని హెచ్చరిచాయని లేఖలు కూడా రాశాయన్నారు. వాటాల పంపకాల్లో తేడాతోనే బకాయిలు నిలిచిపోయాయని ఆరోపించారు. రానున్న రోజుల్లో మరికొన్ని బ్రాండ్స్ నిలిపివేసే పరిస్థితి ఉన్నదని దీనితో ప్రభుత్వం ఆదాయం పడిపోతోందన్నారు. ఇప్పటికే హోలోగ్రామ్ టెండర్లు విషయంలో ముఖ్య నేత అల్లుడుకి, మంత్రి కొడుక్కి కావాలని పట్టుపట్టారని ఆరోపించారు.

**బీర్ కంపెనీలకు ఉన్న ప్రాధాన్యత రైతులకు లేదు:**

ఈ ప్రభుత్వం బీర్ కంపెనీలకు ఇచ్చిన ప్రాధాన్యత రైతులకు ఇవ్వడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. మీకు బిర్ల కంపెనీలు ముఖ్యమా... రైతులు ముఖ్యమా అంటే బీరు కంపెనీలే ముఖ్యం అంటున్నారని ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా సింగూరు డ్యాం రిపేర్ పేరు మీద రైతులకు క్రాఫ్ హాలిడే ప్రకటించారని ఈ ప్రాజెక్టు కింద. 40వేల ఎకరాలకు సాగునీరు అందడం లేదన్నారు. మెదక్ జిల్లా ఘనపూర్ ఆయకట్ట కింద 30వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. ఇదే సంగారెడ్డి జిల్లాలో ఉన్న బీరు కంపెనీలకు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా నీటి సరఫలా జరుగుతోందని ఇది మద్యం తయారీదారు ప్రభుత్వమా? లేక రైతు ప్రభుత్వమా? అని నిలదీశారు. అబ్కారీ శాఖ స్పెషల్ సీఎస్ సంగారెడ్డి జిల్లాకు వెళ్లి నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమై రైతులకు నీటి సప్లై ఆపి బీర్ల కంపెనీలకు నీటి కొరత రాకుండా చూడండని ఆదేశించారని ఆరోపించారు.

## అమెజాన్‌లో మరో భారీ లేఆఫ్స్

**మొదటిపేజీ తరువాయి** - ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 16,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. మూడు నెలల వ్యవధిలో కంపెనీ ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగాల కోత విధించడం ఇది రెండోసారి. సంస్థలో చేపడుతున్న అదనపు సంస్థాగత మార్పులలో భాగంగానే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది.ఈ విషయంపై అమెజాన్ పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెత్ గెల్లెట్టి ఒక బ్లాగ్ పోస్ట్‌లో స్పందించారు. "ఇది కష్టమైన వార్త అని నాకు తెలుసు. సంస్థను బలోపేతం చేసేందుకు, అనవసరమైన లేయర్‌లను తగ్గించి, యాజమాన్య బాధ్యతను పెంచేందుకు అక్టోబర్‌లో ప్రారంభించిన ప్రక్రియను కొన్ని బృందాలు ఇప్పుడు పూర్తి చేశాయి" అని ఆమె వివరించారు. ఈ క్రమంలోనే సుమారు 16,000 ఉద్యోగాలపై ప్రభావం పడుతోందని ఆమె పేర్కొన్నారు.ఉద్యోగం కోల్పోయిన వారికి అండగా ఉంటామని అమెజాన్ హామీ ఇచ్చింది. అమెరికాలోని ఉద్యోగులకు కొత్త ఉద్యోగం వెతుక్కోవడానికి 90 రోజుల సమయం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఆ తర్వాత కూడా ఉద్యోగం దొరకని వారికి సెవరాన్స్ ప్యాకేజీ, ఆరోగ్య బీమా, ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు వంటి ప్రయోజనాలను అందిస్తామని స్పష్టం చేసింది.అయితే, ప్రతి కొన్ని నెలలకు ఇలాంటి లేఆఫ్‌లు ప్రకటించడం తమ ప్రణాళిక కాదని కంపెనీ స్పష్టం చేసింది. అదే సమయంలో తమ భవిష్యత్తుకు అవసరమైన వ్యూహాత్మక విభాగాల్లో పెట్టుబడులు, నియామకాలు కొనసాగిస్తామని బెత్ గెల్లెట్టి తెలిపారు. గతంలో ప్రకటించిన 14,000 ఉద్యోగాల కోతకు ఇది అదనం.

## బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు



**మొదటిపేజీ తరువాయి** - నేను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని, 2024 మార్చిలో వ్యక్తిగత హోదాలో కాంగ్రెస్ పార్టీ సమావేశానికి వెళ్లానని, దీంతో మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా నేను పార్టీ మారినట్లు బీఆర్ఎస్ భావిస్తోందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పీకర్ ప్రసాద్ కుమార్ వద్ద అఫిడవిట్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై ఆయన ఈ అఫిడవిట్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న పిటిషన్‌ను కొట్టివేయాలని సభాపతిని కోరారు.2023లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచానని, ఆ పార్టీకి తాను రాజీనామా చేయలేదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసిన విషయం కూడా తనకు తెలియదని అన్నారు. ఓసారి కాంగ్రెస్ సమావేశానికి వెళ్లినప్పటికీ వ్యక్తి గత హోదాలో వెళ్లానని పేర్కొన్నారు. ఆ పార్టీ అనర్హత పిటిషన్‌లోని అంశాలపై మాత్రమే వివరణ ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో కోర్టు తీర్పులను అనుసరించి తన అనర్హత పిటిషన్ చెల్లుబాటు కాదని అన్నారు.అనర్హత పిటిషన్ తర్వాత పరిణామాలను అనుబంధ సమాచారంగా అంగీకరించవద్దని దానం నాగేందర్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ నెల 30న విచారణకు హాజరు కావాలని దానం నాగేందర్‌కు స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు.

## వైభవంగా మేడారం మహాజాతర

**మొదటిపేజీ తరువాయి** - పూజలందుకుంటున్న కోయ వీరుల చరిత్ర అది. వీరత్వమే దైవత్వంగా మారి ఆదివాసీలకు ఆరాధ్యులయ్యారు సమ్మక్క - సారక్కలు. ఆ వీర వనితల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గిరిజన మేడారం జాతర ప్రారంభం వెనుక ఓ కథ ప్రచారంలో ఉంది. కొన్ని వందల ఏళ్ల క్రితం ప్రస్తుత మేడారం ప్రాంతాన్ని మేడరాజులు పరిపాలించేవారు. వారు కాకతీయులకు సామంతులుగా ఉండేవారు. ఐతే, మేడారానికి చెందిన కొందరు కోయదొరలు గోదావరీ తీరంలోని అడవికి వేటకు వెళ్లినప్పుడు అక్కడ ఒక పాప పులులతో ఆడుకోవడం గమనించారు. ఆ పాపను తీసుకొచ్చి మాఘశుద్ధ పౌర్ణమి రోజున ఆమెకు సమ్మక్క అని నామకరణం చేశారట. ఎప్పుడైతే ఆ పాప గ్రామంలోకి అడుగుపెట్టిందో అప్పటినుంచే అక్కడ సకల శుభాలు కలిగినట్లు చరిత్ర చెబుతోంది. తదనంతర కాలంలో సమ్మక్క, పగిడిద్ద రాజులకు వివాహం జరిగింది. ఆ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు పిల్లలు జన్మించారు. గోవిందరాజుకు సారలమ్మను ఇచ్చి పెళ్లి చేశారు.కప్పం కట్టాలని కాకతీయరాజులు ఆదేశాలు : కొంతకాలం తర్వాత మేడారం ప్రాంతంలో కరవు కాటకాలు సంభవించి కోయగూడెం వాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఐతే, తిండి దొరక్క అల్లాడుతున్న గిరిపుత్రులకు 'గోరు చుట్టుపై రోకటి పోటులాగా' కప్పం కట్టాలని కాకతీయరాజులు ఆదేశాలు జారీ చేశారు. దీనిని కోయదొరలు వ్యతిరేకించారు. తననే ధిక్కరిస్తున్నారనే కోపంతో కాకతీయ సామ్రాజ్యాధినేత ప్రతాపరుద్రుడు యుద్ధం ప్రకటించాడు. కరవు కాటకాలతో అల్లాడుతుంటే కప్పమెట్లా కట్టాలంటూ మొరపెట్టుకున్నా వినకుండా గిరిపుత్రులపైకి దండెత్తి వచ్చాడు. దీంతో గిరిజన ప్రజల్ని కాపాడుకునేందుకు కోయదొరలు కదన రంగంలోకి దూకారు. సమ్మక్క- సారక్కలతో పాటు పగిడిద్దరాజు, జంపన్న, నాగులమ్మ, గోవిందరాజులు కాకతీయులతో వీరోచిత పోరాటం చేశారు. గిరిజన జాతి విముక్తి కోసం కత్తిపట్టి శత్రుమూకను చీల్చి చెండాడారని కథ ప్రాచుర్యంలో ఉంది.గిరిజనులకు-కాకతీయ సేనలకు భీకర యుద్ధం : ఐతే, కాకతీయులు- వనదేవతల మధ్య ములుగు జిల్లా లక్నవరం సరస్సు వద్ద గిరిజనులకు-కాకతీయ సేనలకు భీకర యుద్ధం జరిగింది. సంప్రదాయ ఆయుధాలతో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ, జంపన్న, గోవింద రాజులు వీరోచితంగా పోరాడి నేలకొరిగారు. ఆ మరణ వార్త తట్టుకోలేక జంపన్న సంపెంగ



వాగులో దూకి ప్రాణాలు వదిలారు. వీరుడి ప్రాణత్యాగానికి గుర్తుగా సంపెంగ వాగు జంపన్న వాగుగా మారింది. ఈ పరిణామాలతో రగిలిపోయిన సమ్మక్క కాకతీయులు సైనికులపై కన్నెర్ర జేసింది. కాళికాదేవిలా మారి శత్రువుల శిరస్సులు ఖండించింది. చేతికందినవారిని అందినట్లే యమపురికి పంపించింది. ఆ ధాటికి తట్టుకోలేక శత్రువులు దొంగ దెబ్బతీశారు. సమ్మక్క ఒళ్లంతా గాయాలతో రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెతుక్కుంటూ చిలుకల గుట్టకు వెళ్లిన గిరిజనులకు ఆ ప్రాంతంలో కుంకుమభరిణె రూపం కోయదొరల కంటపడినట్లు ఆదివాసీలు చెబుతారు. వీరోచితంగా పోరాడిన వీరవనితను వెన్నుపోటు పొడిచి గెలవడం నిజమైన విజయం కాదని ప్రతాపరుద్రుడు భావించాడు. పైగా యుద్ధరీతిని, యుద్ధ సమయంలో సైనికులు చేసిన తప్పిదాలను తెలుసుకున్నారు. కోయరాజులు కట్టాల్సిన కప్పాన్ని రద్దు చేసి, సమ్మక్క భక్తుడై కానుకలు సమర్పించారు. రెండేళ్లకోసారి జాతర నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. నాటి నుంచి ఆదివాసీల కోసం అమరులైన వనదేవతలకు రెండేళ్లకోసారి అంగరంగ వైభవంగా జాతర జరుగుతోంది.కుంకుమ భరిణెనే సమ్మక్కగా భావించి మాఘ శుద్ధ పౌర్ణమి ముందు వచ్చే బుధవారం నుంచి 4 రోజుల పాటు వనదేవతల జాతరను భక్తి శ్రద్ధలతో జరుపుకొనే సాంప్రదాయం కొనసాగుతోంది. గుడి లేకపోయినా సమ్మక్క, సారలమ్మల త్యాగాలను గుర్తించిన గూడెం ప్రజలు అమ్మవార్లను గుండెల్లో కొలువుంచి మొక్కులు చెల్లించుకుంటారు. అందుకే, పచ్చని అడవిలో జరిగే ఆ పవిత్ర జాతర జనసందోహంతో కిటకిటలాడుతుంది.

# దారులన్నీ వనదేవతల చెంతకే

## కొలాహలంగా మారిన మేడారం



**అక్షర విజేత, మేడారం ప్రతినిధి :** బుధవారం ప్రారంభమై 4 రోజుల పాటు జరగనున్న వనజాతర. సారక్క ఆగమనంతో మొదలు కానున్న మహాజాతర.. ఏలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం. బుధవారం సాయంత్రం సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజుల రాకతో మహాజాతర మొదలు కానుంది ఆ తర్వాత బుధవారం సమ్మక్క తల్లి గద్దెపై కొలువుదీరనుండగా వనదేవతలతో నిండు జాతర ఆవిష్కృతం కానుంది, ఆంధ్రప్రదేశ్?, ఛత్తీస్?గఢ్?, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వనదేవతల చెంతకు చేరుతున్నారు, జంపన్నవాగులో స్నానాలాచరించి నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తున్నారు, మేడారం మహా జాతరను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది, ఆలయ అభివృద్ధి, జాతర ఏర్పాట్ల కోసం రూ.251 కోట్ల వ్యయం చేసింది, మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది మేడారం జాతరలోవిధులు నిర్వహించనున్నారు

# నామినేషన్ ప్రక్రియను సందర్శించిన: జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చేర్యాల పట్టణంలోని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం మరియు దుబ్బాక మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను ను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. ముసిపాలిటీ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. మన జిల్లాలో చేర్యాల, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపాలిటీలో బుధవారం నుండి 3 రోజుల పాటు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా మున్సిపల్ సెంటర్ లో నామినేషన్ స్వీకరించడం జరుగుతుంది. 4 మున్సిపాలిటీల్లో 72 వార్డులలో 176 పోలింగ్ స్టేషన్ లలో ఫిబ్రవరి 11 వ తేదీన పోలింగ్, 13 వ తేదీన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం సెంటర్ చుట్టు 100 మీటర్లలో 144 సెక్షన్ అమలుతో పాటు నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి పంపించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. నామిని అభ్యర్థి సెంటర్ కి వచ్చిన సమయం నుండి నామినేషన్ వేసి బయటికి వెళ్ళే సమయాన్ని నోట్ చేసుకుని మొత్తం ప్రక్రియను వీడియో తీయించాలని మున్సిపల్ కమిషనర్లు ఆదేశించారు. నామినేషన్ సెంటర్ లో ఫోన్ అనుమతి లేదని అన్ని సెంటర్లలో 100 శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని తెలిపారు.

# లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్ లో డిపాజిట్ చేయాలి

## పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్



**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** కమిషనర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల సాధారణ మున్సిపల్, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో 31-01-2026 రోజు లోపు డిపాజిట్ చేయాలి. ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకొని వెళ్లవచ్చును. 31.01.2026 లోపు తుపాకులు డిపాజిట్ చేయని వారిపై రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ గురించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తూచా తప్పకుండా పాటించాలని సూచించాడమైనదని, ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న మండలాల హుస్నాబాద్, చేర్యాల, దుబ్బాక, గజ్వేల్, సరిహద్దులో నాలుగు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది, 24x7 వాహనాలు తనిఖీ నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ అన్నారు.

# నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టిన సర్పంచ్





**అక్షరవిజేత,రాయికోడ్ :** మంజీరలో నీటి నిల్వలు తగ్గుతుండడం వచ్చే వేసవికాలంలో నీటి సమస్య రాకుండా ఉండేందుకు సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో సర్పంచ్ బలమ్మోళ్ల రాధతుకారం ముందస్తుగా చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలో గ్రామ శివార్లలో ఉన్న బావులు,బోర్లు లను ఉప సర్పంచ్ శివకుమార్,పంచాయతీ కార్యదర్శి శివశంకర్ తో కలసి నీటి నిల్వల సామర్థ్యము పరిశీలించారు. బావులలో పూడిక తీయడం,శుభ్రపరచడం, పనిచేయని బోర్లను బాగుచేసి వినియోగంలోకి తెచ్చి వచ్చే వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ రాధతుకారం తెలిపారు.

# పాఠం నేర్వరా.?





## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం మరోసారి నగర భద్రతా వ్యవస్థలోని లోపాలను మరోసారి బయటపెట్టాయి. గతేడాది మేలో, బేగంబేజార్‌లోని గుల్జార్‌హౌస్‌లో సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు మంది నిండు ప్రాణాలను బలిగొంది. తాజాగా నాంపల్లిలోని ఫర్నీచర్ షాపు భవన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు అగ్నికి అహుతయ్యారు. ఇది రెండో ఘటన.. ఈ ప్రమాదాలు చూపించిన మూలకారణాలు నిర్లక్ష్యం, నియంత్రణా లోపం, ప్రభుత్వం, అధికారుల బాధ్యతారాహిత్యం. నాంపల్లి ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదం వాణిజ్య కార్యకలాపాలు సాగుతున్న భవనంలో చోటుచేసుకుంది. విద్యుత్ వైర్ల లోపాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల లేమి, అత్యవసరంగా వెళ్లేమార్గాల మూసివేత, భవన నిర్మాణ లోపాలు వంటి అంశాలతో ప్రమాద తీవ్రతను పెంచింది. అందుకే శనివారం మొదలైన మంటలు ఆదివారం ఉ అదుపులోకి రాలేదు. సహాయక చర్యలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. బేగంబజార్‌లోని గుల్జార్ హౌస్‌లో జరిగిన ప్రమాదంలో ఇరుకైన గల్లీలు, అక్రమ నిర్మాణాలు, గోదాములు, దుకాణాలు ఒకే భవనంలో ఉండటం,అగ్నిమాపక వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకోవడంలో ఎదురైన అవరోధాలు సహాయక చర్యలను తీవ్రంగా ఆలస్యం చేశాయి. వ్యాపారుల జీవితాలే బూడిదయ్యాయి. ఇలాంటివి నగరంలోనూ, చుట్టుపక్కల జరిగిన అగ్నిప్రమాదాలెన్నో. ఎన్నో విలువైన వందల ప్రాణాలు కోల్పోవల్సి వస్తోంది. సిగాచీ కంపెనీలో కార్మికుల ఆఖరి చూపునకు నోచుకోలేదు. "అగ్ని ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది" అనే ఒకే ఒక వాక్యంతో ముగుస్తున్నా..ఇలాంటి ప్రమాదాలు యాధృచ్ఛికంగా జరగడం లేదు. వ్యవస్థాపక లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదేపదే సంభవి స్తున్న దుస్థితికి ఇవి నిదర్శనం. ఫైర్‌సేఫ్టీ అనుమతులు కేవలం కాగితాలకే పరిమితం కావడం, భవనాల అనుమతులు ఇచ్చే సమయంలో తనిఖీలు జరగక పోవడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోకుండా తూతూమంత్రంగా వ్యవహరించడం మరిన్ని ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత ప్రభుత్వ పెద్దలు, ఉన్నాతాధికారులు హడావిడి చేయడం, మీడియా ఎదుట గంభీరమైన ప్రకటనలు చేయడం ఎన్నో ఏండ్లుగా సాగుతున్న తంతు. ఇదే అక్రమార్కులకు అవకాశమైంది. ప్రతి ప్రమాదం తర్వాత కమిటీలు, నివేదికలు వస్తున్నా, వాటి సిఫార్సులు అమలు అంతంతమాత్రమే, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వాణిజ్యీకరణ, జనసాంద్రత పెరుగు తోంది. అయితే దానికి తగ్గట్టుగా భద్రతా ప్రమాణాలు పాటించక పోవడం అగ్ని ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారింది. ముఖ్యంగా బహుళ అంతస్తుల భవనాలు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, ఆస్పత్రులు, పరిశ్రమలు, గోదాములు, కట్టెల దుకాణాలు అగ్ని ప్రమాదాలకు అధికంగా గురవుతున్నాయి. ఫైర్ సేఫ్టీ అనుమతులు తీసుకోక పోవడం,తీసుకున్నా వాటిని అమలు చేయకపోవడం, అత్యవసర మార్గాలను మూసివేయడం, నాణ్యత లేని ఎలక్ట్రిక్ వైరింగ్ వాడటం వంటి అంశాలు ప్రమాదాన్ని మరింత పెంచుతున్నాయి. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు గుర్తిస్తున్నారు. ఆ దిశగా అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఘటన తర్వాత దాని గురించి చర్చే ఉండక పోవడం గమనార్హం. అదేవిధంగా ఫైర్ డిపార్టమెంట్ వద్ద సరిపడా సిబ్బంది, ఆధునిక పరికరాలు లేకపోవడం కూడా ఒక కారణం. ఫైర్? డిపార్ట్?మెంట్‌ను ఆధునికీకరించడం, స్పందన వేగాన్ని పెంచడం అత్యవసరం..నాంపల్లి, బేగంబజార్ అగ్నిప్రమాదాలు హైదరాబాద్‌కు ఇచ్చిన స్పష్టమైన హెచ్చరికలు. ఇవి చివరిగా మిగలాలంటే, మాటలకన్నా చేతలు అవసరం..అగ్ని ప్రమాదాల నుంచి పాఠాలు నేర్చుకోని నగరం, అదే ప్రమాదాలను మళ్లీ మళ్లీ ఎదుర్కోవాల్సిందే. సురక్షితమైన నగరంగా నిలపాలని ఆలోచన ఉన్నప్పుడు ప్రభుత్వ పెద్దలు ప్రజల ప్రాణభద్రతే కేంద్రంగా అభివృద్ధి ఆలోచనలు సాగినప్పుడే హైదరాబాద్? నిజమైన సురక్షిత నగరంగా మారగలదు. అగ్నిభద్రతకు సంబంధించిన నియమాలు, నిబంధనలు, నిపుణుల సూచన లు అన్నీ అందుబాటులో ఉన్నాయి. కావలసింది ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిల నుండి సాధారణ పౌరుల వరకు అందరిలో నిబద్ధత, చట్టాలను పటిష్టంగా అమలు చేసే సంకల్పం. అదేవిధంగా ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులకు ఇచ్చే నష్టపరిహారం చెల్లించే విషయంలో మీనవేషాలు అక్కర్లేదు. రూ. రెండు లక్షలో, ఐదు లక్షలో కాదు. ఎక్కువ మొత్తంలో పరిహారం అందించి ఆ కుటుంబాలకు భద్రత కల్పించాలి..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు కోరారు.

# జైళ్లలో సంస్కరణలు బలో పేతంపై కేంద్రం ఫోకస్



## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** జైళ్ల ఆధునీకరణ హైసెక్యూరిటీ జైళ్ల నిర్మాణం కోసం రూ.950 కోట్ల కేటాయింపు పేద ఖైదీలకు మద్దతు పథకం కింద ఏటా రూ.20 కోట్లు కేటాయింపు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. విశాఖపట్నంలో జైలు అధికారుల 9వ జాతీయ సమ్మేళం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి. దేశవ్యాప్తంగా జైళ్ల బలోపేతంతోపాటు ఆయ జైళ్లను సంస్కరించి ఖైదీల్లో మార్పు తీసుకురావడంపై కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. జైళ్ల ఆధునీకరణ ప్రాజెక్టు కింద రూ.950 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.. హై-సెక్యూరిటీ జైళ్లతోపాటు ఆయా జైళ్లలో భద్రతా మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలోని సాయిప్రియా రిసార్ట్స్ రెండ్రోజులపాటు నిర్వహించిన జైలు అధికారుల 9వ జాతీయ సమ్మేళం కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీపీఆర్ డీ డైరెక్టర్ అలోక్ రంజన్, ఏపీ జైళ్ల శాఖ డీజీ అంజనీకుమార్, ఉన్నతాధికారులు రవి లోకు, జితేంద్ర మీనా, తెలంగాణ జైళ్ల డీజీ సౌమ్య మిశ్రాతోపాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన జైళ్ల ఉన్నతాధికారులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు: విశాఖపట్నంలో బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్ ఆంధ్రప్రదేశ్ కారాగారాలు మరియు సవరణ సేవల విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న జైలు అధికారుల 9వ జాతీయ సమ్మేళం, దేశవ్యాప్తంగా జైలు సంస్కరణలను మరింత బలోపేతం చేసే కీలక వేదికగా నిలుస్తుందనే నమ్మకం ఉంది. ఈ సదస్సు ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పరస్పర అనుభవాలను పంచుకునే అవకాశం లభించడమే కాకుండా, ఉత్తమ ఆచరణల వినూత్న కార్యక్రమాల, విధానపరమైన అవసరాలుపై లోతైన చర్చ జరగడం ద్వారా జైలు పరిపాలన నాణ్యతను మెరుగుపర్చేందుకు అవసరమైన కార్యాచరణకు మార్గం సుగమం చేస్తోంది.కస్టడీలో ఉంటూ దుర్బల జీవితాన్ని అనుభవిస్తున్న పేద ఖైదీల సంరక్షణ, మోడల్ జైలు ప్రమాణాల అమలు, ఖైదీల విడుదల అనంతర పునరావాసం వంటి అంశాలపై దృష్టి సారించాలి. పేద ఖైదీలకు మద్దతు పథకం, జైళ్ల ఆధునీకరణ ప్రాజెక్టు అమలులో వ్యూహాలు, మోడల్ ప్రిజన్ మాన్యువల్--2016, మోడల్ ప్రిజన్స్ ు కరెక్షనల్ సర్వీసెస్ చట్టం--2023 అమలులో సవాళ్లపైనే ఈ సదస్సులో చర్చించాల్సిన అవసరం ఉంది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత -- సెక్షన్ 479 అమలు, జైళ్లలో సాంకేతికత వినియోగం, ఆధార్ ధృవీకరణ, వీడియో కాన్ఫరెన్సింగ్, టెలీమెడిసిన్, జైలు శిక్షణా సంస్థల ప్రామాణీకరణ మరియు గుర్తింపు వంటి అంశాలపై ఫోకస్ చేయాల్సిన అవసరం ఉంది. జైళ్లలో సంస్కరణలకు విధాన మార్గదర్శకాలు, చట్టపరమైన నిర్మాణం, లక్షిత పథకాల ద్వారా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిరంతరం మార్గదర్శనం చేస్తోంది. పేద ఖైదీలకు మద్దతు పథకం కింద ఏటా రూ.20 కోట్లు కేటాయిస్తున్నాం. ఇప్పటివరకు 16 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 237 మంది ఖైదీలకు ఈ పథకం ద్వారా ఉపశమనం లభించింది. జైళ్ల ఆధునీకరణ ప్రాజెక్టు కింద మొత్తం రూ.950 కోట్లు కేటాయించాం. హై-సెక్యూరిటీ జైళ్లు మరియు భద్రతా మౌలిక సదుపాయాల బలోపేతమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.101.45 కోట్లు కేటాయించడం జరిగింది. పరిశోధనాధారిత ప్రమాణాలు, సామర్థ్యవృద్ధి కార్యక్రమాల ద్వారా మానవీయ, సురక్షిత, సంస్కరణాత్మక జైలు వ్యవస్థ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోంది. జాతీయ జైలు శిక్షణ విధానం-2025 ద్వారా మానవ హక్కులు, వృత్తి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టబడింది. 1997 నుంచి ఇప్పటివరకు 701 శిక్షణా కోర్సులు నిర్వహించి 15,875 మంది జైలు అధికారులకు శిక్షణ అందించారు. జైలు పరిపాలన రాష్ట్ర అంశమైనప్పటికీ, కేంద్రం-రాష్ట్రాల సమన్వయంతో సురక్షితమైన, మానవీయమైన మరియు పునరావాస దృష్టితో కూడిన జైలు వ్యవస్థను నిర్మించడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యం కావాలి. ఈ సదస్సులో జరిగే చర్చలు, తీర్మానాలు భవిష్యత్తు పాలసీలు, చట్టాలు, పరిపాలనా సంస్కరణలకు దిశానిర్దేశం చేయాలని ఆశిస్తున్నా.

# రైతు సంక్షేమానికి 'డిజిటల్' బాట: 'ఫార్మర్ రిజిస్ట్రీ'తోనే సాగుకు భరోసా!






**అక్షర విజేత :** దేశానికి వెన్నెముకైన రైతుకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా, పారదర్శకంగా అందాలన్నదే కేంద్ర-- రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని కార్యరూపం దాల్చేలా రూపొందించిన కీలక సంస్కరణే 'యూనిక్ ఫార్మర్ ఐడీ -- ఫార్మర్ రిజిస్ట్రీ'. మధ్యవర్తుల మోసాలు, నకిలీ లబ్ధిదారుల దందా, డూప్లికేట్ రికార్డులకు చెక్ పెట్టేలా ఈ డిజిటల్ వ్యవస్థ రూపుదిద్దుకుంది.

**ఆధార్ తరహాలోనే 'ఫార్మర్ ఐడీ' కీలకం**

సాధారణ పౌరుడికి 'ఆధార్' ఎంత అవసరమో, ఇకపై రైతుకు 'ఫార్మర్ ఐడీ' అంతే కీలకం. ఇది కేవలం ఒక సంఖ్య కాదు రైతు హక్కులకు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు, సాగు భవిష్యత్తుకు ఇచ్చే డిజిటల్ భరోసా.

**ఒకే రికార్డు రైతు పూర్తి ప్రొఫైల్**

ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతుకు సంబంధించిన పూర్తి సమాచారం ఒకే చోట నిక్షిప్తమవుతుంది:

**భూమి వివరాలు :** సాగు విస్తీర్ణం మరియు భూమి రికార్డులు.

**పంటల స్వభావం :** ఏ కాలంలో ఏ పంటలు వేస్తున్నారనే సమాచారం.

**ఆర్థిక వివరాలు :** బ్యాంక్ ఖాతా మరియు ఇప్పటివరకు పొందిన పథకాల లబ్ధి.

**అధికారిక గుర్తింపు:** దీని ద్వారా రైతు ప్రభుత్వ రికార్డుల్లో శాశ్వత లబ్ధిదారుడిగా గుర్తింపు పొందుతాడు.

**తెలంగాణలో పరిస్థితి:** తెలంగాణలో సుమారు 65--70 లక్షల మంది రైతులు ఉండగా, ప్రస్తుతం కేవలం 45 శాతం మంది మాత్రమే రిజిస్ట్రీ ప్రక్రియలో ఉన్నారు. అవగాహన లోపం వల్ల దాదాపు 30 లక్షల మంది రైతులు ఇంకా ఈ డిజిటల్ గుర్తింపుకు దూరంగా ఉన్నారు. ఇది భవిష్యత్తులో వారికి అందాల్సిన ప్రభుత్వ సాయానికి ఆటంకంగా మారే ప్రమాదం ఉంది.

**నిర్లక్ష్యం వద్దు :** ఫార్మర్ ఐడీ లేకపోతే పీఎం కిసాన్ నిధులు, పంట బీమా క్లెయిమ్స్, మద్దతు ధరకు పంట విక్రయం , ఎరువులు మరియు విత్తనాల సబ్సిడీ వంటివి నిలిచిపోయే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

నమోదు ప్రక్రియ సులభం మరియు ఉచితం

రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఈ ప్రక్రియను సరళతరం చేశారు. కింది పత్రాలతో సంప్రదించాలి:

ఆధార్ కార్డు (మొబైల్ నంబర్ లింక్ అయి ఉండాలి).

పట్టాదారు పాస్‌పుస్తకం.

బ్యాంక్ ఖాతా వివరాలు.

**ఎక్కడ సంప్రదించాలి:** సమీపంలోని రైతు వేదికలు, మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి లను కలిసి వ-ఖ్జ పూర్తి చేయవచ్చు. త్వరలోనే మీ-సేవా కేంద్రాల ద్వారా కూడా ఈ సేవ అందుబాటులోకి రానుంది.

**ప్రయోజనాలు అనేకం:**

**నేరుగా నగదు బదిలీ :** పెట్టుబడి సాయం ఎటువంటి జాప్యం లేకుండా నేరుగా ఖాతాలో పడుతుంది.

**పారదర్శకత:** నకిలీ లబ్ధిదారుల ఏరివేత, నిజమైన రైతుకే ప్రాధాన్యత.

**ప్రణాళికాబద్ధ వ్యవసాయం :** విత్తనాలు, ఎరువుల పంపిణీలో ప్రభుత్వానికి స్పష్టత వస్తుంది.

సాంకేతికతను అందిపుచ్చుకున్న రైతే ఆధునిక వ్యవసాయంలో విజేత అవుతాడు ,అందుకే, అన్నదాతలు ఆలస్యం చేయకుండా వెంటనే అంకెల ఐడీని పొంది తమ సాగుకు భద్రత కల్పించుకోవాలి...

జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# మున్సిపాలిటీలో 24వార్డులు గెలిచి చైర్మన్, వైస్ చైర్మన్ లను కైవసం చేసుకోవాలి



## బి ఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీలోని ముఖ్య నాయకుల సమావేశం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాంజూరు చేసి, ప్రారంభించిన అభివృద్ధి పనులకు ఇక్కడున్న ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి శిలా పలకలు వేసుకువడం విడ్డురమని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గనికి ఒక్క రూపాయి అభివృద్ధి పనులు చేయలేదని, ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులను తీసుకోని ప్రజల్లోకి వెళ్లలన్నారు. ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికలు వచ్చాయని గల్లీ గల్లికి శిలా పలకలు వేసి ఫొటోలు దిగుతున్న ఎమ్మెల్యేను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 24వార్డులల్లో ఒక్క రూపాయి అభివృద్ధి చేయలేదని గత ప్రభుత్వం చేసిన అభివృద్దే కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రన్ని అస్తయ్యవ్యస్తంగా చేసారని ఎప్పుడు కులుతుందొ తెలియని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంను ఇప్పుడు వచ్చె మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వన్నికి ప్రజలే బుద్ది చెబుతారని మన బిఆర్ఎస్ కుంటుంబం కలిసి కష్టపడి 24కు 24వార్డులు గెలిచి చైర్మన్, వైస్ చైర్మన్ లను మన కైవసం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు నంది కంటి శ్రీధర్ బాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, మాజీ ఎంపిపి కృపేష్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ భరత్ కుమార్, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో నవ విప్లవం రావాలి

# యువతకు, మహిళలకు పెద్దపీట వేస్తూ 'జాగృతి' అడుగులు

### కప్పాటి పాండురంగారెడ్డి పిలుపు




**అక్షర విజేత, చేవెళ్ల :** సంకల్పం, సేవాభావం కలిగిన యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుంది అని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జాగృతి నాయకులు కుమ్మరి శివశంకర్, ఉండెల బాబురావు తో కలసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన స్పందిస్తూ, యువతరం ముందుకు రావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు ఉండేవని, నేటి కాలంలో అవి కరువవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తరం మారుతున్న కొద్దీ కొత్త ఆలోచనలు, కొత్త ఆకాంక్షలు కలిగిన యువత రాజకీయాల్లోకి రావడం చారిత్రక అవసరమని తెలిపారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా పనిచేసే యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారానే భవిష్యత్ తెలంగాణకు బలమైన పునాదులు వేయగలమని, రేపటి తరానికి ఆదర్శంగా నిలవగలమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ విధానం ద్వారానే సామాజిక విప్లవం సాధ్యమని నమ్మి, కల్వకుంట్ల కవితమ్మ 'జాగృతి'ని రాజకీయ వేదికగా తీర్చిదిద్దుతున్నారని వెల్లడించారు. ఈ నూతన ప్రస్థానంలో యువతకు పెద్దపీట వేస్తూ, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ, ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన ఒరవడిని సృష్టించి, చరిత్రలో నిలిచిపోయేలా పనిచేయాలన్న కృత నిశ్చయంతో ఉన్నామని, ఈ సామాజిక, రాజకీయ యజ్ఞంలో యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పాండురంగారెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

## పాఠశాల చుట్టూ పిచ్చిమొక్కల తొలగింపు





**అక్షరవిజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల చుట్టూ దట్టంగా పిచ్చిమొక్కలు పెరిగి క్రిమికిటకలు,విషసర్పాలు సంచరిస్తుండడం,బడి చుట్టూ అపరిశుభ్రంగా ఉండడంతో బుధవారం గ్రామ సర్పంచ్ మారుతి,ఉప సర్పంచ్ శివ పరిశీలించి వెంటనే జేసీబీ తో పిచ్చిమొక్కలను తొలగింపజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారుతి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి కొరకు కృషి చేస్తున్నామని తెలిపారు.

# హోమోసిస్టీన్ మరియు హార్ట్ అటాక్ కనిపించని ప్రమాదం

### డాక్టర్. డి.రమంతి మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ

**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి :** చాలా మంది హార్ట్ అటాక్ భయం తో డైట్ చేస్తుంటారు కానీ హార్ట్ అటాక్ కి ఒక ముఖ్యమైన కారణం. హోమోసిస్టీన్ సుమారు 50% వరకు హార్ట్ అటాక్ రిస్క్ అధిక హోమోసిస్టీన్ వల్ల ఉంటుంది.

హోమోసిస్టీన్ అంటే ఏమిటి?

హోమోసిస్టీన్ ఒక అమినో ఆసిడ్ మన ఆహారంలో ఉన్న మెథియోనిన్ అనే అవసరమైన అమినో ఆసిడ్ బ్రేక్ డౌన్ అయినప్పుడు బై ప్రోడక్ట్?గా హోమోసిస్టీన్ ఉత్పత్తి అవుతుంది. హోమోసిస్టీన్ ఎక్కువైతే ఏమవుతుంది?

**అధిక హోమోసిస్టీన్ వల్ల:**

రక్తనాళాలు డ్యామేజ్ అవుతాయి ఇన్ఫ్లమేషన్ పెరుగుతుంది. రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుంది.

**ఫలితంగా:** హార్ట్ అటాక్ స్ట్రోక్,ఆర్టరీ బ్లాకేజ్ వయస్సుతో సంబంధం లేదు చిన్న వయస్సులో కూడా రావచ్చు. నార్మల్ హోమోసిస్టీన్ లెవెల్స్

**ఆదర్శ స్థాయి:** కంటే తక్కువ

**బోర్డర్ లైన్:** 10-15

**హై రిస్క్:** 15 కంటే ఎక్కువ అవసరం లేదు. హోమోసిస్టీన్ ఎందుకు పెరుగుతుంది.ప్రాసెస్డ్ ఫుడ్స్, అధిక చక్కెర మరియు రిఫైన్డ్ కార్బ్స్, పొగ తాగడం ఆల్కహాల్,ఎక్కువ స్ట్రెస్ గట్ హెల్త్ సమస్యలు, విటమిన్ బి లోపం, విటమిన్ బి గ్రూప్ పాత్ర,హోమోసిస్టీన్‌ను తగ్గించే ఎంజైమ్స్.విటమిన్ బి సహాయం లేకుండా పని చేయవు.అవసరమైనవి:విటమిన్ బి 12, విటమిన్ బి6 ఫోలేట్ విటమిన్ బి9, ఇవి తక్కువైతే హోమోసిస్టీన్ పెరుగుతుంది.

వెజిటేరియన్స్-ముఖ్యమైన హెచ్చరిక?

వెజిటేరియన్స్‌లో విటమిన్ బి12 లోపం సాధారణం దీనివల్ల హోమోసిస్టీన్ పెరిగే అవకాశం ఎక్కువ డైట్ ఎంత బాగున్నా కూడా హోమోసిస్టీన్ తగ్గించడానికి సులభ మార్గాలు: బి12, దీ6, ఫోలేట్ సరిపడా తీసుకోవాలి. సహజ ఆహారం జంక్ మరియు ప్రాసెస్డ్ ఫుడ్ తగ్గించాలి. గట్ హెల్త్ మెరుగుపరచాలి పొగ మరియు ఆల్కహాల్ మానేయాలి. మంచి నిద్ర మరియు స్ట్రెస్ కంట్రోల్ విటమిన్ బి సప్లిమెంట్స్ లోపం, ఉన్నప్పుడు చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి.

**ముఖ్యమైన విషయం:**

హోమోసిస్టీన్- సైలెంట్ హార్ట్ రిస్క్ ఒక సింపుల్ బ్లడ్ టెస్ట్?తో తెలుసుకోవచ్చు.సరైన పోషణతో విటమిన్లతో సులభంగా నియంత్రించవచ్చు. చక్కెర అనేది ఒక రకమైన విషం,షుగర్ కు నో చెప్పండి. షుగర్ అంటే ఏమిటి, మొదటి చక్కెర మిల్లును 1868 లో బ్రిటిష్ వారు భారతదేశంలో స్థాపించారు. ఈ చక్కెర మిల్లును స్థాపించడానికి ముందు, భారతీయ ప్రజలు స్వచ్ఛమైన స్థానిక బెల్లం తినేవారు, అందువల్ల వారు ఎప్పుడూ అనారోగ్యానికి గురికావడం లేదు.చక్కెర-విషం ఎందుకంటే ఈ 12 ప్రధాన కారణాలు, చక్కెర తయారీ ప్రక్రియలో ఉపయోగించే ప్రధాన పదార్థం సల్ఫర్. బాణసంచా తయారీలో ఉపయోగించే మసాలా సల్ఫర్. సల్ఫర్ చాలా భారీ రసాయన మూలకం. అది మానవ శరీరంలోకి వెళ్ళిన తర్వాత, దాన్ని బయటకు తీయడం అసాధ్యం అవుతుంది. చక్కెర చెడు కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది, దీనివల్ల గుండెపోటు వస్తుంది. చక్కెర శరీర బరువును అధికంగా పెంచుతుంది, దీనివల్ల ఊ బకాయం వస్తుంది. చక్కెర రక్తపోటును పెంచుతుంది. మెదడు దాడికి చక్కెర ప్రధాన కారణమని నిరూపించ బడింది. ఆధునిక వైద్య శాస్త్రం చక్కెరలో తీపి రుచిని సుక్రోజ్‌గా గుర్తిస్తుంది. సుక్రోజ్ మానవులకు మరియు జంతువులకు జీర్ణించుకోవడం కష్టం. చక్కెర



తయారీ ప్రక్రియలో ఇరవై మూడు హానికరమైన రసాయనాలను ఉపయోగిస్తారు. డయాబెటిస్?కు ప్రధాన కారణం చక్కెర. కడుపు పుండుకు చక్కెర ప్రధాన కారణం. శరీరంలో ట్రైగ్లిజరైడ్స్ పెరుగుదల చక్కెర వల్ల వస్తుంది. పక్షవాతం రావడానికి చక్కెర ప్రధాన కారణం. సాధ్యమైనంతవరకు, చక్కెరను వదిలివేసి, స్వచ్ఛమైన బెల్లం తినడం ప్రారంభించండి.. డాక్టర్. డి.రమంతి మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ తెలిపారు.

## మినీ మేడారం జాతరను ప్రారంభించి మొక్కులు సమర్పించిన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**అక్షర విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,(జనవరి, 28) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముల్క లపల్లి మొగుళ్లపల్లి గ్రామాల మధ్య మినీ మేడారం జాతర జెండా ఆవిష్కరించి దర్శనం చేసుకొని మొక్కులు సమర్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వనదేవతలను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, కోరిన కోరికలు తీరుస్తూ ప్రజల కష్టాలను నెరవేరుస్తున్న గిరిజన ఆదివాసీ దైవం సమ్మక్క - సారలమ్మ అని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు జాతర కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు జాతర లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు సిసి కెమెరాలు ప్రారంభించారు మునుపెన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో జరిగే అన్ని మినీ మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆలూరి గంగాధర్ రావు, ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి, మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్, చాట్ల విజయ -రవీందర్, ముల్క పల్లి గ్రామ సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి-రమేష్ మొగుళ్ల పల్లి తహసిల్దార్ జాలి సునీత, ఎంపీడీవో సురేందర్ గౌడ్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పున్నం చంద్రరావు, తక్కలపల్లి రాజు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, టౌన్ ప్రెసిడెంట్ క్యాత రాజు రమేష్, సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు మండల గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సంఘాలు కృషి చేయాలి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు టి యు టి ఎఫ్(తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) మండల శాఖ రూపొందించిన క్యాలెండర్ ను మండల విద్యాధికారి శ్రీ.ఎల్. పురన్ దాస్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మెహ్రూన్నీసా బేగం మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి మునీర్ పాషా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం .శివానందం బి. అనంతయ్య లు కలసి ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా విద్యాధికారి నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సంఘాలు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా టి ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మునీర్ పాషా మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన డి ఏ లు జి.పి ఎఫ్ పార్ట్ ఫైనల్ ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,సరెండర్ బిల్లులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయ ని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా బిల్లులు వారి ఖాతాలో జమ కాకపోవడం చేత ఉద్యోగస్తులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు .ఇప్పటికే అమలు కావలసిన పి .ఆర్ .సి విషయంలో కూడా తీవ్ర జాప్యం జరిగిందని ఇకనైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో అధికారంలో వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. అదేవిధంగా మంజూరు చేసిన డి.ఏ ను సిపిఎస్ ఉద్యోగులకు వాయిదా పద్ధతులు కాకుండా మొత్తాన్ని ఒకటేసారి వారి ఖాతాలో జమ ఏవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అదేవిధంగా హెచ్ ఆర్ పెరిపెరిని ఎనిమిది కిలోమీటర్ల దూరం వరకు పెంచాలని అన్నారు రానున్న మున్సిపల్ ఎలక్షన్లలో పోలింగ్ సిబ్బందికి తాను పనిచేసిన మండలంలో లేదా పక్క మండలానికి విధులు నిర్వహించే విధంగా చూడాలని అన్నారు అంతేగాని100 కిలోమీటర్లు 150 కిలోమీటర్లు దూరంలో విధులు నిర్వహించాలని ఆదేశిస్తే ఉపాధ్యాయులు ఎలా వెళ్తారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయాలను ప్రభుత్వం మరియు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకొని వారికి దగ్గర మండలంలోని ఎన్నికల విధులు నిర్వహించేందుకు అనుమతించాలని కోరారు కార్యక్రమంలో చేవెళ్ల మండలం అధ్యక్షులు కే.దయానందం. మహిళా ఉపాధ్యక్షులు శ్రీరత్న కార్యదర్శులు మమత యూసుఫ్ , వాసంతి, ఫర్వీన్ అంజుమ్, ఉపాధ్యాయులు పద్మ, సునీత, దుర్గామణి, అపర్ణ, ప్రణీత, నాగసంధ్య, అర్చన, జ్యోతి, లక్ష్మి, వాణి తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ మండల ఉత్తమ ఎమ్మార్వోకు ఘన సన్మానం చేసిన బిసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ



**అక్షర విజేత,రంగారెడ్డి జిల్లా,ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం,షాబాద్ మండలానికి చెందిన ఎమ్మార్వో ఎండి అన్వర్ ఉత్తమ ఎమ్మార్వో గా అవార్డు పొందిన సందర్భంగా ఆయనను బీసీ సేన నాయకులు కలిసి ఘనంగా అభినందించారు, ఈ సందర్భంగా బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఎండి,అన్వర్ ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు,ఎల్లప్పుడూ ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతినిత్యం న్యాయ సమన్వయంతో విధులు నిర్వహించి నందుకు ఎండి.అన్వర్ ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషకరమైన విషయం అని బిసి సేన నాయకులు పేర్కొన్నారు,ఎమ్మార్వో గా ఆయన అందిస్తున్న సేవలు మండల ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు,ఈ కార్యక్రమంలో బిసి సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి, పద్మారెడ్డి,విట్టలయ్య,అబ్బాస్,లతో పాటు పలువురు బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు, ఉత్తమ సేవలు అందిస్తూ భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎండి.అన్వర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## మహాశివరాత్రి ఏడుపాయల మహాజాతరను వైభవంగా నిర్వహించాలి









### అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలి

### సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్షరవిజేత,పాపన్నపేట :** పవిత్ర మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే శ్రీ ఏడుపాయల మహాజాతరను అత్యంత వైభవంగా ఖ్యాతిని ఎల్లలు దాటేలా ఘనంగా నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మేడారం తర్వాత, ఏడుపాయల రెండో మహా జాతరజాతరకు లక్షలాది భక్తులు రానున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ప్రధానంగా మూడు రోజుల పాటు మహాశివరాత్రి, బండ్లఉరేగింపు, రథోత్సవం తదితర ప్రధాన ఘట్టాలు ఉంటాయన్నారు.వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. జాతర ప్రాంతంలో పార్కింగ్?, విద్యుత్?, తాగునీరు, పరిశుభ్రత, మరుగుదొడ్లు, చెత్త సేకరణ, దోమల నివారణ చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు.వైద్య శిబిరాలు, అంబులెన్స్?లు, సైన్?బోర్డులు, సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, క్యూలైన్లతో సక్రమ దర్శనం కల్పించాలని తెలిపారు. అధిక ధరల విక్రయాలు, కల్తీ ఆహారం, మత్తు పదార్థాల విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో శనివారం లోగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, అడిషనల్ ఎస్పీ మహేందర్, నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, ఏడుపాయల ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం వీరేశం, రంగారెడ్డి జిల్లా ఇండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

### 21వ డివిజన్ లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.







**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు,జగదీశ్వర్ మరణం మొగుళ్లపల్లి మండలానికి తీరని లోటు..

నివాళులర్పించిన ఆర్యవైశ్యుల సంఘం..



**అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి, 28) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల సీనియర్ జర్నలిస్టు, ఆర్యవైశ్య సంఘం నేత గోగుల జగదీశ్వర్ అనారోగ్య కారణాల వల్ల చనిపోవడం జరిగింది. వీరి ప్రార్థివ దేహానికి నివాళులర్పించిన మొగుళ్ళపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజిగం నాగరాజు ఉపాధ్యక్షుడు బజ్జూరి వీరన్న మండల కార్యదర్శి బజ్జూరి వేణుగోపాల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు బజ్జూరి రాఘవులు, అంతిమయాత్రలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో విశేష సేవలు అందించి పాత్రికేయ రంగానికి వన్నెతెచ్చిన సీనియర్ జర్నలిస్టు గోగుల జగదీశ్వర్ మరణం మండల ప్రజలతో పాటు ఆర్యవైశ్య సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి ప్రజలచే మనలను పొందిన జగదీశ్వర్ మృతి ఆర్యవైశ్య సంఘ సమాజాన్ని కలిసి వేసిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు, రానున్న రోజుల్లో ఆర్యవైశ్య సంఘం పక్షాన సంతాప సభ నిర్వహించి నివాళులర్పించనున్నట్లు వారు పేర్కొన్నారు,

# ఏడుపాయల ఆలయ ఈఓ గా వీరేశం నియామకం

ఉత్తర్వులు జారీచేసిన దేవాదాయశాఖ కమీషనర్

వనదుర్గాభవాని మాతను దర్శించుకొని బాధ్యతలు స్వీకరించిన వీరేశం





**అక్షరవిజేత, పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా ఎం వీరేశం (గ్రేడ్-1) నియామకమయ్యారు. ఈమేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీచేశారు. మేడ్చల్ జిల్లా, కాప్రా మండలం, కుషాయిగూడ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ఈఓగా పనిచేసిన వీరేశం ను ఏడుపాయల ఆలయానికి బదిలీ చేస్తూ దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారిని ఈఓ వీరేశం దర్శించుకుని విశేష పూజలు నిర్వహించి ఆలయ కార్యాలయంలో ఈఓ గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఈఓగా పనిచేసిన ఏ చంద్రశేఖర్ రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గా పోస్టింగ్ ఇచ్చారు. మహాశివరాత్రి ఏడుపాయల మహా జాతర సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఈవో వీరేశం పాల్గొన్నారు. ఏడుపాయల ఆలయానికి ఈవోగా వచ్చిన సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ను మర్యాదపూర్వకంగా ఈవో వీరేశం కలిశారు. ఈఓ వీరేశం కు ఏడుపాయల ఆలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఈఓ విధులు నిర్వహించిన తనకు సహకరించిన ఆలయ సిబ్బందికి అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# అమీన్పూర్ లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర

జోగిని శ్యామల ఆధ్వర్యంలో బోనం ఊరేగింపు నిర్వహించిన మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





**అమీన్పూర్ అక్షర విజేత :** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సమ్మక్క సారక్క జాతర మహోత్సవం సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జోగిని శ్యామల నేతృత్వంలో బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ప్రతిసారి బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అమీన్పూర్ డివిజన్ ఆధ్వర్యంలో జాతర కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని కంటేశ్వర్ మున్సిపల్ జోన్ ఆఫీసు, టీటీడీ కల్యాణ మండపంలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా కొనసాగుతున్న నేపథ్యంలో బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్/వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని సూచించారు. అయితే ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే డివిజన్/వార్డు కు చెందిన ఓటరు అయి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరు కూడా ఎలాంటి అపోహలు, సందేహాలకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తదితరులున్నారు.

# విధేయతకు పట్టం- సేవకు గుర్తింపు!

మంత్రి పొంగులేటి అండతో ప్రజాక్షేత్రంలోకి మహేష్ మాతృమూర్తి

2వ వార్డు అభ్యర్థిగా స్వరూపను ఖరారు చేస్తూ ప్రకటన



**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :** మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో ఏదులాపురంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నిబద్ధత కలిగిన కార్యకర్తలకు నాయకత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. ఆయనకు అత్యంత విధేయుడిగా, సేవా కార్యక్రమాల్లో ముందుండే యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్ విధేయతకు పట్టం కడుతూ.. 2వ వార్డు నుంచి ఆయన మాతృమూర్తి ఏనుగు స్వరూపను అభ్యర్థిగా రంగంలోకి దింపారు.

**ఆపదలో అండ.. సేవలో ముందు**

మహేష్ రాజకీయ ప్రస్థానం నిస్వార్థ సేవతో ముడిపడి ఉంది. కరోనా విపత్కర పరిస్థితుల్లో అన్నార్తుల ఆకలి తీర్చడం నుంచి, మున్నేరు వరద ఉధృతిలో ప్రాణాలకు తెగించి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వరకు ఆయన చూపిన చొరవ అద్వితీయం. తన రక్తాన్నే సిరాగా మార్చి తన ఆరాధ్య నాయకుడి చిత్రపటాన్ని గీసిన మహేష్ నిబద్ధత, కార్యకర్తల్లో ప్రత్యేక స్ఫూర్తిని నింపింది.

**ప్రజా సేవయే పరమావధిగా**

వార్డు రిజర్వేషన్ సమీకరణాల నేపథ్యంలో తన మాతృమూర్తిని అభ్యర్థిగా నిలిపిన మహేష్, "ప్రజా సేవయే పరమావధి"గా ముందుకు సాగుతున్నారు. మంత్రి పొంగులేటి మార్గనిర్దేశంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేస్తూ ప్రచారంలో దూసుకెళుతున్నారు. స్థానిక ప్రజల మద్దతు చూస్తుంటే మహేష్ మాతృమూర్తి ఏనుగు స్వరూప విజయం ఖాయమని స్పష్టమవుతోంది.

# నామినేషన్ సెంటర్ ను పరిశీలించిన సీపీ



సెంటర్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా లోని మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపల్ ఎన్నికలు 2026 లో భాగంగా బుధవారం నిజామాబాద్ డివిజన్ లోని టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని టీ టీ డీ కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రంను పరిశీలించి , నామినేషన్ ప్రక్రియను గురించి తెలుసుకొని , పోలీస్ సిబ్బంది కి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని , అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సీపీ వెంట నిజామాబాదు ఎ.సి.పి బి. ప్రకాష్ , టౌన్ 4 ఎస్.హెచ్.ఓ సతీష్ కుమార్, ఆర్.ఓ వెంకటేష్ , ఏ.ఆర్.ఓ రమేష్ గౌడ్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# కాప్రా మండలంలో చీఫ్ మినిస్టర్స్ కప్--2025-26

మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం..





**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని కుషాయిగూడ గవర్నమెంట్ హైస్కూల్లో చీఫ్ మినిస్టర్స్ కప్--2025-26లో భాగంగా కాప్రా మండల స్థాయి 2వ ఎడిషన్ క్రీడా పోటీలు మంగళవారం కుషాయిగూడలోని జడ్పీహెచ్ఎస్ కుషాయిగూడ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను అధికారులు, విద్యాశాఖ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్వో బి. రాజేష్, సీఐ భాస్కర్, ఎస్?ఐ శ్రీనివాస్, ఎన్?జీఓ ప్రతినిధి నరసిములు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. అలాగే జెడ్ పి హెచ్ ఎస్ కుషాయిగూడ హెచ్ఎం అరుణా దేవి, ఎం.ఎం పద్మావతి, పిడి సునీల్ , పీడీ వరలక్ష్మి కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ మండల స్థాయి టోర్నమెంట్?లో కాప్రా మండల పరిధిలోని పాఠశాలల నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొని ఖో--ఖో, కబడ్డీ, వాలీబాల్, క్యారమ్స్, చెస్ పోటీల్లో తమ ప్రతిభను చాటుతున్నారు.మొదటి రోజు బాలికల ఖో--ఖో, జూనియర్ బాలుర ఫైనల్స్తో పాటు చెస్, ఖో--ఖో, గిట్స్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. వాలీబాల్ ఫైనల్ మ్యాచ్లు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి. బుధవారం కబడ్డీ, క్యారమ్స్ పోటీలు నిర్వహించనుండగా, అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దిశా నిర్దేశం

డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ముఖ్యనేతల సన్నాహక సమావేశం.



**అక్షర విజేత ఖమ్మం:** కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలో గతంలో మూడు (3) మున్సిపాలిటీలు ఉన్నాయని ఇప్పుడు రెండు మున్సిపాలిటీలు పెరిగి మొత్తం ఐదు(5) మున్సిపాలిటీలు అయ్యాయని ఈ ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా విజయకేతనం ఎగురవేయాలని ఆ దిశగా ప్రజల వద్దకు మనప్రజాపాలన అందిస్తున్న ఫలాలు ఓటర్లకు వివరించాలని ముఖ్య నాయకులను కోరారు అదే విధంగా ముఖ్య నాయకులు ఈ ఐదు మున్సిపాలిటీలలో పార్టీ విజయం కొరకు పాటు పడుతూ అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యలు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీ అభ్యర్థుల విజయం కొరకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని ముఖ్య నాయకులు, డివిజన్ అద్యక్షులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలకు సన్మానం..



**అక్షరవిజేత మామడ:** ఇటీవల జరిగిన డెబ్బై ఏడవ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్మల్ జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్న 108 పైలట్ లు హఫీజ్ బేగ్, విజయ్ లను మామడ మండల కేంద్రం లో ఘనం గా సన్మానించారు. తాము అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అవార్డు గ్రహీతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, తిరుపతి రెడ్డి,శేఖర్,రాజేశ్వర్ తదితరులున్నారు.

# జర్నలిస్ట్ గోగుల జగదీశ్వర్ హఠాన్మరణం



**అక్షర విజేత: హన్మకొండ :** సీనియర్ జర్నలిస్ట్ గోగుల జగదీశ్వర్ హఠాన్మరణం చెందారు. మొగుళ్ళ పల్లి లో బుధవారం అంత్యక్రియలు జరిగాయి. తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత, జర్నలిస్టు సంఘం హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, ఆంధ్రప్రభ ప్రతినిధి మెండు రవీందర్ తదితరులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అంత్యక్రియల్లో పాల్గొన్నారు.కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది గణేష్, రాళ్ళబండి శ్రీనివాస్,క్యాతం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అరకు పిలుస్తోంది.. మంచు తెరల్లో 'చలి ఉత్సవం' మెరిసిపోతోంది

### ఘుమఘుమలాడే కాఫీ.. అదిరే సాహస క్రీడలు..

### నేటి నుంచే మన్యం సంబరం

**అక్షర విజేత అరకులోయ :** ఆంధ్రా ఊటీ అరకులోయలో చలి పలకరింపులు మొదలయ్యాయి. మంచు దుప్పటి కప్పుకున్న కొండ కోనల మధ్య, గిరిజన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పే 'అరకు చలి ఉత్సవం' నేటి నుంచి అట్టహాసంగా ప్రారంభం కానుంది. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక పండగగా నిర్వహిస్తోంది.ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ. 8 కోట్లను కేటాయించి,గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత ఘనంగా ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి పర్యటనతో ఉత్సవ శోభ నేటి మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ వేడుకలను అధికారికంగా ప్రారంభిస్తారు. గిరిజన ప్రాంతాల్లోని 1/70 చట్టం పరిధిలో పర్యాటకాన్ని బలోపేతం చేసేందుకు ప్రవేశపెట్టిన సరికొత్త 'హోమ్ స్టే' పాలసీని ఆయన పరిశీలిస్తారు.అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని ఉత్సవాల సందడిని ప్రారంభిస్తారు.ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణలు ఇవే.గాలిలో తేలిపోదాం (సాహస క్రీడలు) సాహస ప్రియుల కోసం పర్యాటక శాఖ వినూత్న కార్యక్రమాలను రూపొందించింది. హెలికాప్టర్ రైడ్ చాపరాయి నుంచి అరకు అందాలను ఆకాశం నుంచి వీక్షించవచ్చు. హాట్ ఎయిర్ బెలూన్ పద్మాపురం గార్డెన్స్ వద్ద గాలిలో విహరించే అవకాశం. పారా గ్లైడింగ్ మాడగడ సన్?రైజ్ పాయింట్ వద్ద పారా మోటరింగ్ సందడి.అరకు కాఫీ అలాగే గిరిజన రుచులు చలికాలంలో అరకు వెళ్తే అరకు కాఫీ తాగకుండా తిరిగి రాలేం. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తాజా ఆర్గానిక్ కాఫీ ఘుమఘుమలతో పాటు,గిరిజన వంటకాలు, చిరుధాన్యాల (మిల్లెట్స్) ఆహార ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.క్రీడలు,ప్రకృతి పర్యటన జనవరి 30 తేదీన గాలికొండ వ్యూ పాయింట్ వద్ద పర్యాటకులు,స్థానికులతో కలిసి భారీ ట్రెక్కింగ్,జనవరి 31 అరకు మారథాన్ మరియు సైక్లింగ్ పోటీలు,ఫ్లవర్ షో పద్మాపురం ఉద్యానవనంలో కనువిందు చేసే పుష్ప ప్రదర్శన. సంగీత,సాంస్కృతిక జాతర వివిధ రాష్ట్రాల గిరిజన కళాకారుల సంప్రదాయ నృత్యాల కార్నివాల్.జనవరి 31: ప్రముఖ మెలోడీ క్వీన్ సునీత లైవ్ మ్యూజిక్ షో.ఫిబ్రవరి 1: గిరిజన ఫ్యాషన్ షో, అద్భుతమైన డ్రోన్ షో మరియు సంగీత దర్శకుడు థమన్ బృందంతో ముగింపు వేడుకలు.కలెక్టర్ ఎస్.దినేష్ కుమార్,ఐటీడీఏ




పీవో తిరుమణి శ్రీపూజ నిరంతరం పర్యవేక్షిస్తూ పర్యాటకుల భద్రత కోసం ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకున్నారు.మంచు కురిసే కొండలు, ఘుమఘుమలాడే కాఫీ, అదిరే సాహస క్రీడలు వెరసి అరకు ఉత్సవం ఒక మధుర జ్ఞాపకం. ఇంకెందుకు ఆలస్యం ఈ వారాంతంలో అరకులోయ ఇచ్చే ఈ మరుపురాని అనుభూతిని సొంతం చేసుకోండి!

# జయశంకర్ జిల్లా మారుతుందన్న దుష్ప్రచారాన్ని మానుకోండి

### చిత్తశుద్ధితో పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం..

### ఒకవేళ జయశంకర్ జిల్లా మారితే నేను(ఎమ్మెల్యే జీఎస్సార్) రాబోయే ఎన్నికల్లో పోటీ చేయను..

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(జనవరి, 28) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుతుందన్న దుష్ప్రచారాన్ని మానుకోండని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం సాయంత్రం భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉభయ కమ్యూనిస్టు నేతలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు ఇతర ముఖ్య నేతలతో విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గడిచిన రెండేళ్ల సమయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో



సుమారు రూ.350 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుతుందని కొంతమంది నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఒకవేళ జిల్లా మారితే నేను(ఎమ్మెల్యే) రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు మీకు బుద్ధి చెప్పి, 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించుకోవడం ఖాయమన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంటే, మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. అభివృద్ధి పనులపై ఎవరికైనా సందేహాలు ఉంటే అధికారికంగా వివరాలు తెలుసుకోవచ్చని, కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని, ప్రజలు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించుకోవాలని కోరారు.

# గరిడేపల్లిలో ఉత్సాహంగా 'సీఎం కప్' క్రీడలు

### మండల స్థాయి పోటీలు ప్రారంభం

**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట జిల్లా :** గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా సీఎం కప్ (ముఖ్యమంత్రి కప్) మండల స్థాయి క్రీడలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను అధికారులు లాంఛనంగా ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి కమిటీ అధ్యక్షురాలు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీమతి ఆర్. సరోజ , ఉపాధ్యక్షులు మరియు మండల విద్యాశాఖాధికారి ( ఎంఈఓ) శ్రీ పి. చత్రు నాయక్,సభ్యులు మరియు తహసిల్దార్ శ్రీమతి ఎన్. స్రవంతి వ్యాయామ విద్య పర్యవేక్షకులు శ్రీ బి. హుస్సేన్ హాజరై క్రీడా జెండాను ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

**ప్రధానంగా:**

**జట్టు క్రీడలు:** కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్.

**వ్యక్తిగత క్రీడలు:** అథ్లెటిక్స్ (పరుగు పందెం మరియు ఇతర మైదాన క్రీడలు).

**పాల్గొన్న ముఖ్యులు:**

ఈ క్రీడా ఉత్సవంలో వ్యాయామ ఉపాధ్యాయులు అంబేద్కర్?, రాంప్రసాద్?, సైదిరెడ్డి, బాబు, ప్రదీప్?లతో పాటు మండల వనరుల కేంద్రం ప్రతినిధులు ( సి ఆర్.పి లు) ఆర్. రామకృష్ణ, అశోక్ కుమార్ మరియు మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడలు క్రమశిక్షణకు,



ఆరోగ్యానికి ప్రతీకలని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎదగాలని అధికారులు ఆకాంక్షించారు.

# గరిడపల్లి మండల సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం



నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడికి ఘన సన్మానం

**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట జిల్లా :** గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నూతనంగా ఎన్నికైన సర్పంచుల పరిచయ కార్యక్రమం మరియు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సవాళ్లు, మరియు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయంపై సుదీర్ఘ చర్చ జరిగింది.

**ప్రధానాంశాలు:**

**సమన్వయమే లక్ష్యం:** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, కార్యదర్శులు ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలని అధికారులు సూచించారు. సర్పంచులు తమ పనితీరులో ఎదురయ్యే సాధకబాధలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు నూతనంగా ఎన్నికైన సర్పంచులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గరిడపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన రాయినిగూడెం సర్పంచి గుండు రామాంజి గౌడ్ ను ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీఓ, సూపరింటెండెంట్ మరియు ఈసీ మేడం ప్రత్యేకంగా సన్మానించారు.

**పాల్గొన్నవారు:**

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, ఈజీఎస్ ( ఈజీఎస్) సిబ్బంది, మండలంలోని నూతన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా సర్పంచులు ప్రతిజ్ఞ చేశారు.

# పటాన్ చెరు రిజిస్ట్రేషన్ ఆఫీస్ శంకుస్థాపనకు హాజరైన మంత్రులు పొంగులేటి, వివేక్..

### ఘన స్వాగతం పలికిన నీలం మధు ముదిరాజ్..



**అక్షర విజేత పటాన్చెరువు :** పటాన్ చెరు లోని కర్ధనూర్ లో నూతనంగా నిర్మించతలపెట్టిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమానికి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి హాజరయ్యారు. మార్గమధ్యంలో ఔటర్ రింగ్ రోడ్డు వద్ద మంత్రులిద్దరికి మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికారు. ఇద్దరికి పూల బొకేలు అందించి శాలువలు కప్పి సత్కరించారు. పటాన్ చెరు కు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేయడంతో పాటు కర్ధనుర్ లో స్థల కేటాయింపు చేసి భవన నిర్మాణం పనులు మొదలు పెడుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణ భారం తగ్గడంతో పాటు సమయం రవాణా ఖర్చులు కలిసి వస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..



# బాలల హక్కులు రక్షణ చట్టాలపై అవగాహన

### జడ్.పి.హెచ్.ఎస్ తల్పునూరు పాఠశాలలో



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి ;** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని తలపునూరు గ్రామంలో బాలల హక్కులు రక్షణ చట్టాలపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న బాలల సంక్షేమ సమితి సభ్యులు విష్ణు పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాల వయసు లోపు పిల్లలు బడిలోనే ఉండాలని, బడిమానేసిన పిల్లలు ఉంటే తక్షణమే తమ దృష్టి కి తీసుకురావాలని సూచించారు. చదువుకునే వయసులో ఎటువంటి ప్రలోభాలకి లోనూ కాకుండా చదువుకోవాలని చెప్పారు. డీసీపీఓ రాంబాబు మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. బాల్యవివాహాలు చేస్తున్నట్లు తమ దృష్టికి తీసుకువస్తే కచ్చితంగా కేసు బుక్ అయ్యి,,, ఎఫ్ ఐ ఆర్ చేయాలన్నట్లుగా గౌరవ కలెక్టర్ గారు సూచించారు. కబ్బట్టి ఎవరూ కూడా 18 ఇయర్స్ అమ్మాయికి, 21 ఇయర్స్ అమ్మి పిల్లిళ్లు చెయ్యడం నేరం అని అందుకు చట్టపరమైన శిక్షలు ఉంటాయి అని అన్నారు. పిఓసిఎస్ఓ చట్టం ప్రకారం కేసులు కూడా నమోదు చేస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేందర్, రెవల్లీ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యురాలు అలివేలు, చైల్డ్ లైన్ రవిరాజు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 14 వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా నామినేషన్ వేసిన గుంటుకు శిరీష రాజు






**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుంటుకు శిరీష రాజు బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి వార్డు ప్రజల మద్దతుతో సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 14వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా గురువారం రోజు ఐఓసీ కార్యాలయం లో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా గుంటుకు శిరీష రాజు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా వార్డ్ నుండి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వార్డు ప్రజల మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 14వ వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ వేయడం జరిగిందన్నారు. అభివృద్ధిలో రాష్ట్రంలోనే గజ్వేల్ నెంబర్ వన్ గా కేసీఆర్ తీర్చిదిద్దారని కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని కెసిఆర్ పాలనలో గజ్వేల్ 50 ఏళ్ల ముందుకు అభివృద్ధి జరిగిందని తెలిపారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని అన్నారు. వార్డ్ ప్రజలు నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కంటోన్మెంట్ విలీనం కోసం లక్ష సంతకాల సేకరణకు బీఆర్?ఎస్ శ్రీకారం

### మన్నె క్రిశాంక్ ప్రకటన







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు విలీనం డిమాండ్కు మద్దతుగా లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు బీఆర్?ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ వెల్లడించారు. కంటోన్మెంట్ బోర్డు విలీనం కోసం ఎమ్మెల్యే చేపట్టిన నిరాహార దీక్ష విరమణపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన హామీ వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. బోర్డు విలీనానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ సంతకాల కార్యక్రమంలో తొలి సంతకం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో విలీనం అంశంపై స్పష్టత ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే వైఖరిలో అస్పష్టత ఉందని విమర్శించారు. అలాగే బీజేపీ నాయకులు విలీనానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాలను కలుపుకొని ప్రజాభిప్రాయాన్ని నమోదు చేసే విధంగా లక్ష సంతకాల సేకరణ చేపట్టి, ఆ సంతకాల్ని ఎంపీ ఈటల రాజేందర్ మరియు జాతీయ నాయకుడు రాహుల్ గాంధీకి పంపించే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్ నాయకులు, ఉద్యమకారులు, కంటోన్మెంట్ విలీనానికి మద్దతు తెలిపే వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉదయ్పూర్లో పరకాల యువకుడికి కాంస్య పతకం

**అక్షర విజేత:హన్మకొండ/ పరకాల :** ఉదయ్పూర్లో అశోక్కు కాంస్య పతకం ఉదయ్పూర్లో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా ఫైర్ సర్వీస్ కంట్రోల్ బోర్డు మీట్--2026లో 5 కిలోమీటర్ల పరుగుపందెం విభాగంలో హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన పోతరాజు అశోక్ కాంస్య పతకం సాధించారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న ప్రతిభావంతుల మధ్య అశోక్ ఈ విజయాన్ని సొంతం చేసుకోవడం గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. అశోక్ సాధించిన ఈ ఘనత పట్ల నాగారం గ్రామ ప్రజలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన సాధనతో ఈ స్థాయికి చేరుకున్న అశోక్ విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బచావో సంగ్రామ్ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్లో అవగాహన కార్యక్రమాలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బచావో సంగ్రామ్లో భాగంగా ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహాత్మా గాంధీజీ పేరు తొలగింపు మరియు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అరవింద్ కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని పేద, కూలీ వర్గాల జీవనాధారానికి కీలకమని, ఈ పథకాన్ని బలహీనపరిచే నిర్ణయాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన నాయకులు..



**అక్షర విజేత: హన్మకొండ) పరకాల :** పరకాల పట్టణం 1వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు బండారి సుగుణాకర్, 5వ వార్డుకు చెందిన యాట ప్రశాంత్ లు బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాము తిరిగి సొంత గూటికి చేరుతున్నామని చేరిన నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ 9 మంది అభ్యర్థుల తొలి జాబితా

### రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి విడుదల.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :** బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 9 మంది అభ్యర్థుల తొలి జాబితాను బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి బుధవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు విడుదల చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 2 వార్డ్ నుండి సయ్యద్ హిదాయత్ అలీ, 3 వార్డ్ నుండి తాళ్ల వెంకటేష్ గౌడ్, 7 వార్డ్ నుండి టేకుల సుదర్శన్ రెడ్డి, 13 వార్డ్ నుండి ఆకుల సురేష్, 15 వార్డ్ నుండి క్యామ శంకర్, 17 వార్డ్ నుండి మడుపు లక్ష్మీ గోపాల్, 19 వార్డ్ నుండి ఆకుల యాదగిరి, 23 వార్డ్ నుండి నీలం శ్వేతా బాలు, 24 వార్డ్ నుండి గూడూరు గిరిల పేర్లు ప్రకటించారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రాళ్ళకత్వ తండా యువ నాయకుల చేరిక





**అక్షర విజేత పటాన్చెరువు :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాళ్ళకత్వ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ప్రవీణ్, గోపి, జనక్, లక్ష్మణ్, కుమార్, సుమన్, చిన్న మరియు శివలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ పార్టీలో చేరిన యువ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## ముదిరాజ్ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో మండల ముదిరాజుల ఆత్మీయ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముదిరాజులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులందరూ ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని దానికి నిదర్శనం ఇల్లంతకుంట మండలం ముదిరాజులేనని ఐక్యతతోనే ఏడు గ్రామాల సర్పంచ్ లు ఎన్నిక కావడం శుభ పరిణామం అని అన్నారు.రాబోయే రోజుల్లో కూడా ఐక్యతతో ఉండి ఎంపీటీసీ,జడ్పీటీసీ,ఎంపీపీలుగా గెలవాలని అన్నారు,అంతేకాకుండా ముదిరాజ్ కుటుంబాల పిల్లలను చక్కగా చదివించాలని చదువుతూనే ఆర్థికంగా రాజకీయంగా ఎదుగవచ్చని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద జనాభా గల ముదిరాజ్ కులం ఆశించడం కాదు శాసించే స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు,ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులు పండుగ సునీత,గౌరవేణి శ్రీవాణి,కుడుముల రేణుక,చింతమడక కళ్యాణ్, చొప్పరి భూమయ్య,గొడుగు విట్టల్,గూడెల్లి స్వప్న,జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామచంద్రం,ప్రధాన కార్యదర్శి సరుగు నరేష్,మండల అధ్యక్షుడు ఎలవేణి రమేష్,గౌరవ అధ్యక్షులు కంకటి ప్రభాకర్,కనుకయ్య,బీసీ మహా సభ అధ్యక్షులు బాలరాజు,మండల ప్రధాన కార్యదర్శి కొమ్ముల నరసింహం,పల్లె రాజశేఖర్,పరశురాములు నాగరాజు,ఎంద్ర చందన్ ముదిరాజ్ వార్డు సభ్యులు,ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంగించిన ఇద్దరు వ్యక్తులకు జరిమానా...నాటు సారా పై నజర్



**అక్షరవిజేత మామడ:** మండలంలోని న్యూ సాంగ్వి గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మి, వెంకటాపూర్ గ్రామానికి చెందిన అజ్మీరా లాలు కి బైండోవర్ ఉల్లంగించినందుకు చెరో ఇరవై వేల చొప్పున జరిమానా విధించినట్టు నిర్మల్ ఎక్సైజ్ సీఐ రంగస్వామి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని న్యూ సాంగ్వి గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మి మరియు వెంకటాపూర్ కి చెందిన అజ్మీరా లాలు గతంలో నాటుసారాయి విక్రయస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా వారి పై కేసు నమోదు చేసి మండల తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. దండుగుల లక్ష్మి, అజ్మీరా లాలు లు బైండోవర్ ని ఉల్లంగించి మళ్ళీ నాటుసారాయి విక్రయస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడినారు. వారి పై మరల కేసు నమోదు చేసి మామడ తహసీల్దార్ ముందు హాజరు పరచగా వారి ఇద్దరికీ ఇరవై వేల చొప్పున జరిమానా విధించారు. నాటుసారాయి తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన, నాటుసారాయి తయారీ ముడి సరుకులు నల్ల బెల్లం, పట్టిక కలిగి ఉన్న కఠిన చర్యలు తప్పవని నిర్మల్ ఎక్సైజ్ సీఐ రంగస్వామి తెలిపారు. ఇందులో నిర్మల్ ఎక్సైజ్ ఎస్ఐ అభిషేకర్, ట్రైనీ ఎస్ఐ రుషేందేర్,సిబ్బంది ఇర్ఫాన్, వెంకటేష్,నిరోషా,రవళి పాల్గొన్నారు.

## టిమ్ము మిషన్ అవగాహన లేక ఆర్టీసీ డ్రైవర్లతో ప్రయాణికుల ఇబ్బందీ




**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో.. పరకాల నుండి భద్రాచలం వెళ్లే డీలక్స్ సర్వీస్ లో సీజన్ పాసులు చెల్ల వంటు బస్ డ్రైవరు సీజన్ పాస్ వాళ్లని దింపేస్తున్నారు అని ప్రయాణికులు వాపోతున్నారు. సదరు విషయమై ఎస్టిఐ మేడంకి చరవాణిలో సమాచారం అందించగా... డ్రైవర్ తో చరవాణిలో మాట్లాడిన ఎస్టిఐ మేడం డ్రైవర్ తో సంభాషించగా డ్రైవర్ టిమ్ అప్ డేట్ కాలేదు అని అన్నాడు. దానికి నువ్వేం చేస్తావ్ .. ప్రయాణికున్ని దింపేయ్ అని డ్రైవర్ ని సమర్థిస్తూ సున్నితంగా ప్యాసింజర్ ని దింపేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ దీనిపై స్పందించి కండక్టర్ డ్యూటీ చేయగలిగేటటువంటి నైపుణ్యాలు ఉన్న డ్రైవర్నీ మాత్రమే డీలక్స్ బస్సులలో డ్రైవర్ గా డ్యూటీలు వేయవలసిందిగా ప్రయాణికులు కోరుచున్నారు.

# సమ్మక్క - సారలమ్మ తల్లుల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**అక్షర విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి 28) :** సమ్మక్క - సారలమ్మ తల్లుల చల్లని చూపుతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలం ములకలపల్లి - మొగుళ్ళపల్లి గ్రామాల మధ్య పెద్ద వాగు ఒడ్డున ప్రకృతి ఒడిలో జరిగే మినీ మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లులను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వనదేవతలను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, కోరిన కోరికలు తీరుస్తూ ప్రజల కష్టాలను నెరవేరుస్తున్న గిరిజన ఆదివాసీ దైవం సమ్మక్క - సారలమ్మ అని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో జరిగే అన్ని మినీ మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు



కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం జాతరలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ మరియు సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జాలి సునీత రెడ్డి, ఎంపీడీవో సురేందర్ గౌడ్, జాతర కమిటీ అధ్యక్షులు ఆలూరి గంగాధర్ రావు, ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి, మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్, చాట్ల విజయ రవీందర్, ములకలపల్లి గ్రామ సర్పంచ్, నాంపల్లి- శ్రీవాణి రమేష్, మొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమార్ స్వామి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పున్నం చందర్రావు, జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి నడికోడు రాము, టౌన్ ప్రెసిడెంట్ క్యా తరాజు రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు విలీనానికి బీఆర్ఎస్ లక్ష సంతకాల ఉద్యమం ప్రారంభం

### తొలి సంతకం కేటీఆర్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డును మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో బీఆర్ఎస్ పార్టీ లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ఉద్యమానికి మద్దతుగా తొలి సంతకాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేశారు. కంటోన్మెంట్ విలీన అంశాన్ని కొందరు రాజకీయ కోణంలో చూపుతూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. విలీనంపై దీక్షలు చేపట్టిన వారు తమ దీక్షల ఉద్దేశం ఏమిటి? ఎందుకు విరమించారనే విషయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వలేదని పేర్కొన్నారు. విలీనం అనేది కేవలం రాజకీయ అంశం కాదని, ప్రజల ప్రాథమిక సమస్య అని బీఆర్ఎస్ అభిప్రాయపడింది. ఇలాంటి సమస్యపై పోరాడేటప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచించింది. అయితే స్పష్టమైన కార్యాచరణ లేకుండా ప్రజలను అయోమయానికి గురిచేయడం సరికాదని వ్యాఖ్యానించింది. విలీన అంశంపై బీజేపీ సహా వివిధ వర్గాల నుంచి భిన్నాభిప్రాయాలు వెలువడుతుండటంతో ప్రజల్లో సందిగ్ధత పెరుగుతోందని పేర్కొంది. కంటోన్మెంట్ విలీనాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు, స్థానిక బీజేపీ






వైఖరిని ప్రతిబింబిస్తున్నాయని బీఆర్ఎస్ విమర్శించింది. మరోవైపు, ఎనిమిది రోజుల పాటు సాగిన దీక్షకు కాంగ్రెస్ మంత్రులు హాజరుకాకపోవడం, అకస్మాత్తుగా ఎమ్మెల్యే గణేష్ దీక్ష విరమించడం వంటి పరిణామాలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని బీఆర్ఎస్ అభిప్రాయపడింది. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సేకరించిన లక్ష సంతకాల పత్రాలను ఈటల రాజేందర్, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరియు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి పంపించనున్నట్లు పార్టీ వెల్లడించింది. కంటోన్మెంట్ విలీనంపై ప్రజల్లో ఉన్న బలమైన అభిప్రాయాన్ని వారికి తెలియజేయడమే లక్ష్యమని తెలిపింది. విలీనాన్ని మద్దతు ఇచ్చే ప్రతి ఒక్కరూ, పార్టీలకు మరియు సంఘాలకు అతీతంగా ఈ లక్ష సంతకాల ఉద్యమానికి తోడ్పడాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.

## శ్రద్ధ పట్టుదలతో చదివి క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి ఉన్నత శిఖరాలను చేరాలి

### జగిత్యాల ఎ.యస్పీ. శేషాద్రిని రెడ్డి.





**అక్షర విజేత,రాయికల్ :** బాలికలు క్రీడా స్ఫూర్తిని కలిగిఉండి చదువులో రాణించి ఉన్నతంగా ఎదగాలని జగిత్యాల ఎ.ఎస్పీ. శేషాద్రిని రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లోని పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని బుధవారం ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికలతో ఆమె మాట్లాడుతూ శ్రద్ధ, పట్టుదల, ఏకాగ్రత తో చదివితే మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చునన్నారు.చెడు వ్యసనాలకు, దూరంగా ఉండాలని. అత్యవసర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న సి.యం.కప్ క్రీడా పోటీల గూర్చి తెలుసుకున్నారు. రాయికల్ యస్.ఐ.సిహెచ్. సుధీర్ రావు, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వరశర్మ, పుర్రె రమేష్,పి.గంగాధర్, వ్యాయామ ఉపాధ్యాయులు రవీష్ రెడ్డి భీమేష్,జగన్,నితీన్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండల సేవాదళ్ అధ్యక్షుడుగా శెట్టి అశోక్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం. సేవాదళ్ తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ రమకాంత్ రావు చేతుల మీదుగా తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ మహేశ్వరం మండల్ అధ్యక్షుడిగా శెట్టి అశోక్ నియమితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షులు కార్యదర్శులు నియమించడం జరిగింది. శెట్టి అశోక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు మిద్దెల జితేందర్ కి రంగారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడుకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల సేవాదళ్ ఉపాధ్యక్షుడు మాడుగుల సాయిరాం. గట్టు కృష్ణ. ప్రధాన కార్యదర్శి తడకల పరమేష్. నాయకులు దూసకంటి రవి. తదితరులు పాల్గొన్నారు.

## ఆల్లాపూర్‌లో దొంగతనం ఘటన కేసు సమీక్షించిన

### పిట్లం ఎస్ఐ వెంకట్రావు



**అక్షర విజేత పిట్లం 28 :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని ఆల్లాపూర్ గ్రామానికి చెందిన పోచయ్య అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. విషయం తెలుసుకున్న పిట్లం ఎస్ఐ వెంకట్రావు సంఘటన స్థలానికి చేరుకుని కేసును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రావు మాట్లాడుతూ, దొంగతనంలో ఎంత మేర బంగారం, నగదు పోయిందన్న వివరాలు ఇంకా పూర్తిగా తెలియరాలేదని తెలిపారు. బాధితుడి నుంచి పూర్తి సమాచారం సేకరించిన అనంతరం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడతామని చెప్పారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

## తాటి చెట్టుపై నుంచి జారీ పడిన గీత కార్మికుడికి తీవ్ర గాయాలు..

### కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు..



**అక్షర విజేత చిగురు మామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు సుధగోని సుదర్శన్ గౌడ్ (58) వృత్తిలో భాగంగా బుధవారం ఉదయం తాటి చెట్టెక్కి,కల్లు దింపే సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారడంతో చెట్టు పై నుంచి క్రిందకు పడిపోయారు.ఈ ప్రమాదంలో సుదర్శన్ గౌడ్ కు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన కరీంనగర్?లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్?కు తరలించారు.విషయం తెలుసుకున్న ఉల్లంపల్లి గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ హాస్పిటల్?కు చేరుకొని బాధితుడి పరిస్థితిని పరామర్శించారు.సుదర్శన్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని కోరినట్టు చెప్పారు.ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన సుదర్శన్ గౌడ్ ను ఆర్థికంగా ఆదుకోవాలని సర్పంచ్ శంకర్,గౌడ సంఘం జిల్లా నాయకులు సుధగోని రాజు గౌడ్ లు ప్రభుత్వాన్ని కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,పిల్లలకు అన్నప్రాసన

### పోషకాహారంతోనే ఆరోగ్యం

### సర్పంచ్ భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్



**అక్షర విజేత గజ్వేల్ :** పాములపర్తి అంగన్వాడీ 3వ కేంద్రంలో బుధవారం రోజు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ దెబోరా రాణి అంగన్వాడీ టీచర్లు సంతోష,సుజాత,జైబునీసా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు శ్రీమంతాలు,పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని,చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకుంటే తల్లులు,పిల్లలు పుష్టిగా ఉంటారని తెలిపారు.అలాగే పప్పుదినుసులు,ఆకుకూరలు ఎక్కువగా తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది అని,చిరుధాన్యాలను తీసుకోవడం




వల్ల షుగర్ వ్యాధి,బిపిలాంటి వ్యాధులు దారిచేరవని చెప్పారు.అనంతరం నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ ను అంగన్వాడీ టీచర్స్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సిసి ఉమ ప్రాథమిక ఉపాధ్యాయుడు నర్సింలు,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి హేమ,సుచిత, రమాదేవి,ఐకేపీ విఓఏ బాలమణి,రవళి,ఆయా మమత ప్రీస్కూల్ తల్లిదండ్రులు గర్భిణీ స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పశు గణాభివృద్ధి సంస్థ నిజామాబాద్ వారి

### ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



**అక్షర విజేత పిట్లం 28 :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిల్లర్గి గ్రామములో పిట్లం పశువైద్య శాక మరియూ పశుగణాభివృద్ధి సంస్థ నిజామాబాద్ వారి అద్వర్యం లో పశు ఆరోగ్య శిభితం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో 76 పశువులలో చూడి పరీక్షలు, 123 దూడలలో నటల నివారణ మందులు వేయడం, 67 ఆవులు మరియూ గేదెలలో సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో , సర్పంచ్ ఎం రాధా మురళీగౌడ్ ఉపసర్పంచ్ సయ్యద్ హుస్సేని , పశువైద్య సహాయకుపు సవిత గోపాలమిత్ర పర్యవేక్షకుడు బస్వరాజ్ , గోపాలమిత్ర అహ్మద్, పండరి , గౌస్ పాల్గో డం జరిగింది.మండల పశువైద్య అధికారి డా పి సంతోష్

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తవ్వివకుండా అభ్యర్థి సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తేదీ 28 జనవరి 2026 నుండి 30 జనవరి 2026 వరకు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే స్వంత నిర్ణయాలు తీసుకోకుండా పై అధికారులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు, అన్ని రకాల చర్యలు చేపట్టామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్తా చాటాలి














### మున్సిపాలిటీ ఎన్నికల్లో 36 వార్డులు కైవసం చేసుకోవాలి

### 10వ వార్డ్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు

**అక్షర విజేత, తాండూరు :** తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల పర్వ మొదలైంది. మొదటిరోజు బీఆర్ఎస్ పార్టీ ఐదు నామినేషన్ దాఖలు అయ్యింది. పార్టీ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు మొదటి నామినేషన్ వేశారు. అంతకు ముందు పట్లోళ్ల నర్సింలు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ శ్రీశైల్ రెడ్డి, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, మాజీ లైబ్రరీ చైర్మన్ రాజు గౌడ్, శ్రీనివాస్ చారి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పట్లోళ్ల దీప నర్సింలు, మాజీ కౌన్సిలర్ సావిత్రమ్మలతో కలిసి మున్సిపల్ కు ఫుల్ జోష్ తో తరలి వచ్చారు. పట్టణంలోనీ 10వ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..... మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేస్తామని అన్నారు. పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఉందని అన్నారు. పట్టణంలో 36 వార్డుల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మొదటి రోజు 1వార్డు అభ్యర్థి ధనసిరి నాగలక్ష్మి, 15 వార్డు అభ్యర్థి బొబ్బిలి శోభారాణి, 23వ అభ్యర్థి గడ్డల పరిమళ,30వ వార్డు అభ్యర్థి మహమ్మద్ సోబియా ఫాతిమా నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో 11 మున్సిపాలిటీలకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త గా మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి నియామకం



**అక్షరవిజేత,పాపన్నపేట :** సంగారెడ్డి జిల్లా పరిధిలోని 11 మున్సిపాలిటీలకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త గా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ని మాజీ మంత్రి హరీష్ రావు నియమించారని సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతా ప్రభాకర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, కోహీర్, సదాశివాపేట, సంగారెడ్డి, ఇస్నాపూర్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, జిన్నారం, అందోల్--జోగిపేట్, నారాయణఖేడ్ మున్సిపాలిటీలకు ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో సమన్వయం మెరుగుపరచడం లక్ష్యంగా మాజీ మంత్రివర్యులు, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఈ నియామకం చేసినట్లు ఆయన వివరించారు. పట్లోళ్ల శశిధర్ రెడ్డి అనుభవం పార్టీకి, ఎన్నికల్లో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



# ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి

**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండల పరిధి ఎనికేపల్లి గ్రామ శివారులోని మంజీరా నదిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...సంగారెడ్డి జిల్లా చింతకుంట గ్రామానికి చెందిన అన్నాసాగర్ లక్ష్మయ్య(85) వ్యవసాయం జీవిస్తున్నాడు.ఈనెల 13న ఇంట్లో నుంచి పొలం వద్దకు తిరిగి ఇంటికి రాలేదు.గ్రామ శివారులో మంజీరా నది వద్దకు కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం వెళ్లి ప్రమాదవశాత్తూ నదిలో కొట్టుకుపోయాడు.రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు.ఆచూకీ లభించక పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో బుధవారం మండల పరిధి లోని ఎంకేపల్లి గ్రామ శివారులో మంజీరా నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్థానికులకు కనిపించగా పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కుటుంబీకులకు సమాచారం అందించారు. ఆనవాళ్లను బట్టి మృతి చెందింది లక్ష్మయ్యగా నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించి మృతుడి కొడుకు బేతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష






### (పొక్సో చట్టం కింద చారిత్రాత్మక తీర్పు)

**అక్షర విజేత బెల్లంపల్లి :** మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నేరస్తుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ మంచిర్యాల ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం సంచలనాత్మక తీర్పు వెలువరించినట్లు బెల్లంపల్లి ఒకటవ టౌన్ సీఐ కె. శ్రీనివాసరావు తెలిపారు.సీఐ వివరాల ప్రకారం, బెల్లంపల్లి హనుమాన్ బస్తికి చెందిన షేక్ అన్వర్ అనే వ్యక్తి, మైనర్ బాలికను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేసి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు స్టేషన్ రోడ్ కాలనీ, బెల్లంపల్లి నివాసురాలు కాగా, ఘటన జరిగిన సమయంలో ఆమె తొమ్మిదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికగా ఉంది. రెండు వేల పదహారు నవంబర్ ఇరవై ఆరవ తేదీన అర్ధరాత్రి సమయంలో నిందితుడు బాధితురాలి ఇంట్లోనే ఉండి, ఆమె తల్లి ఫోటోలు మరియు వీడియోలు బయటపెడతానని బెదిరించి బలవంతంగా లైంగిక దాడి చేసినట్లు విచారణలో తేలింది. అనంతరం రెండు వేల పదిహేడు మార్చి నెలలో కూడా అదే విధంగా బెదిరింపులకు పాల్పడి మరోసారి దాడి చేసినట్లు రుజువైంది.నిందితుడి వేధింపులు భరించలేక బాధితురాలు ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు తెలియజేయగా, వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్?ఐ టి. గంగారాజు గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం అప్పటి ఏసీపీ సి. సతీష్, తదుపరి ఏసీపీ వి. బాలూ యాదవ్ విచారణ పూర్తి చేసి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టులో విచారణ అనంతరం నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి లాల్?సింగ్ శ్రీనివాస నాయక్ నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించారు. అలాగే బాధితురాలికి మూడు లక్షల రూపాయల పరిహారం అందజేయాలని జిల్లా న్యాయ సేవల సంస్థను ఆదేశించారు.ఈ కేసులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ ఏ. రాంభావో ఇరవై రెండు మంది సాక్షులను ప్రవేశపెట్టి సమర్థవంతమైన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు సీఐ తెలిపారు.మంచిర్యాల డీసీపీ ఏగ్గడి భాస్కర్ మరియు బెల్లంపల్లి ఏసీపీ ఎ. రవి కుమార్ పర్యవేక్షణలో సీఐ కె. శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది, లైజన్ అధికారి గోవింద్ రావు, ఇతర పోలీసు సిబ్బంది సమన్వయంతో కేసు విజయవంతంగా ముగిసిందన్నారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్ ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించినట్లు సీఐ శ్రీనివాసరావు వివరించారు.

# రాజకీయాల్లో నవ విప్లవం రావాలి

### యువతకు మహిళలకు పెద్దపీట వేస్తూ జాగృతి అడుగులు

### తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి




**అక్షర విజేత మహేశ్వరం :** రాజకీయాల్లో విలువలు తిరిగి రావాలంటే యువత మహిళలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, పిలుపునిచ్చారు సంకల్పం సేవాభావం కలిగిన యువత రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు, బుధవారం జాగృతి నాయకులు కుమ్మరి శివశంకర్, ఉండెల బాబురావు,లతో కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన స్పందించారు ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు ఉండేవని నేటి కాలంలో అవి క్రమంగా కనుమరుగవుతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు తరం మారుతున్న కొద్దీ కొత్త ఆలోచనలు కొత్త ఆకాంక్షలు కలిగిన యువత రాజకీయాల్లోకి రావడం చారిత్రక అవసరమని పేర్కొన్నారు ఆధునిక అవసరాలకు అనుగుణంగా పనిచేసే యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారానే భవిష్యత్ తెలంగాణకు బలమైన పునాదులు వేయగలమని రేపటి తరానికి ఆదర్శంగా నిలవగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ విధానం ద్వారానే సామాజిక విప్లవం సాధ్యమవుతుందని నమ్మి, కల్వకుంట్ల కవితమ్మ జాగృతి ని ఒక రాజకీయ వేదికగా తీర్చిదిద్దుతున్నారని పాండురంగారెడ్డి వెల్లడించారు ఈ నూతన ప్రస్థానంలో యువతకు పెద్దపీట వేస్తూ మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా జాగృతి ముందడుగు వేస్తోందని తెలిపారు రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన ఒరవడిని సృష్టించి చరిత్రలో నిలిచిపోయేలా పనిచేయాలన్న కృత నిశ్చయంతో ఉన్నామని పేర్కొన్న ఆయన ఈ సామాజిక రాజకీయ యజ్ఞంలో యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గడపగడపకు భారత రాజ్యాంగం





**అక్షర విజేత మహేశ్వరం :** స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు భారత రాజ్యాంగం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 27న ఘట్కేసర్ శివారెడ్డి గూడకు చెందిన, బైపాస్ రోడ్డు లోని ఎంబిఆర్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నిర్వాహకులు రాజు,కి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు, భారత రాజ్యాంగం పుస్తకం బహుకరించడం జరిగింది. ఈ పుస్తకం తీసుకున్న వారు మరో ఇద్దరికి రాజ్యాంగం పుస్తకాలు బహుకరించాలనే ఆర్గనైజేషన్ నిబంధనల మేరకు ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుల మంద కృష్ణ మాదిగ, కీ రాజు,తన కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ పుస్తకం బహుకరించారు. ఇంతితో ఆపకుండా ఇదే స్ఫూర్తి ఆర్గనైజేషన్ నుండి రాజ్యాంగం పుస్తకాలు అందుకున్న వారు మరో ఇద్దరికి తగ్గకుండా పంపిణీ చేస్తారని, ఇలా రాష్ట్ర వ్యాప్తంగా చేరే విధంగా మిత్రులు చొరవ తీసుకుంటారని కోరుకుంటున్నాను.

# టిమ్ము మిషన్ అవగాహన లేక ఆర్టీసీ డ్రైవర్లతో ప్రయాణికుల ఇబ్బందీ





**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో.. బుధవారం రోజు ఉదయం అందాజా తొమ్మిదిన్నర గంటల సమయంలో పరకాల నుండి భద్రాచలం వెళ్లే పరకాల డిపో కి చెందిన డీలక్స్ సర్వీస్ లో సీజన్ పాసులు చెల్ల వంటు బస్ డ్రైవరు సీజన్ పాస్ వాళ్లని దింపేస్తున్నారు అని ప్రయాణికులు వాపోతున్నారు. సదరు విషయమై ఎస్టిఐ మేడంకి చరవాణిలో సమాచారం అందించగా... డ్రైవర్ తో చరవాణిలో మాట్లాడిన ఎస్టిఐ మేడం డ్రైవర్ తో సంభాషించగా.. ఎస్టిఐ మేడంతో డ్రైవర్ టిమ్ లో టిక్కెట్ రావట్లేదు మేడం గారు అని అన్నాడు. దానికి నువ్వేం చేస్తావ్ .. ప్రయాణికున్ని దింపేయ్ అని డ్రైవర్ ని సమర్థిస్తూ సున్నితంగా ప్యాసింజర్ ని దింపేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ దీనిపై స్పందించి కండక్టర్ డ్యూటీ చేయగలిగేటటువంటి నైపుణ్యాలు ఉన్న డ్రైవర్నీ మాత్రమే డీలక్స్ బస్సులలో డ్రైవర్ గా డ్యూటీలు వేయవలసిందిగా ప్రయాణికులు కోరుచున్నారు.

# పలు శుభకార్యక్రమలో హాజరైన ఆర్బిఓఎల్ సీఈఓ సరళ శ్రీనివాస్ రెడ్డి





**అక్షర విజేత తాండూరు :** తాండూర్ పట్టణంలోని ఆత్మీయులు,సన్నిహితుల గౌరవ ఆహ్వానం మేరకు బుధవారంమేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శుభాభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి,2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియను అత్యంత అప్రమత్తతతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ జె. సంపత్?తో కలిసి ఆయన సందర్శించి, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 34 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్ణీత సమయాల్లోనే నామినేషన్లను స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుంచే నామినేషన్లు తీసుకుంటామని, ఆ తరువాత వచ్చిన వారి నుండి నామినేషన్లు స్వీకరించబోమని స్పష్టం చేశారు.నామినేషన్ల స్వీకరణ కోసం ప్రత్యేక టేబుళ్లు ఏర్పాటు చేయడంతో పాటు 100 మీటర్ల నిబంధనను కచ్చితంగా అమలు చేస్తున్నామని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు నింపడం, అవసరమైన పత్రాలు జతపరచడం తదితర వివరాల కోసం హెల్ప్?డెస్క్?ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 31వ తేదీన నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 1వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, ఫిబ్రవరి 2వ తేదీన వాటి పరిష్కారం, ఫిబ్రవరి 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ఫలితాలను ప్రకటిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నస్పూర్?లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ (ఫోన్ నం: 08736-250501) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదుల కోసం ఈ నంబర్?ను సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అధికారులు సమన్వయంతో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాజ్ బాబా జన్మదినం సందర్భంగా బెల్లంపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

## అన్నదానంతో ఘనంగా వేడుకలు



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో తాజ్ బాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ ముకేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కంటి ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని జడ్జ్ ముకేష్ ఈ సందర్భంగా తెలిపారు. సేవా భావంతో ముందుకు వచ్చే సంస్థలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్షలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా తాజ్ బాబా సేవా సమితి అధ్యక్షులు ఉస్మాన్ శాంభవి మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం తమ సమితి లక్ష్యమని తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించిన అంజయ్యను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొని సేవా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ఉన్నట్టుండి పెరిగిన బంగారం ధర సడన్ షాక్ ఇచ్చిందిగా



గతేడాది బంగారం ధరలు కాస్త తగ్గుతూ వచ్చాయి. దీంతో మహిళలతో పాటు గోల్డ్ లవర్స్ కొనుగోళ్లకు చాలా ఆసక్తి చూపించారు. కొత్త ఏడాది పసిడి మరింత దిగొస్తుందని భావించారు. కొని దాచుకోవాలని భావించారు. మ్యారేజ్ సీజన్ సమయంలో ధరలు కొండెక్కుతాయి కాబట్టి ఇప్పుడే కొనేస్తే బెటర్ అని భావించారు. కానీ పసిడి తగ్గేదేలే అంటూ పరుగులు పెడుతోంది. కొత్త సంవత్సరం ప్రారంభం నుంచి కూడా గోల్డ్ రేట్స్ భారీగా పెరుగుతూ వస్తున్నాయి. ఇవాళ కూడా ధరలు పెరిగాయి. ఉన్నట్టుండి ఒక్కసారిగా కొండెక్కింది గోల్డ్. ప్రస్తుతం బంగారం ధరలు ఎంత ఉన్నాయి? గోల్డ్ రేట్స్ పెరగడానికి గల కారణాలు ఏంటి? అనేది ఇప్పుడు మనం చూద్దాం..

### గోల్డ్ పైకి.. సిల్వర్ కిందకు..!

నాల్రోజుల తర్వాత గోల్డ్ రేట్స్ స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్‌లో జనవరి 9, గురువారం ఉదయం చూసుకుంటే.. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.100 పెరిగి.. రూ.72 వేల 250 దగ్గరకు చేరింది. అదే 24 క్యారెట్ల స్వచ్ఛమైన పసిడి రేటు రూ.110 పెరిగి తులం రూ.78 వేల 820 పలుకుతోంది. తగ్గుతూ పోతున్న గోల్డ్ మళ్లీ ఊపందుకోవడానికి అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులే కారణమని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. ఇక, బంగారం ధరలు పెరిగినా.. వెండి మాత్రం స్థిరంగా కొనసాగుతూ సిల్వర్ లవర్స్‌ను ఆకర్షిస్తోంది.

# కాస్త.. రిటర్న్ చూడు గురూ!



## పైసల ముచ్చట్లు

కాలం కన్నా వేగంగా మనిషి జీవితంతో ఆడుకుంటున్న వస్తువు ఏదైనా ఉందంటే.. అది డబ్బే! గుండె కూడా లబ్"డబ్బు' అంటూ నిమిషానికి అరవై కన్నా ఎక్కువసార్లు కొట్టుకుంటుందంటే మనిషికి మనీకి సంబంధం ఎంత స్ట్రాంగో అర్థం చేసుకోవచ్చు. అయితే బతకడానికి డబ్బు కావాలే కానీ, డబ్బే బతుకు కాకూడదు. ఈ సూక్ష్మాన్ని గ్రహించ లేక కొందరు కాసుల వేటలో జీవిత కాలాన్ని కరిగించేసుకుంటారు. ఈ సత్యాన్ని గుర్తించలేక కాణీ సంపాదించకుండా కాలాన్ని భారంగా గడిపేవాళ్లూ ఉంటారు.కానీ, ఈ రెండు వైఖరులూ తప్పే! మన పెట్టుబడి కాలానుగుణంగా వృద్ధి సాధించాలి. అందుకు ఏం చేయాలో? ఈ కొత్త సంవత్సరంలో ఎలా ముందుకు వెళ్లాలో తెలుసుకుందాం.. మనిషి సంపాదనకు గ్యారెంటీ లేదు. జీతభత్యాలు, వ్యాపారంలో లాభాలు పెరిగినంత కాలం ఏ ఇబ్బందీ ఉండదు. కానీ, పరిస్థితులు తారుమారైనప్పుడే డబ్బు విలువ తెలుస్తుంది. రూపాయిని కంటిపాప కన్నా జాగ్రత్తగా చూసుకుంటూ విలువైన జీవితాన్ని కోల్పోతున్నవారు ఎందరో ఉన్నారు. ఎంత కూడబెట్టినా.. ఇంకా ఇంకా సంపాదించాలని పరుగులు తీస్తుంటారు. రాబడి కోసం జీవితాన్ని త్యాగం చేసుకోవద్దు. మనం సంపాదించిన రూపాయి మన కోసం పనిచేసేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. అంటే.. మనం పొదుపు, మదుపు చేసిన రూపాయి.. మన జీవితాన్ని కుదుపులకు గురికాకుండా అదుపు చేయగలగాలి. అలా జరగాలంటే దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆశించి ఇన్వెస్ట్‌మెంట్ చేయాలి. అంతేకానీ, క్విక్‌మనీ రేస్‌లో అదృష్టం పరీక్షించుకుంటానంటే కుదరదు.

### ద్రవ్యోల్బణం కొలమానం

రాబోయే లాభాలను దృష్టిలో ఉంచుకొనే ఇన్వెస్ట్ చేస్తారు. నష్టాలు వస్తాయని చెబితే ఎవరూ ఇన్వెస్ట్ చేయరు కదా! లాభం వస్తుందని నమ్మకం ఉంటేనే ముందుకొస్తారు. కానీ, ఆ రిటర్న్ ఎంతన్నది ప్రధానం. మనదేశంలో ద్రవ్యోల్బణం సుమారు ఏడు శాతంగా ఉంటున్నది. అంటే నిత్యావసరాల ధరల్లో ఏటా ఏడు శాతం పెరుగుదల కనిపిస్తుందన్నమాట! ఇంకా చెప్పాలంటే మన ఖర్చులు ప్రతి సంవత్సరం రమారమి ఏడు శాతం పెరుగుతాయి. ఈ మేరకు మన పెట్టుబడిపై వచ్చే రిటర్న్ ఏడు శాతంగానే ఉందనుకోండి.. అప్పుడు మీకు వచ్చే లాభశాతం సున్నా! ద్రవ్యోల్బణం కన్నా తక్కువ శాతం రిటర్న్ వచ్చే ఇన్వెస్ట్‌మెంట్ వల్ల మీ డబ్బు కరిగిపోతుంది తప్ప.. పెరగదు. అందుకే, మన ఇన్వెస్ట్‌మెంట్‌పై వచ్చే రిటర్న్ ఏడు శాతం కన్నా ఎక్కువగా ఉన్నప్పుడే అది మేలైన పెట్టుబడి అవుతుంది. అప్పుడే మీ రూపాయి మరో రూపాయిని సంపాదిస్తున్నట్టుగా భావించాలి. దీర్ఘకాలం పెట్టుబడి అయితే మ్యూచువల్ ఫండ్స్ మంచి ఎంపిక. కనీసం 14 శాతం రిటర్న్ ఇక్కడ పొందే వెసులుబాటు ఉంటుంది. అపార్ట్‌మెంట్ ఫ్లాట్ మీద ఇన్వెస్ట్ చేసినా మంచిదే! ప్రతినెలా అద్దె రూపంలో ఆదాయం వస్తుంది! నెలవారీగా ఎలాంటి ఆదాయాన్ని ఇవ్వని స్థలం కన్నా అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ తీసుకోవడం మంచి పద్ధతి. బంగారం మీద ఇన్వెస్ట్‌మెంట్ కూడా 12 శాతం వరకు రిటర్న్ ఇస్తుంది. అయితే బంగారాన్ని బిస్కెట్ రూపంలో, బాండ్ రూపంలో కాకుండా.. ఆభరణాల రూపంలో కొనుగోలు చేయడం అవసరం. ఆ నగలను మీ ఇంట్లోవాళ్లు ధరించినప్పుడు వాళ్లు పొందే ఆనందాన్ని వెలకట్టలేం కదా! ఇలా రకరకాల రూపంలో ఇన్వెస్ట్ చేసి లాభాలు ఆర్జించొచ్చు.

### బీమా తర్వాతే ఏదైనా..

మీ జీవన సౌధానికి హెల్త్ ఇన్సూరెన్స్ పిల్లర్స్ లాంటివి. ఆ తర్వాత మీరు చేసే పెట్టుబడులు స్లాబుల్లాంటివి. పిల్లర్స్ లేకుండా ఎన్ని అంతస్తులు కడితే మాత్రం ఏం ప్రయోజనం? ఒక్క కుదుపుతోనే మీ జీవితం కుప్పకూలిపోతుంది. ముఖ్యంగా ఎగువ మధ్యతరగతి, మధ్యతరగతి, సగటు ఉద్యోగి అందరూ ఆరోగ్య బీమా కాన్సెప్ట్‌ను లోతుగా అర్థం చేసుకోవాలి. పాతికేండ్ల తర్వాత వైద్యానికయ్యే ఖర్చులను అంచనా వేసి.. ఆ మొత్తానికి ఇన్సూరెన్స్ తీసుకోవాలి. ముందుగా హెల్త్ ఇన్సూరెన్స్, తర్వాత కుటుంబ వ్యవహారానికయ్యే ఖర్చులు ఆ తర్వాతే ఇన్వెస్ట్‌మెంట్ గురించి ఆలోచించాలి. లేకపోతే ఊహించని ప్రమాదం జరిగి ఆస్పత్రిపాలైనా, దీర్ఘకాలిక వ్యాధిబారిన పడినా.. మీ కుటుంబం ఆర్థికంగా ఇరవై ఏండ్లు వెనకబడిపోతుందని గుర్తుంచుకోండి. కుటుంబసభ్యులు నలుగురు ఉన్నట్టయితే.. కోటి నుంచి కోటిన్నర రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవడం అవసరం. ఆరోగ్య బీమా విషయంలో పెద్దగా ఆలోచించి.. ఎక్కువ మొత్తానికి తీసుకుంటే మీ భవిష్యత్తుకు భరోసా ఇచ్చినవారు అవుతారు!

# మార్కెట్లను ముంచిన జీడీపీ



## తీవ్ర ఊగిసలాటల మధ్య నష్టపోయిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ నాలుగేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోనున్నదని కేంద్ర ప్రభుత్వం అంచనాలను విడుదల చేయడం మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. తీవ్ర ఊగిసలాటల మధ్య కొనసాగిన సూచీలు చివరకు నష్టాల్లో ముగిశాయి. కార్పొరేట్ల మూడో త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు కూడా ప్రారంభంకానుండటం కూడా మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధుల ఉపసంహరణ కొనసాగుతుండటం, రూపాయి మరింత బలహీనపడటం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 50.62 పాయింట్లు కోల్పోయి 78,148.49 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 18.95 పాయింట్లు కోల్పోయి 23,688.95 వద్ద నిలిచింది. దేశ ఆర్థిక వ్యవస్థ నెమ్మదించనుండటం, క్యూ3లో కార్పొరేట్లు నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించే అవకాశాలుండటం మార్కెట్లో తీవ్ర ఆటుపోటులకు లోనయ్యాయని, చివర్లో బ్లూచిప్ సంస్థల నుంచి లభించిన మద్దతుతో భారీ నష్టాల నుంచి కోలుకున్నాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా బాండ్ ఈల్డ్‌లు పెరుగుతుండటం, ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు సన్నగిల్లడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. 30 షేర్ల ఇండెక్స్‌లో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఎస్బీఐ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. కానీ, టీసీఎస్, రిలయన్స్, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్, మారుతి లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.12 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.08 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే కన్స్యూమర్ డ్యూరబుల్ 1.86 శాతం నష్టపోగా, క్యాపిటల్ గూడ్స్ 1.34 శాతం, సర్వీసెస్ 1.26 శాతం, పవర్ 1.17 శాతం, యుటిలిటీ రంగ షేర్లు కుదేలవగా..ఎనర్జీ, ఐటీ, ఆయిల్‌అండ్‌గ్యాస్, రియల్టీ, టెక్, ఐటీ రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి.

### స్టాండర్డ్ గ్లాస్ ఐపీవో 182 రెట్ల బిడ్డింగ్‌లు

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపీవోకి అపూర్వ స్పందన లభించింది. సంస్థ జారీ చేసిన షేర్ల కంటే 182.57 రెట్ల అధిక బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. రూ.410 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి సంస్థ జారీ చేసిన 2,08,29,567 షేర్లకుగాను 3,80,27,59,991 షేర్ల బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ విభాగం నుంచి అత్యధికంగా 327 రెట్ల సబ్‌స్క్రిప్షన్ కాగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ 275 రెట్లు, రిటైల్ విభాగం 64 రెట్లు అధికంగా బిడ్లు వచ్చాయి. సోమవారం ప్రారంభమైన ఈ వాటా విక్రయం బుధవారం ముగిసింది. ఇష్యూ సైజ్ రూ.133-140 మధ్యలో నిర్ణయించింది.

### రూపాయి కకావికలం

రూపాయి కకావికలమైంది. వరుసగా రెండోరోజు బుధవారం ఒకేరోజు 17 పైసలు పడిపోయి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.91కి పడిపోయింది. అమెరికా కరెన్సీ డాలర్ మరింత బలోపేతం కావడం, క్రూడాయిల్ ధరలు భగ్గుమండటం వల్లనే రూపాయి భారీగా పతనమైంది.

# 2030 నాటికి 17 కోట్ల కొత్త జాబ్స్ ఫ్యూచర్ జాబ్స్ నివేదికలో



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ కూడా 'ఫ్యూచర్ జాబ్స్ రిపోర్ట్-2025'లో కీలక విషయాలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో 2030 నాటికి 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని తెలిపింది. దీంతోపాటు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి రావచ్చని వెల్లడించింది. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తాజా ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ నివేదిక ప్రకారం భారతీయ కంపెనీలు ఏఐ, రోబోటిక్స్, ఎనర్జీ టెక్నాలజీల వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.

### ఏ ఉద్యోగాలు హిట్

నివేదిక ప్రకారం 35% భారతీయ కంపెనీలు సెమీకండక్టర్లు, కంప్యూటింగ్ టెక్నాలజీ తమ వ్యాపారాన్ని పూర్తిగా మార్చగలవని విశ్వసిస్తున్నాయి. అయితే ఈ సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 20% మాత్రమే. అదేవిధంగా 21% భారతీయ యజమానులు క్వాంటం, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ముఖ్యమైనవిగా భావిస్తారు, ఇది ప్రపంచంలోని 12%గానే ఉంది. బిగ్ డేటా, మెషీన్ లెర్నింగ్, సైబర్ నిర్వహణ వంటి ఉద్యోగాలు భారతదేశంలో వేగంగా వృద్ధి చెందుతాయని తెలిపింది. ఇవి భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ట్రెండ్‌లకు సరిపోతాయని చెప్పింది. టాలెంట్ కొరతను ఎదుర్కొనేందుకు భారతీయ కంపెనీలు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నాయని ప్రస్తావించింది.

### భారతదేశంలో నైపుణ్యాలకు డిమాండ్

67% కంపెనీలు కొత్త, విభిన్న టాలెంట్ పూల్స్‌పై దృష్టి సారిస్తున్నాయి. 30% కంపెనీలు డిగ్రీ షరతును తొలగించి నైపుణ్యాలకు ప్రాధాన్యతనిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ గణాంకాలు వరుసగా 47%, 19%గా ఉన్నాయి. నైపుణ్యాల డిమాండ్‌లో భారతదేశం, అమెరికా అగ్రస్థానంలో ఉన్నాయి. కానీ వ్యత్యాసం ఏమిటంటే అమెరికాలో ప్రజలు దాని అధ్యయనంపై ఆసక్తి చూపుతున్నారు. అయితే భారతదేశంలో కార్పొరేట్ కంపెనీలు తమ ఉద్యోగులకు నేర్పించడానికి పెట్టుబడి పెడుతున్నాయి.

### 2030 నాటికి భారతదేశంలో ఏమి మారుతుంది?

2030 నాటికి డిజిటల్ టెక్నాలజీల విస్తరణ, వాతావరణ చర్యలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారతదేశంలో ఉద్యోగాలను పునర్నిర్మించగలవని నివేదిక సూచిస్తుంది. ఇది కాకుండా భారతదేశ యువత జనాభాకు ప్రధాన సహకారం ఉంటుంది. నివేదిక ప్రకారం రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ శ్రామిక శక్తిలో మూడింట రెండు వంతుల మంది భారతదేశం, ఆఫ్రికా వంటి ప్రాంతాల నుంచి ఉంటారు.

### ప్రపంచంలో ఉద్యోగాల పరిస్థితి

నివేదిక ప్రకారం 2030 నాటికి 170 మిలియన్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఇదే సమయంలో 92 మిలియన్ల ఉద్యోగాలు కూడా కోల్పోతారు. అంటే 78 మిలియన్ల కొత్త ఉద్యోగాలు వచ్చే ఛాన్సుంది. కొత్త ఉద్యోగాలలో రైతులు, డెలివరీ డ్రైవర్లు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు వంటి జాబ్స్ ఉంటాయి. అదే సమయంలో కారణంగా క్యాషియర్, అడ్మిన్ అసిస్టెంట్ వంటి జాబ్స్ తగ్గుతాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉన్న 40% నైపుణ్యాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని నివేదిక పేర్కొంది. 63% మంది యజమానులు తమ వ్యాపారాన్ని మార్చడానికి ఇదే అతిపెద్ద అడ్డంకిగా భావిస్తున్నారు. ఈ క్రమంలో కొత్త టెక్నాలజీలు, నైపుణ్యాలను అలవర్చుకోవడానికి సిద్ధంగా ఉన్న వారికే భవిష్యత్‌లో ఉద్యోగాలు ఉంటాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ రేసులో భారత్ చేరడమే కాకుండా అనేక విధాలుగా ముందుందని తెలిపింది.

# పనీర్ టాపు.. టోఫు తోపు!



శాఖాహారులు ఇష్టంగా తినే వాటిలో 'పనీర్' ముందుంటుంది. 'టోఫు' కూడా అచ్చం పనీర్‌లాగే ఉంటుంది. కానీ, చాలామందికి ఈ రెండిటి మధ్య తేడాలు సరిగ్గా తెలియదు. మరి.. మీ ఆహార అవసరాలకు ఏదైతే సరిపోతుంది? బరువు తగ్గాలంటే, మధుమేహం అదుపులో ఉండాలంటే.. దేన్ని తీసుకోవాలి? ఆరోగ్యానికి వీటిలో ఏది మంచిది? తెలుసుకోవాలంటే.. ఇది చదివేయండి. పనీర్.. అచ్చంగా బర్రె, ఆవు పాల నుంచి తయారవుతుంది. ఇందులో క్యాల్షియం, కొవ్వు ఎక్కువగా ఉంటుంది. అదే.. టోఫును సోయా పాలతో తయారు చేస్తారు. దీనిలో తక్కువ కొవ్వు, ఎక్కువ ఫైబర్ లభిస్తుంది. ఈ రెండూ దేనికవే ప్రత్యేకమైనవి. దేని ఆరోగ్య ప్రయోజనాలు, పోషక విలువలు దానికి ఉంటాయి. కాబట్టి, మీ ఆరోగ్య అవసరాలను బట్టి ఎంపిక చేసుకోవడం మంచిది.

**ఐరన్:** పనీర్‌తో పోలిస్తే టోఫులో ఎక్కువ ఐరన్ ఉంటుంది. 100 గ్రాముల టోఫులో 5.4 మిల్లీ గ్రాముల ఐరన్ లభిస్తుంది. పనీర్‌లో 0.1 మిల్లీ గ్రాములు మాత్రమే ఉంటుంది. కాబట్టి, రక్తహీనతతో బాధపడేవారికి టోఫు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ప్రొటీన్లు:** 100 గ్రాముల పనీర్‌లో 18.3 గ్రాముల ప్రొటీన్ ఉన్నట్లు తేలింది. అదే టోఫులో.. 6.9 గ్రాములు మాత్రమే ఉంటుంది. కాబట్టి, జిమ్‌కు వెళ్లేవారు, బరువు పెరగాలని అనుకునేవాళ్లు పనీర్‌ను ఎంపిక చేసుకోవాలి. పనీర్.. కండరాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

**కొవ్వు:** పనీర్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల పనీర్‌లో 20.8 గ్రాముల కొవ్వు లభిస్తుంది. మరోవైపు.. టోఫులో 2.7 గ్రాముల కొవ్వు మాత్రమే ఉంటుంది. కాబట్టి, బరువు తగ్గాలంటే.. టోఫును ఆహారంలో భాగం చేసుకోవాలి. అధిక బరువుతో బాధపడేవాళ్లు.. పనీర్‌ను పక్కన పెట్టేయాలి.

**క్యాల్షియం:** పనీర్‌లోనే క్యాల్షియం ఎక్కువగా లభిస్తుంది. 100 గ్రాముల పనీర్ తీసుకుంటే.. శరీరానికి 208 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందుతుంది. అదే టోఫులో 130 మిల్లీ గ్రాములు మాత్రమే ఉంటుంది! కాబట్టి, దంతాలు, ఎముకల ఆరోగ్యం కోసం పనీర్‌ను తీసుకోవడం బెటర్.

**కార్బోహైడ్రేట్స్:** పాలతో తయారైనప్పటికీ.. పనీర్‌లో కార్బోహైడ్రేట్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. 100 గ్రాముల పనీర్‌లో దాదాపు 1.2 గ్రాముల కార్బోహైడ్రేట్స్ లభిస్తాయి. అదే.. టోఫులో 2.4 గ్రాములు, అంటే పనీర్ కంటే రెట్టింపు కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు పనీర్ మంచి ఎంపిక.

**కేలరీలు:** 100 గ్రాముల పనీర్‌తో 265 కేలరీలు అందుతాయి. టోఫులో 62 కేలరీలు మాత్రమే లభిస్తాయి. బరువు తగ్గాలని అనుకుంటే.. టోఫును తీసుకోవాలి.

**ఫైబర్:** జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఫైబర్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది టోఫులో అధికంగా లభిస్తుంది. అదే సమయంలో కొందరిలో పాల ఉత్పత్తులు పడవు. అలాంటివారికి పనీర్ త్వరగా జీర్ణమవ్వదు. దీన్ని తీసుకుంటే.. కడుపు ఉబ్బరం, అజీర్ణం, గ్యాస్ లాంటి సమస్యలూ వస్తాయి. కాబట్టి, ఇలాంటి వాళ్లు టోఫును ఎంచుకోవడం మంచిది.

# పాలు, పెరుగు, తేనెతో ఈ ఆహారపదార్థాలను కలిపి తిన్నారో అనారోగ్యానికి వెల్కం బోర్డ్ పెట్టేసినట్లే..



మనం ఏది తిన్నా అది మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. చాలా ఆహారాలు ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ.. కొన్ని ఆహారాలు తప్పుగా తీసుకుంటే ప్రయోజనానికి బదులుగా ఆరోగ్యానికి హానికరంగా మారతాయి. ఈ రోజు ఆయుర్వేదం ప్రకారం పొరపాటున కూడా ఏ ఆహారాలను కలిపి తీసుకోకూడదో ఈ రోజు తెలుసుకుందాం.. గత కొంత కాలంగా ఫిట్‌నెస్, ఆరోగ్యం గురించి అవగాహన పెరుగుతోంది. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం వైపు మొగ్గు చూపుతున్నారు. ఆహారం, ఆరోగ్యానికి మధ్య దగ్గరి సంబంధం ఉన్నందున ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం వెనుక అవసరాన్ని గుర్తిస్తున్నారు. అయితే తెలిసీ, తెలియక చాలా మంది జంక్ ఫుడ్ తింటున్నారు. దీంతో ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ నేపథ్యంలో యోగా గురువు బాబా రామ్‌దేవ్ ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఆయుర్వేదం విశిష్టతని తెలియజెస్తూ అవగాన కలిగిస్తున్నారు. పతంజలి సహ వ్యవస్థాపకుడు ఆచార్య బాలకృష్ణ ఆయుర్వేదం గురించి అవగాహన కల్పించడానికి అనేక పుస్తకాలు రాశారు. అలాంటి ఒక పుస్తకం "ది సైన్స్ ఆఫ్ ఆయుర్వేదం". ఈ పుస్తకం ఏ ఆహార కలయికలు మీ ఆరోగ్యానికి హానికరం అని వివరిస్తుంది. వీటిని కలిపి తినడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపడమే కాదు విష పదార్థాలు కూడా పెరుగుతాయి. అందువల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, శరీరాన్ని హాని నుంచి రక్షించుకోవడానికి ఏ ఆహారాలను కలిపి తినకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఈ చెడు ఆహార కలయికల గురించి ఈ రోజు వివరంగా అన్వేషిద్దాం.

### తప్పుడు ఆహార కలయికల వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలు

" ఆయుర్వేద శాస్త్రం " అనే పుస్తకం మనం తినే ఆహారం మన ఆరోగ్యాన్ని ఎలా ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుందో వివరిస్తుంది. కొన్ని ఆహారాలు ప్రయోజనకరం.. అయితే అవి మరికొన్ని ఆహారాలతో కలిస్తే ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఒకదానికొకటి సరిగ్గా సరిపోని ఆహారాలు తినడం వల్ల శరీరంలో విషపూరిత పదార్థాలు పేరుకుపోతాయి. వీటిని వదిలించుకోవడం కష్టమవుతుంది. ఇది జీర్ణక్రియను బలహీనపరుస్తుంది. శరీరంలోని మూలకాలను (లోహాలు) అసమతుల్యత చేస్తుంది. వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది. తప్పుడు ఆహారం తినడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలకు దారితీస్తుంది. అంతే కాదు తప్పుడు సమయంలో, తప్పుడు వాతావరణంలో తప్పుడు ఆహారం తినడం, చాలా చల్లగా లేదా చాలా వేడిగా ఉన్న ఆహారం తినడం కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.

### ఈ ఆహార కలయికలు ఆరోగ్యానికి మంచిది కాదు.

పాలతో ఈ ఆహారాలను తీసుకోవద్దు: ఎముకలను బలోపేతం చేయడానికి పాలు చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. అయితే పాలతో కలిపి తినకూడని కొన్ని ఆహారాలు ఉన్నాయి. ఉదాహరణకు పెరుగును పాలతో కలిపి తినకూడదు. ముల్లంగి, ముల్లంగి ఆకులు, పచ్చి సలాడ్, నగ్గెట్స్, చింతపండు, పుచ్చకాయ, కొబ్బరి, జిలేబీ, నువ్వుల లడ్డు, శనగలు, పప్పులు, సిట్రస్ పండ్లు మొదలైన ఆహారాలను కూడా పాలతో కలిపి తినకూడదు.

**పెరుగుతో వీటిని తినవద్దు:** పెరుగు చల్లదనాన్ని కలిగిస్తుంది. కనుక పెరుగుతో వేడి ఆహారాన్ని తినకపోవడం మంచిది. జున్ను (పనీర్), కీర దోసకాయలను పెరుగుతో తినకూడదు.

**బియ్యంతో వీటిని నివారించండి:** ఆయుర్వేదం ప్రకారం బియ్యంతో వెనిగర్ వాడకూడదు. బియ్యం , వెనిగర్ కలయిక జీర్ణ సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఇది ఉబ్బరం, గ్యాస్ట్రిటిస్‌కు దారితీస్తుంది.

**తేనెతో తినకూడని ఆహారాలు:** వేడి నీరు, వేడి పాలు, నూనె, నెయ్యి,ల్ల మిరియాలు వంటి కొన్ని వస్తువులతో తేనె తీసుకోవడం కూడా నిషేధించబడింది. బరువు తగ్గడానికి చాలా మంది వేడి నీటితో తేనె కలిపి తాగుతారు. అయితే ఆయుర్వేదం ప్రకారం తేనెను నేరుగా వేడి నీటితో తినకూడదు. అలా చేయడం వల్ల తేనెలోని పోషకాలు నాశనం అవుతాయి.

**అరటిపండ్లతో మజ్జిగ**: అరటిపండ్లతో మజ్జిగ తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయని ఆయుర్వేదం సూచిస్తుంది. అరటిపండ్లతో మజ్జిగ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ బలహీనపడుతుంది. శరీరంలో విషం చేరుకుంటుంది. అరటిపండ్లు , మజ్జిగ రెండూ చల్లదనాన్ని కలిగి ఉంటాయి. ఇది జలుబు, దగ్గుకు దారితీస్తుంది.

# ఈ పండ్లు మీకు ఎక్కడ కనిపించినా సరే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.. ఎందుకంటే..?



మార్కెట్‌లో మనకు అనేక రకాల పండ్లు లభిస్తుంటాయి. సీజనల్ పండ్లతోపాటు రెగ్యులర్‌గా లభించే పండ్లను చాలా మంది తింటుంటారు. అయితే కొన్ని రకాల పండ్లు చూసేందుకు విచిత్రంగా ఉంటాయి. అలాంటి పండ్లను తినేందుకు చాలా మంది వెనుకడుగు వేస్తుంటారు. కానీ అవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అలాంటి పండ్లు కూడా మనకు చాలానే అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో లసోడా అనే పండ్లు కూడా ఒకటి. వీటినే గుండా, డేలా, ఇండియన్ చెర్రీ అనే పేర్లతో పిలుస్తారు. ఈ పండ్లు మన దేశంలోపాటు ఆసియాలోని పలు ప్రాంతాల్లో పండుతాయి. పలు సంప్రదాయ వైద్య విధానాల్లోనూ ఈ పండును ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. లసోడా పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### జీర్ణ వ్యవస్థకు..

లసోడా పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. అజీర్తి నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఈ పండ్లను తింటుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. విరేచనాలు అయిన వారు ఈ పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ అనే జీర్ణ సమస్య సైతం తగ్గిపోతుంది. లసోడా పండ్లను తింటే దగ్గు, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దీని వల్ల శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. శ్వాస సరిగ్గా లభిస్తుంది. ఈ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ పండ్లలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు సైతం ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

లసోడా పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఈ పండ్లలో విటమిన్లు ఎ, సి అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. రోగ నిరోధక వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. ఈ పండ్లను తింటే క్యాల్షియం, ఫాస్ఫరస్, పొటాషియం అధికంగా లభిస్తాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పడేలా చేస్తాయి. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉండేలా చూస్తాయి. డీహైడ్రేషన్ బారి నుంచి తప్పించుకోవచ్చు. ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లతోపాటు ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### షుగర్ ఉన్నవారికి..

డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. లసోడా వల్ల శరీరంలో షుగర్ లెవల్స్ గణనీయంగా తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే మేలు జరుగుతుంది. ఇక ఈ పండ్లు దోరగా గ్రీన్ కలర్‌లో, పండినవి పసుపు, గోధుమ రంగులోనూ దర్శనమిస్తాయి. ఈ పండ్లకు చెందిన తొక్క దళసరిగా ఉంటుంది. పండు రుచి కాస్త పులుపుగా ఉంటుంది. కనుక దీన్ని వంటల్లోనూ ఉపయోగిస్తారు. బాగా పండిన లసోడా పండ్లు తియ్యగా ఉంటాయి. వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. పచ్చి లసోడా కాయలను అయితే కూర చేసుకుని తినవచ్చు. పండ్లను నేరుగా తినవచ్చు. పచ్చి లసోడాలతో కొందరు ఊరగాయలను కూడా పెట్టుకుంటారు. ఈ పండ్లను కొందరు కూరగాయగా కూడా ఉపయోగిస్తారు. ఇలా లసోడా పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# నీళ్ల వరద కాదు, కమీషన్ల దురద!



యావత్ ప్రపంచమే మెచ్చిన బృహత్తర కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వింతగా వ్యవహరిస్తున్నారు. పూటకో మాట మాట్లాడుతూ నవ్వుల పాలవుతున్నారు. మొన్నటివరకు అభాంబాలు వేస్తూ, ఆరోపణలు చేసిన కాళేశ్వరం నీళ్లనే వాడుకోవాల్సి రావడంతో ఆయన కొత్త అబద్ధాలకు తెరలేపారు. హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపులో భాగంగా మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి నీళ్లు తెస్తామని చెప్తూనే, ఆ నీళ్లు కాళేశ్వరం జలాలు కావని నాలుక మడతేస్తుండటం హాస్యాస్పదం.

హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపు ప్రాజెక్టు శంకుస్థాపన సందర్భంగా గండిపేట వద్ద నిర్వహించిన సభలో సీఎం రేవంత్ మరోమారు తన నోటికి అబద్ధాల పనిచెప్పారు. కాళేశ్వరం ఎప్పుడో కూలిపోయిందని, ఎల్లంపల్లి నుంచి గోదావరి నీళ్లను తెస్తున్నామని కొత్త రాగం ఆలపించారు. ఓ వైపు కాళే శ్వరంపై నిందలు వేస్తూనే, మరోవైపు కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మల్లన్నసాగర్‌ను వాడుకోవడం కాంగ్రెస్ సర్కార్ కపటనీతికి నిదర్శనం. ఎల్లంపల్లిని కాంగ్రెస్సే నిర్మించి ఉంటే, తెలంగాణ రాకముందు రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలకు అప్పుడే నీళ్లెందుకివ్వలేదు? హైదరాబాద్‌కు గోదావరి జలాలను ఎందుకు తరలించలేదు? తెలంగాణ వచ్చాక ఎల్లంపల్లిపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తిచేసింది కేసీఆర్ ప్రభుత్వం. శంకుస్థాపన జరిగిన 12 ఏండ్లకు, తెలంగాణ వచ్చిన రెండేండ్ల తర్వాత 2016, నవంబర్‌లో అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్‌రావు వేములవాడ మండలంలోని ఫాజిల్‌నగర్ నుంచి చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ మైనర్ ఇరిగేషన్‌కు గోదావరి జలాలను విడుదల చేశారు. ఇక మల్లన్నసాగర్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నించిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు దాన్ని కూడా కాంగ్రెస్ సర్కారు నిర్మించిందని చెప్పడం వింతల్లో కెల్లా వింత. మల్లన్నసాగర్‌ను నిర్మిస్తే భూకంపాలు వస్తాయని రైతులను భయపెట్టిన చరిత్రను మర్చిపోతే ఎట్లా రేవంత్‌రెడ్డీ? ప్రాణహితలో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన మల్లన్నసాగర్ కెపాసిటీ 1.15 టీఎంసీలే. కానీ, కేసీఆర్ కట్టిన మల్లన్నసాగర్ కెపాసిటీ 50 టీఎంసీలు. కాంగ్రెస్ నాయకులు మాటిమాటికీ చెప్పే ప్రాణహిత-చేవెళ్ల మొత్తం కెపాసిటీ 16 టీఎంసీలే.ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్‌కు నీళ్లను చేరవేసేందుకు పెద్ద తతంగమే నడిచింది. కాళేశ్వరం ప్రాజెక్టు రెండో దశలో భాగంగా ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలను మధ్య మానేరుకు తరలించారు. రెండో దశ లో మొత్తం మూడు ప్యాకేజీలున్నాయి. మొదట ఎల్లంపల్లి నుంచి మేడారం రిజర్వాయర్‌లోకి, అక్కడినుంచి శ్రీరాంసాగర్ వరద కాలువకు, ఆ తర్వాత మధ్యమానేరుకు నీళ్లు చేరుతాయి. మూడో దశలో భాగంగా మధ్యమానేరు నుంచి మల్లన్నసాగర్‌కు నీటిని తరలిస్తారు. మొదట మధ్యమానేరు నుంచి అనంతగిరి రిజర్వాయర్‌కు, అక్కడినుంచి శ్రీరంగనాయకసాగర్‌కు, అక్కడినుంచి మల్లన్నసాగర్‌కు గోదావరి జలాలు వచ్చి పడుతాయి. కేసీఆర్ నిర్మించిన మేడారం, అనంతగిరి, శ్రీరంగనాయకసాగర్, మల్లన్నసాగర్ రిజర్వాయర్లు, అప్రోచ్ కెనాల్స్, టన్నెళ్లు.. లేకుండా ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలను మళ్లించగలరా?

హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపును గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రతిపాదించింది. అయితే, కొండపోచమ్మసాగర్ నుంచి వెయ్యి కోట్లతో కేసీఆర్ సర్కార్ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దానినే రేవంత్ ప్రభుత్వం మల్లన్నసాగర్‌కు మార్చి, ప్రాజెక్టు వ్యయాన్ని 7,300 కోట్లకు పెంచి, నీళ్లకు బదులు కమీషన్ల వరద పారించాలని చూస్తున్నది. గండిపేట నుంచి మల్లన్నసాగర్ సుమారు 118 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి 557 మీటర్ల ఎత్తున ఉంటుంది. అదే కొండపోచమ్మసాగర్ గండిపేటకు 70 కిలోమీటర్ల దూరంలో, 618 మీటర్లపైన ఉంటుంది. 540 మీటర్ల ఎత్తున ఉండే గండిపేటకు 618 మీటర్ల ఎత్తున ఉండే కొండపోచమ్మ సాగర్ నుంచి గ్రావిటీ ద్వారా తక్కువ ఖర్చుతో నీళ్లను తీసుకురావచ్చు. ఎక్కువ నిల్వ సామర్థ్యం ఉన్న మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మకు కాళేశ్వరంలో భాగంగా నీళ్లు తరలించే మార్గం అందుబాటులో ఉండనే ఉన్నది. కానీ, అలాచేస్తే కమీషన్లు రావు కదా? ఫలాలిచ్చే చెట్టుకే రాళ్ల దెబ్బలు అన్నట్టు.. ఇట్లా కాళేశ్వరం ప్రయోజనాలను వాడుకుంటూ దాని మీదనే నిందలు వేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజలు, మేధావులు, బుద్ధిజీవులు, ముఖ్యంగా అన్నదాతలు ఇకనైనా కాంగ్రెస్ నైజాన్ని గ్రహించాలి. కాళేశ్వరంతో పాటు తెలంగాణను కాపాడుకోవాలి. అప్పుడే తెలంగాణతోపాటు మనమూ మనగలుగుతాం.

# వామ్మో.. ఏంట్రా ఇది.. సిగరెట్ల కంటే బీడీ తాగడం ప్రమాదకరమా..? అసలు నిజం ఇదే

పొగాకును అనేక రూపాల్లో వినియోగిస్తారు.. వాటిలో బీడీలు - సిగరెట్లు సర్వసాధారణం. బీడీలు సిగరెట్ల కంటే తక్కువ హానికరం అని చాలా మంది నమ్ముతారు. అయితే, ఈ నమ్మకం చాలా ప్రమాదకరమైనది. రెండూ శరీరానికి హానికరం. క్యాన్సర్, గుండె జబ్బులు, స్ట్రోక్ - ఊపిరితిత్తుల సమస్యలు వంటి వ్యాధులు బీడీలు, సిగరెట్లు రెండింటి వల్ల సంభవిస్తాయి. బీడీలు, సిగరెట్లు రెండూ ఆరోగ్యానికి హానికరం.. కానీ బీడీల కంటే.. సిగరెట్లు తాగడం మంచిది.. సిగరెట్లు కంటే బీడీలు తక్కువ ప్రమాదకరమని.. భావించడం తప్పు.. రెండు హానికరమైనవేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. బీడీలు తాగడం కొన్నిసార్లు సిగరెట్ల కంటే ఎక్కువ హానికరం అని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. బీడీలు సిగరెట్లకు సురక్షితమైన ప్రత్యామ్నాయం అని మీరు అనుకుంటే.. అది పూర్తి అపోహ మాత్రమే.. పొగాకును అనేక రూపాల్లో వినియోగిస్తారు.. వాటిలో బీడీలు సిగరెట్లు సర్వసాధారణం. బీడీలు సిగరెట్ల కంటే తక్కువ హానికరం అని చాలా మంది నమ్ముతారు. అయితే, ఈ నమ్మకం చాలా ప్రమాదకరమైనది. రెండూ శరీరానికి హానికరం. క్యాన్సర్, గుండె జబ్బులు, స్ట్రోక్ %-% ఊపిరితిత్తుల సమస్యలు వంటి వ్యాధులు బీడీలు, సిగరెట్లు రెండింటి వల్ల సంభవిస్తాయి. ఒకటి క్యాన్సర్‌కు కారణమవుతుందని, మరొకటి కాదని నమ్మకం తప్పు.. ఇలా భావిస్తే అది ముర?త్వమే అవుతుంది.. గ్రామీణ ప్రాంతాలలో, తక్కువ ఆదాయ వర్గాలలో, బీడీలు సిగరెట్ల కంటే తక్కువ హానికరం అని ప్రజలు నమ్ముతారు. ఎందుకంటే వాటిలో పొగాకు, టెండు ఆకులు మాత్రమే ఉంటాయి. అయితే, బీడీలు కూడా అంతే హానికరం మాత్రమే కాదు.. చాలా సందర్భాలలో, అవి సిగరెట్ల కంటే కూడా ప్రమాదకరమైనవి అని పరిశోధనలు చెబుతున్నాయి. బీడీలలో ఫిల్టర్ లేకపోవడం దీనికి ప్రధాన కారణం.. ఇది పొగను ఫిల్టర్ చేయకుండా నిరోధిస్తుంది. ఇంకా, బీడీ పొగ సిగరెట్ల కంటే విషపూరితమైనది. ఎందుకంటే, పొగాకుతో పాటు, బీడీలలో పొగలోకి విడుదలయ్యే అనేక హానికరమైన పదార్థాలు ఉంటాయి. ఈ పొగలో ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్‌కు కారణమయ్యే క్యాన్సర్ కారక పదార్థాలు ఉంటాయి.




### బీడీ  సిగరెట్ మధ్య తేడా

సిగరెట్లలో పొగాకుతో పాటు వివిధ రసాయనాలు, ఫిల్టర్లు ఉంటాయి, అయితే బీడీలలో టెండు ఆకులలో చుట్టబడిన పొగాకు ఉంటుంది. సిగరెట్లలో ఫిల్టర్లు ఉంటాయి, కానీ బీడీలలో ఉండవు. బీడీలోని టెండు ఆకు కాలినప్పుడు, పొగ మందంగా మారుతుంది. అందుకే ధూమపానం చేసే వ్యక్తి ఎక్కువ పొగను పీల్చుకుంటాడు.. ఇది మరింత ప్రమాదకరం..

### పరిశోధన ఏం చెబుతోంది?

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం.. బీడీ తాగేవారికి సిగరెట్ తాగేవారి కంటే ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. బీడీ తాగడం వల్ల దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ ఉబ్బసం వంటి వ్యాధులు వస్తాయి. బీడీ తాగడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. బీడీ తాగేవారికి నోరు, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బీడీ తాగేవారికి నికోటిన్ టాక్సిన్స్ కూడా ఎక్కువ స్థాయిలో ఉంటాయి.

### బీడీలలో సిగరెట్ల కంటే ఎక్కువ నికోటిన్ ఉంటుంది..

మేదాంత హాస్పిటల్‌లోని పల్మనాలజీ విభాగానికి చెందిన డాక్టర్ భగవాన్ మంత్రి మాట్లాడుతూ.. బీడీసిగరెట్.. రెండూ ఆరోగ్యానికి హానికరం అని వివరిస్తున్నారు. కానీ బీడీలు తాగడం వల్ల శరీరంలోకి ఎక్కువ నికోటిన్, మోనాక్సైడ్ విడుదలవుతాయి. ఎందుకంటే బీడీ పొగ మందంగా ఉంటుంది. బీడీలు తాగడానికి కూడా ఎక్కువ శక్తి అవసరం.. ఇది ఊపిరితిత్తులపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది, దీనివల్ల పొగ రక్తప్రవాహంలోకి చేరుతుంది.

### సమాజం  కుటుంబంపై ప్రభావం

బీడీలు తాగడం వల్ల కలిగే హాని కేవలం ధూమపానం చేసేవారికి మాత్రమే పరిమితం కాదు.. ఆ పొగ దగ్గర్లో ఉన్నవారికి కూడా పాసివ్ స్మోకింగ్ ప్రమాదం కలిగిస్తుంది. ఈ పొగ ముఖ్యంగా పిల్లలు, మహిళలకు ప్రమాదకరం.. ఇంకా ఉబ్బసం, అలెర్జీలు ఊపిరితిత్తుల వ్యాధులకు కారణమవుతుంది. కావున.. ధూమపానానికి దూరంగా ఉండండి.. మీ ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు.. ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేయకుండా చూడండి..

## మీరు ఫాస్టాగ్ వాడుతున్నారా

## ఫిబ్రవరి 1 నుంచి కీలక మార్పులు




కొత్త నియమాలు ఫాస్ట్‌ట్యాగ్‌లను కొనుగోలు చేయడం, ఉపయోగించడం ప్రక్రియను గతంలో కంటే వేగంగా, సులభతరం చేస్తాయి. ఇప్పుడు ట్యాగ్‌ను అందుకున్న వెంటనే ఉపయోగించవచ్చు. పదే పదే పత్రాలను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు లేదా బ్యాంకు లేదా .. భారతదేశంలో ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థను సరళీకృతం చేయడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) ఒక ప్రధాన నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 1, 2026 నుండి కార్లు, జీపులు, వ్యాన్‌ల కోసం జారీ చేసిన కొత్త ఫాస్ట్‌ట్యాగ్‌లపై నో యువర్ వెహికల్ (ఖ్ఎ) వెరిఫికేషన్ ప్రక్రియ వర్తించదని ప్రభుత్వం ప్రకటించింది. ఫాస్ట్‌ట్యాగ్‌ల జారీ, వాడకంలో జాప్యాలను తగ్గించడం, పదే పదే పత్రాలను అడిగే ఇబ్బంది, వినియోగదారుల ఫిర్యాదులను తగ్గించడం ఈ మార్పు ఉద్దేశ్యం. ఇప్పటివరకు ఫాస్ట్‌ట్యాగ్ జారీ తర్వాత వాహన ధృవీకరణ కోసం అవసరం. ఈ ప్రక్రియలో చెల్లుబాటు అయ్యే పత్రాలు ఉన్నప్పటికీ, చాలాసార్లు డ్రైవర్లు =జని పదే పదే అప్‌లోడ్ చేయడం, ఫోటోలను పంపడం, ట్యాగ్‌ను తిరిగి ధృవీకరించడం జరిగింది. ఈ ఆలస్యం అయిన ఫాస్ట్‌ట్యాగ్ యాక్టివేషన్, వినియోగదారులు అనవసరమైన ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఈ బాధ్యతను పూర్తిగా బ్యాంకులకు బదిలీ చేసింది. ఫాస్ట్ ట్యాగ్ జారీ చేసే ముందు బ్యాంకులు ఇప్పుడు వాహనానికి సంబంధించిన అంతా సమాచారాన్ని ధృవీకరిస్తాయి. వాహన ధృవీకరణ వాహన్ డేటాబేస్ ద్వారా జరుగుతుంది. సమాచారం అందుబాటులో లేకపోతే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (RC) ఆధారంగా ధృవీకరణ పూర్తవుతుంది. ట్యాగ్ సక్రియం అయిన తర్వాత ప్రత్యేక ప్రక్రియ అవసరం లేదని దీని అర్థం. ట్యాగ్ సరైన వాహనంతో అనుబంధించిందని, తప్పుడు లేదా నకిలీ ట్యాగ్‌లు ఉపయోగించబడటం లేదని నిర్ధారించుకోవడానికి ఖీూఋఖ్రొ వ్యవస్థలో నో యువర్ వెహికల్ (ఖ్ఎ) ఒక అదనపు ధృవీకరణ దశ. అయితే ఆచరణలో ఈ ప్రక్రియ తరచుగా ఆలస్యం, సాంకేతిక లోపాలకు కారణమవుతుంది. దీని వలన చీనా× దానిని తొలగించాలని నిర్ణయించుకుంది.కొత్త నిబంధనలలో ఏమి మారిం ఫిబ్రవరి 1, 2026 తర్వాత కొత్త కారు ఖీూఋఖ్రం పై ఖ్ఎ తప్పనిసరి కాదు. ట్యాగ్ జారీకి ముందే అవసరమైన అన్ని తనిఖీలు పూర్తవుతాయి. గతంలో జారీ చేసిన ఖీూఋఖ్ర హోల్డర్లు ఇకపై సాధారణ ఖ్ఎ తనిఖీలు చేయించుకోవాల్సిన అవసరం లేదు. ట్యాగ్?లు తప్పుడు వాహనానికి లింక్ చేయడం, దుర్వినియోగం, వదులుగా ఉన్న ట్యాగ్?లు లేదా తప్పుగా జారీ చేసిన ఖీూఋఖ్రం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు తలెత్తిన సందర్భాలలో మాత్రమే తిరిగి తనిఖీలు నిర్వహిస్తాయి.సాధారణ డ్రైవర్లకు దీని ప్రయోజనం ఏమిటి కొత్త నియమాలు ఫాస్ట్‌ట్యాగ్ లను కొనుగోలు చేయడం, ఉపయోగించడం ప్రక్రియను గతంలో కంటే వేగంగా, సులభతరం చేస్తాయి. ఇప్పుడు ట్యాగ్ ను అందుకున్న వెంటనే ఉపయోగించవచ్చు. పదే పదే పత్రాలను అప్ లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు లేదా బ్యాంకు లేదా కస్టమర్ కేర్ ను సందర్శించాల్సిన అవసరం ఉండదు. అనవసరమైన ఇబ్బందులను తొలగిస్తూ ఫిర్యాదు ఆధారిత కేసులలో మాత్రమే అదనపు ధృవీకరణ జరుగుతుందిల

## ఇక ఏటీఎంలలో 10,20,50 రూపాయల నోట్లు..

### అక్కడ ట్రయల్ ప్రారంభం



ప్రజలు తమ పెద్ద నోట్లను చిన్న నోట్లతో సులభంగా మార్చుకునేలా యంత్రాలను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ఖ్రు× పెరుగుతున్న యుగంలో కూడా చిన్న దుకాణదారులు, ప్రయాణికులు, వీధి వ్యాపారులు, రోజువారీ కూలీ కార్మికులు సహా చాలా మంది.. నేడు యూపీఐ వాడకం వేగంగా పెరుగుతున్నప్పటికీ, మార్పు సమస్య ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం చిన్న కరెన్సీ నోట్ల లభ్యతను పెంచడానికి సన్నాహాలు చేస్తోంది. తరచుగా మనం టీ కోసం బయటకు వెళ్ళినప్పుడు, ఆటో లేదా బస్సు ఛార్జీలకు చెల్లించినప్పుడు లేదా స్థానిక మార్కెట్లో షాపింగ్ చేసినప్పుడు, చిల్లర లేకపోవడం వల్ల మనం నిరాశ చెందుతాము. అయితే ప్రభుత్వ కొత్త ప్రణాళిక అనేక సమస్యలను తగ్గిస్తుంది. మీరు నుండి చిన్న నోట్లను కూడా ఉపసంహరించుకోగలుగుతారు.

**చిన్న నోట్లు అందుబాటులో..**

రోజువారీ నగదు లావాదేవీలపై ఆధారపడిన రూ.10, రూ.20, రూ.50 నోట్లు అవసరమయ్యే ప్రజలకు చిన్న కరెన్సీ నోట్లను సులభంగా పొందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించింది. ముంబైలో అలాంటి ఒక పైలట్ ప్రాజెక్టును నిర్వహిస్తున్నారు. అక్కడ చిన్న కరెన్సీ నోట్ల లభ్యతను పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆసుపత్రులు, బస్ డిపోలు, రైల్వే స్టేషన్లు, స్థానిక మార్కెట్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, కార్యాలయాలు వంటి ప్రజలకు అత్యంత నగదు అవసరమయ్యే రద్దీ ఉన్న ప్రాంతాలలో ఈ కొత్త ూవీ యంత్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కొత్త ూవీ యంత్రాలు రూ.100, రూ.500 నోట్లను, అలాగే చిన్న రూ.10, రూ.20, రూ.50 నోట్లను అందిస్తాయి.

**పెద్ద నోట్లను చిన్న నోట్లతో మార్చుకునే సౌకర్యం:**

ప్రజలు తమ పెద్ద నోట్లను చిన్న నోట్లతో సులభంగా మార్చుకునేలా యంత్రాలను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. ఈ పెరుగుతున్న యుగంలో కూడా చిన్న దుకాణదారులు, ప్రయాణికులు, వీధి వ్యాపారులు, రోజువారీ కూలీ కార్మికులు సహా చాలా మంది ఇప్పటికీ రోజువారీ లావాదేవీల కోసం నగదును ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం చిన్న కరెన్సీ నోట్ల కోసం ూవీ యంత్రాలను ముంబైలో ప్రయోగాత్మకంగా ఉపయోగిస్తున్నారు. విజయవంతమై ఆమోదం పొందితే, అవి దేశవ్యాప్తంగా అమలు చేయనున్నారు.

## మార్కెట్లకు ఈయూ జోష్



తీవ్ర ఒడిదుడుకుల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. భారత్-యూరోపియన్?యూనియన్ మధ్య ఎన్నో ఏండ్ల నుంచి పెండింగ్ లో ఉంటూ వస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరిన నేపథ్యంలో మంగళవారం మదుపరులు పెట్టుబడులకు ఆసక్తి కనబర్చారు. ముంబై, జనవరి 27: తీవ్ర ఒడిదుడుకుల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య ఎన్నో ఏండ్ల నుంచి పెండింగ్ లో ఉంటూ వస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరిన నేపథ్యంలో మంగళవారం మదుపరులు పెట్టుబడులకు ఆసక్తి కనబర్చారు. నిజానికి ఉదయం ఆరంభంలో అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకే పెద్దపీట వేశారు.

## అజిత్ పవార్ ఆస్తుల విలువ ఎంతో తెలుసా రూ.21 కోట్ల అప్పు



మహారాష్ట్రలోని అత్యంత ధనవంతులైన నాయకులలో ఒకరైన ఎన్?సిపి నాయకుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం మహారాష్ట్రలోని బారామతిలో ల్యాండ్ అవుతుండగా విమానం కూలిపోయింది. దివంగత అజిత్ పవార్ అత్యధిక సార్లు మహారాష్ట్ర డిప్యూటీ సిఎంగా.. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఇక లేరు. బుధవారం నాడు జరిగిన విమాన ప్రమాదంలో ఆయన మరణించారు. ఆయనకు 66 ఏళ్లు. ఆయన విమానం మహారాష్ట్రలోని బారామతి సమీపంలో కూలిపోయింది. ఆరుసార్లు ఉప ముఖ్యమంత్రిగా ఎన్నికైన అజిత్ పవార్.. మహారాష్ట్రలోని అత్యంత ధనిక రాజకీయ నాయకులలో ఒకరి. ఆయన నికర విలువ ప్రకారం.. ఆయనకు రూ.124 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి.మహారాష్ట్రలోని అత్యంత ధనవంతులైన నాయకులలో ఒకరైన ఎన్?సిపి నాయకుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం మహారాష్ట్రలోని బారామతిలో ల్యాండ్ అవుతుండగా విమానం కూలిపోయింది. దివంగత అజిత్ పవార్ అత్యధిక సార్లు మహారాష్ట్ర డిప్యూటీ సిఎంగా పనిచేసిన రికార్డును కలిగి ఉన్నారు. 2024 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన ఎన్నికల సంఘం ముందు అఫిడవిట్?లో తన ఆస్తులను వెల్లడించారు. ఎన్నికల అఫిడవిట్ ను ఉటంకిస్తూ ఇచ్చిన సమాచారం ప్రకారం.. 12వ తరగతి వరకు చదువుకున్న అజిత్ పవార్ నికర ఆస్తుల విలువ దాదాపు రూ.124 కోట్లు. అయితే ఆయన అప్పులు రూ.21.39 కోట్లుగా ప్రకటించారు.

**బ్యాంకు డిపాజిట్ల నుండి పోస్టల్ సేవింగ్స్ వరకు..**

ఎన్నికల కమిషన్ కు సమర్పించిన అఫిడవిట్‌లో పంచుకున్న సమాచారాన్ని పరిశీలిస్తే, అతని కుటుంబం వద్ద మొత్తం రూ. 14.12 లక్షల నగదు ఉండగా, వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 6.81 కోట్లకు పైగా డిపాజిట్లు ఉన్నాయి. అజిత్ పవార్ బ్యాంకు డిపాజిట్లు మాత్రమే దాదాపు రూ. 3 కోట్లు. అతని భార్య సునేత్రా పవార్ ఖాతాల్లో కూడా ఇలాంటి మొత్తం ఉంది. దీనితో పాటు అతను చీూ, పోస్టల్ సేవింగ్స్ ఖాతాలలో రూ. 1.52 కోట్లు జమ చేశాడు. ప్రత్యేకత ఏమిటంటే అతని పేరు మీద లేదా అతని కుటుంబ సభ్యుల పేరు మీద లేదా ఇతర బీమా పాలసీలు లేవు.

## రూ.79తో JioHotstar

## నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్.. ప్రయోజనాలు ఇవే




జియో హాట్‌స్టార్ మొబైల్ ప్లాన్ తమ మొబైల్ పరికరాల్లో ప్రత్యేకంగా కంటెంట్‌ను చూడటానికి ఇష్టపడే వినియోగదారుల కోసం. దీని ధర నెలకు రూ.79. ఇది ప్లాట్‌ఫామ్ అత్యంత సరసమైన ఎంపికగా నిలిచింది. ఈ ప్లాన్ ఒకేసారి ఒక మొబైల్ పరికరంలో మాత్రమే స్ట్రీమింగ్‌ను అనుమతిస్తుంది. వీడియో నాణ్యత జియో హాట్‌స్టార్ కొత్త వినియోగదారుల కోసం దాని సబ్‌స్క్రిప్షన్ నిర్మాణంలో ఒక పెద్ద మార్పు చేసింది. ఇప్పుడు మొబైల్, సూపర్, ప్రీమియం అనే మూడు విభాగాలలో నెలవారీ ప్లాన్‌లను అందిస్తోంది. ప్లాట్?ఫామ్‌ను మరింత సరసమైనదిగా చేయడానికి, వినియోగదారుల మారుతున్న వీక్షణ అలవాట్లను సర్దుబాటు చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ముఖ్యంగా స్మార్ట్ టీవీలు, పెద్ద స్క్రీన్‌లలో పెరుగుతున్న వీక్షకుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని జియో హాట్‌స్టార్ ఇప్పుడు నెలవారీ ప్లాన్‌ను ఎంచుకునే ఎంపికను ప్రవేశపెట్టింది. కొత్త నెలవారీ ప్లాన్?లు జనవరి 28 నుండి అమలులోకి వస్తాయి. ఇప్పటికే ఉన్న త్రైమాసిక, వార్షిక ప్లాన్ లతో పాటు అందుబాటులో ఉంటాయి.

**జియో హాట్‌స్టార్ మొబైల్ ప్లాన్‌లు**

జియో హాట్‌స్టార్ మొబైల్ ప్లాన్ తమ మొబైల్ పరికరాల్లో ప్రత్యేకంగా కంటెంట్‌ను చూడటానికి ఇష్టపడే వినియోగదారుల కోసం. దీని ధర నెలకు రూ.79. ఇది ప్లాట్?ఫామ్ అత్యంత సరసమైన ఎంపికగా నిలిచింది. ఈ ప్లాన్ ఒకేసారి ఒక మొబైల్ పరికరంలో మాత్రమే స్ట్రీమింగ్‌ను అనుమతిస్తుంది. వీడియో నాణ్యత 720జూ ఎణ కి పరిమితం చేసింది. అయితే ఇందులో హాలీవుడ్ కంటెంట్ ఉండదు. వినియోగదారులు హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లను చూడటానికి ఇష్టపడితే వారు నెలకు రూ.49 కు ప్రత్యేక యాడ్-ఆన్?ను కొనుగోలు చేయాలి. ఈ ప్లాన్ పూర్తిగా ప్రకటనలకు మద్దతు ఇస్తుంది. త్రైమాసిక మొబైల్ ప్లాన్ రూ.149కు, వార్షిక ప్లాన్ రూ.499 కు అందుబాటులో ఉంది.

జియో హాట్ స్టార్ సూపర్ ప్లాన్ తమ మొబైల్‌తో పాటు ల్యాప్‌టాప్, టాబ్లెట్ లేదా స్మార్ట్ టీవీలో కంటెంట్‌ను చూడాలనుకునే వారి కోసం రూపొందించారు. దీని నెలవారీ ధర రూ.149, ఇది రెండు పరికరాల్లో ఒకేసారి స్ట్రీమింగ్ సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్ 1080జూ ఖీఎణ రిజల్యూషన్‌కు మద్దతు ఇస్తుంది. ఇది పెద్ద స్క్రీన్‌లపై వీక్షణ అనుభవాన్ని మరింత మెరుగ్గా చేస్తుంది. సూపర్ ప్లాన్ జియో హాట్‌స్టార్ మొత్తం కంటెంట్ లైబ్రరీని అందిస్తుంది. ఇందులో బేస్ ప్యాక్‌లో హాలీవుడ్ కంటెంట్ కూడా ఉంది. అయితే ఈ ప్లాన్ కూడా ప్రకటనలకు మద్దతు ఇస్తుంది. సూపర్ ప్లాన్ త్రైమాసిక సబ్‌స్క్రిప్షన్ రూ. 349కి, వార్షిక ప్లాన్ రూ. 1,099కి అందుబాటులో ఉంది.

**జియో హాట్‌స్టార్ ప్రీమియం ప్లాన్:**

ప్రీమియం ప్లాన్ జియోహాట్ స్టార్ అత్యంత ఖరీదైన, ఫీచర్-రిచ్ సబ్‌స్క్రిప్షన్. ఇది ప్రత్యేకంగా కుటుంబ వినియోగదారులు, పెద్ద స్క్రీన్‌పై అధిక-నాణ్యత కంటెంట్‌ను ఆస్వాదించే వారి కోసం రూపొందించారు. దీని ధర నెలకు రూ.299. త్రైమాసిక, వార్షిక ప్లాన్‌లు వరుసగా రూ.699, రూ.2,199కి అందుబాటులో ఉన్నాయి. ఈ ప్లాన్ ఒకేసారి నాలుగు పరికరాల్లో స్ట్రీమింగ్‌ను అనుమతిస్తుంది. డాల్బీ విజన్ మద్దతుతో కంటెంట్‌ను 4ఖ రిజల్యూషన్‌లో వీక్షించవచ్చు. హాలీవుడ్ కంటెంట్ ఇప్పటికే చేర్చబడినప్పటికీ, ప్రీమియం ప్లాన్ లైవ్ స్పోర్ట్స్, లైవ్ షోలు మినహా అన్ని కంటెంట్‌కు ప్రకటన-రహిత ప్రాప్యతను అందిస్తుంది. మీరు మీ మొబైల్ పరికరంలో మాత్రమే కంటెంట్‌ను చూస్తూ, తక్కువ ధరకు కంటెంట్‌ను ఆస్వాదించాలనుకుంటే మొబైల్ ప్లాన్ మీకు సరైనది. అదే సమయంలో మొబైల్, టీవీ రెండింటిలోనూ నాణ్యతలో కంటెంట్?ను చూసే వారికి సూపర్ ప్లాన్ సమతుల్య ఎంపికగా ఉంటుంది. మీరు 4ఖ నాణ్యతతో కూడిన ఎక్కువ పరికరాల్లో చూస్తే ప్రకటన-రహిత అనుభవాన్ని కోరుకుంటే ప్రీమియం ప్లాన్ ఉత్తమ ఎంపిక.

## భారత్ యూరప్ కీలక ఒప్పందంతో..

## మన తెలంగాణ, ఏపీకి కలిగే ప్రయోజనాలు ఇవే



భారత్‌యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(FTA) విజయవంతంగా ముగిసింది. ఇది భారత్ ఎగుమతులను 64 లక్షల కోట్లకు పెంచుతుందని అంచనా. ఈ ఒప్పందం భారతీయ తయారీదారులు, రైతులకు జుఖ మార్కెట్లను తెరుస్తుంది, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు ప్రోత్సాహాన్నిస్తుంది.భారత్, యూరోపియన్ యూనియన్‌లు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (FTA) విజయవంతంగా ముగించాయి. వాషింగ్టన్ సుంకాల విధానాల వల్ల ఏర్పడిన అస్థిర ప్రపంచ వాతావరణం, వాణిజ్య అడ్డంకుల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఖీూ యూరోపియన్ యూనియన్‌కు భారత్ ఎగుమతులను రూ.64 లక్షల కోట్లు పెంచుతుందని భావిస్తున్నారు. ఇది భారతదేశ నావీజులు, తయారీదారులు, రైతులు, నిపుణులకు జుఖ మార్కెట్లను కూడా తెరుస్తుంది. ఇది 9,425 టారిఫ్ లైన్లను తొలగించడం, వస్త్రాలు, దుస్తులు, తోలు, రత్నాలు, నగలు, హస్తకళలు, టీ, సుగంధ ద్రవ్యాలు, సముద్ర ఉత్పత్తులు, అలాగే ఇంజనీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలతో సహా హైటెక్ ఎగుమతుల వంటి శ్రమ-ఇంటెన్సివ్ రంగాలకు మార్కెట్ ప్రాప్యతను పెంచాలని ప్రతిపాదిస్తుంది.ఈ అంశాలన్నింటిలో ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ అనేక రాష్ట్రాలకు భారీ ప్రయోజన చేకూరనుంది. వాటిలో మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్? కూడా ఉన్నాయి. ఈ ఒప్పందం చిన్న రాష్ట్రాలకు, పెద్ద రాష్ట్రాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుండి తమిళనాడు వరకు డజనుకు పైగా రాష్ట్రాలు, పెద్దవి, చిన్నవి రెండూ ఎగుమతి ప్రయోజనాలు పొందనున్నాయి. ఈ ఒప్పందం నుండి తెలంగాణ, ఏపీ ఏ విధంగా ప్రయోజనం పొందుతాయో ఇప్పుడు చూద్దాం..

**తెలంగాణ..**

తెలంగాణ రాష్ట్రం వస్త్ర, అధునాతన తయారీ రంగాల సమతుల్య కలయిక నుండి ప్రయోజనం పొందుతుంది. హైదరాబాద్-వరంగల్ లింక్ వస్త్ర, దుస్తులు ఎగుమతులను విస్తరించగలదు, మీూవీజులు, శ్రమ-ఇంటెన్సివ్ యూనిట్లలో ఉపాధిని పెంచుతుంది. హైదరాబాద్ ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు పెరుగుతాయి. ఇది అధిక-విలువైన ప్రపంచ సరఫరా గొలుసులలో రాష్ట్ర పాత్రను బలోపేతం చేస్తుంది.

**ఆంధ్రప్రదేశ్..**

యూరోపియన్ యూనియన్ నుండి పెరుగుతున్న డిమాండ్, విలువ జోడింపు ద్వారా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత ఎగుమతి ఆర్థిక వ్యవస్థ బలంగా ప్రయోజనం పొందుతుందని భావిస్తున్నారు. విశాఖపట్నం, కాకినాడలలో రొయ్యలు, సముద్ర ఆహార ఎగుమతులు పెరుగుతాయని, మత్స్య, ప్రాసెసింగ్, కోల్డ్-చైన్ రంగాలలో ఉపాధిని సృష్టిస్తుందని భావిస్తున్నారు.



# 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ

**ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ.. జాతిరత్నాలు.. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్న యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి..**

'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ నటీనటులు: నవీన్ పోలిశెట్టి - మీనాక్షి చౌదరి - రావు రమేష్ - తారక్ పొన్నప్ప - చమ్మక్ చంద్ర - మహేష్ మాస్టర్ రేవంత్ తదితరులు సంగీతం: మిక్కీ జే మేయర్ ఛాయాగ్రహణం: యువరాజ్ నిర్మాతలు: నాగవంశీ - సాయి సౌజన్య రచన: నవీన్ పోలిశెట్టి - చిన్మయి ఘాట్రాజు దర్శకత్వం: మారి

ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ.. జాతిరత్నాలు.. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్న యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి.. కొంత విరామం తర్వాత అనగనగా ఒక రాజుగా ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సంక్రాంతి కానుకగా ఈ రోజే విడుదలైన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: గోదావరి ప్రాంతానికి చెందిన రాజు (నవీన్ పోలిశెట్టి) పేరుకు జమీందారు కుటుంబ వారసుడే కానీ.. ఆస్తులన్నీ కరిగిపోవడంతో సామాన్యుడిలాగే జీవిస్తుంటాడు. తాను దర్జాగా బతకాలంటే బాగా డబ్బున్న అమ్మాయిని పెళ్లి చేసుకోవడమే మార్గమని భావించిన రాజు.. ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెడతాడు. అనేక సంబంధాలు చూశాక చివరికి పక్క ఊరికి చెందిన జమీందారు కుటుంబానికే చెందిన చారులత (మీనాక్షి చౌదరి)తో పెళ్లాడాలని నిర్ణయించుకుంటాడు. ఆమెను ప్రేమలోకి దించడానికి తన మిత్ర బృందంతో కలిసి అనేక ప్రణాళికలు వేస్తాడు. అవన్నీ ఫలించి చారులత.. రాజును ప్రేమిస్తుంది. చారులత తండ్రి కూడా వీరి పెళ్లికి అంగీకరిస్తాడు. ఇద్దరికీ ఘనంగా వివాహం జరిపిస్తాడు. కానీ పెళ్లి తర్వాతే చారులత కుటుంబం గురించి ఒక షాకింగ్ విషయం తెలుస్తుంది రాజుకు. ఆ విషయం ఏంటి.. అది తెలిశాక అతనెలా స్పందించాడు.. చారులతతో రాజు ప్రయాణం ఎలా సాగింది.. అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: నవీన్ పొలిశెట్టి.. చిన్న హింట్ ఇస్తే అల్లుకుపోయే రకం. అతడికి కావాల్సిందల్లా తన టైమింగ్ కు సరిపోయే క్యారెక్టర్.. కొంచెం విషయం ఉన్న కథ. అవి కుదిరాయంటే తన పెర్ఫామెన్సుతో సినిమాను తీసుకెళ్లి మరో స్థాయిలో నిలబెట్టగల ప్రత్యేకమైన ప్రతిభ అతడిది. సొంతంగా కంటెంట్ క్రియేట్ చేసిన అనుభవం ఉండడంతో తన బలానికి తగ్గట్లు తన పాత్రను.. సన్నివేశాలను మలుచుకోవడంలో భాగంగా రైటింగ్ లోనూ ఒక చేయి వేస్తుంటాడు నవీన్. ఈసారి అతను చిన్మయి ఘాట్రాజు అనే రచయితతో కలిసి సొంతంగా కథ-స్క్రీన్ ప్లే-మాటలు రాసుకుని మరీ రంగంలోకి దిగాడు. తన శైలికి నప్పే పాత్రను తనే తీర్చిదిద్దుకోవడంతో 'అనగనగా ఒక రాజు'లో అతడికి ఎదురే లేకపోయింది. గోదావరి ప్రాంతంలో ఆడంబరంగా బతికే జమీందారు వారసుడి పాత్రను అణువణువునా ఎక్కించుకుని ఆ పాత్రలో నవీన్ జీవించేయడంతో ప్రేక్షకులకు కావాల్సినంత వినోదం అందుతుంది. యువత మాత్రమే కాక ఫ్యామిలీ ఆడియన్స్ సైతం ఎంజాయ్ చేసేలా వినోదాల వల్లరిగా 'అనగనగా ఒక రాజు' తెరకెక్కింది. కొంచెం ఎమోషనల్ టచ్ కూడా ఉన్న ఈ చిత్రం సంక్రాంతికి పర్ఫెక్ట్ ఎంటర్టైనర్. 'మింగ మెతుకు లేకపోయినా మీసాలకు సంపెంగ నూనె..' సామెతను గుర్తు చేసే పాత్ర 'అనగనగా ఒక రాజు'లో హీరోది. ఇలాంటి టిపికల్ క్యారెక్టర్ నవీన్ చేతికి చిక్కితే అతను చెడుగుడు ఆడకుండా ఎలా ఉంటాడు? కాకపోతే నవీన్ ఇప్పటిదాకా చేసిన సినిమాల్లో తన స్టైల్ చూసి.. గోదావరి భాష-యాసను అతనెంత ఆకళింపు చేసుకుంటాడో అన్న సందేహాలు కలుగుతాయి. కానీ ఆ సందేహాలను పటాపంచలు చేస్తూ ఈజీగా క్యారెక్టర్లో ఒదిగిపోయాడు నవీన్. తొలి సన్నివేశం నుంచే అతడి ఫ్లో మొదలైపోతుంది. జమీందారు వారసుడినంటూ బిల్డప్పులిస్తూ హడావుడి చేస్తూ సాగే తన క్యారెక్టర్ తో త్వరగా కనెక్ట్ అయిపోతాం. ఆ తర్వాత అతడి పెళ్లి ప్రయత్నాలతో కథ మరింత ఊపందుకుంటుంది. హీరోయిన్ని పడేయడానికి అతడు వేసే ప్రణాళికల చుట్టూ నడిచే సీన్లు భలేగా పేలాయి. ఓవైపు ట్రెండీగా అనిపించే సీన్లు.. ఇంకోవైపు నవీన్ పెర్ఫామెన్స్.. మరోవైపు అదిరిపోయే డైలాగులతో ప్రతి సీన్లోనూ ఎంటర్టైన్మెంట్ అదిరిపోతుంది. హీరోకు అంతా అనుకూలంగా సాగిపోతుంటే.. ఇంటర్వెల్ దగ్గర కథలో ఏదో ఒక మలుపు ఉంటుందని.. హీరోకు షాక్ తగులుతుందని అర్థమైపోతుంది. అందుకు తగ్గట్లే ట్విస్ట్ ఉంటుంది. అది బాగా పేలింది. ఇంటర్వెల్ తర్వాత కూడా 'అనగనగా ఒక రాజు' ఫన్ మూడ్ కొనసాగుతుంది. సన్నివేశాలు మంచి టెంపోతో సాగుతాయి. హీరోయిన్ని పెళ్లి చేసుకోవాలని సెటిలైపోవాలని హీరో అనుకుంటే.. మరింత ఇబ్బందుల్లో పడడంతో కథ రసకందాయంలో పడుతుంది. ఇక తన కష్టాలన్నీ తీర్చుకోవడానికి ప్రెసిడెంటుగా పోటీ చేయాలని హీరో నిర్ణయించుకున్నాక రూరల్ పాలిటిక్స్ చుట్టూ కథ నడుస్తుంది. ఈ దశలో కథనం కొంచెం నెమ్మదిస్తుంది. సన్నివేశాలు కూడా రొటీన్ అనిపిస్తాయి. చాలా సినిమాల్లో చూసిన సీన్లే ఇందులోనూ కనిపిస్తాయి. ఫ్లో కొంచెం దెబ్బ తింటున్న దశలో మళ్లీ నవీన్ అందుకుని కావాల్సిన ఎంటర్టైన్మెంట్ ఇచ్చేస్తాడు. ప్రి క్లైమాక్స్ నుంచి కథ సీరియస్ టర్న్ తీసుకుంటుంది. నవీన్ లో ఇప్పటిదాకా చూడని ఎమోషనల్ యాంగిల్ ఇక్కడ చూస్తాం. అందులోనూ అతను ఆకట్టుకున్నాడు. కొంచెం మెలో డ్రామా ఎక్కువైనట్లు అనిపించినప్పటికీ.. క్లైమాక్స్ ఆకట్టుకుంటుంది. మళ్లీ చివరికి నవ్వులతోనే ప్రేక్షకులను థియేటర్ నుంచి బయటికి పంపిస్తాడు పొలిశెట్టి. సంక్రాంతి సీజన్లో పర్ఫెక్టుగా ఫిట్ అయ్యే కథ కావడం.. నవీన్ పొలిశెట్టి నాన్ స్టాప్ గా ఎంటర్టైన్ చేయడం 'అనగనగా ఒక రాజు'కు అతి పెద్ద బలాలు. కంటెంట్ పరంగా ఈ చిత్రం 'సంక్రాంతి విన్నర్' అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. నటీనటులు: ఎలాంటి సినిమా చేసినా.. అందులో ఎంతమంది ఆర్టిస్టులున్నా ప్రేక్షకుల దృష్టంతా తన మీదే నిలిచేలా చేసుకునే స్పెషల్ టాలెంటు నవీన్ పొలిశెట్టిది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'లో అనుష్కను సైతం డామినేట్ చేసిన ఘనత తన సొంతం. 'అనగనగా ఒక రాజు'లో అయితే పూర్తిగా అతడి వన్ మ్యాన్ షోను చూడొచ్చు. గోదావరి ప్రాంత మనుషుల ఆహార్యాన్ని.. తీరును.. భాషను యాసను పూర్తిగా ఆకళింపు చేసుకుని రాజు పాత్రలో అతను పెర్ఫామ్ చేసిన తీరుకు ఫిదా అయిపోతాం. నాన్ స్టాప్ ఫన్ తో 'స్టార్ ఎంటర్టైనర్' అని తనకున్న ట్యాగ్ కు పూర్తి న్యాయం చేశాడు నవీన్. కామెడీ ఎంత బాగా చేశాడో.. ఎమోషన్లను కూడా అంతే పండించాడు. హీరోయిన్ మీనాక్షి చౌదరి తన పాత్రలో చక్కగా ఒదిగిపోయింది. అందంగా కనిపిస్తూనే అభినయంతోనూ ఆకట్టుకుంది. రావు రమేష్ చిన్న పాత్రలో ఓకే అనిపించాడు. ఆయనకు స్క్రీన్ టైమ్ తగ్గింది. నెగెటివ్ రోల్ లో తారక్ పొన్నప్ప బాగానే చేశాడు. సహాయ పాత్రల్లో చమ్మక్ చంద్ర.. మహేష్ బాగా చేశారు. సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ 'బుల్లిరాజు' రేవంత్ బాగా ఎంటర్టైన్ చేశాడు. సాంకేతిక వర్గం: 'అనగనగా ఒక రాజు'కు సాంకేతిక హంగులు బాగా కుదిరాయి. మిక్కీ జే మేయర్ తన శైలికి భిన్నంగా మంచి ఊపున్న పాటలు ఇచ్చాడు. 'భీమవరం బాల్మా' పాట బాగా పేలింది. మిక్కీ నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకుంటుంది. యువరాజ్ ఛాయాగ్రహణం బావుంది. విజువల్స్ సినిమా శైలికి తగ్గట్లు సాగాయి. సితార సంస్థ సంస్థ స్థాయికి తగ్గట్లే ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నాయి. నవీన్ పోలిశెట్టి.. చిన్మయి ఘాట్రాజు కలిసి రాసిన స్క్రిప్ట్ సినిమాకు మేజర్ హైలైట్. వీళ్లిద్దరూ స్క్రీన్ ప్లేతో మ్యాజిక్ చేశారు. ఆర్గానిగ్గా వినోదం పండేలా చక్కటి సన్నివేశాలు రాసి వాటిని తెర మీద ఎగ్జిక్యూట్ చేశారు. మారి డైరెక్షన్ కూడా మెప్పించింది.

చివరగా: అనగనగా ఒక రాజు..

నవీన్ పోలిశెట్టి షో రేటింగ్- 2.75/5



# దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ కి సర్వం సిద్ధం.. కానీ!



ఈ మధ్యకాలంలో సినిమా, రాజకీయ, క్రికెట్ రంగాలకు చెందిన ప్రముఖుల బయోపిక్స్ ను తెరపైకి తీసుకొస్తూ మనకు తెలియని ఎన్నో విషయాలను ఈ సినిమాల ద్వారా తెలియజేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా చారిత్రక అంశాలను కూడా తెరపైకి తీసుకొస్తున్నారు. అయితే ఇప్పుడు ఏకంగా భారతీయ సినిమా పితామహుడైన దుండిరాజ్ గోవింద్ ఫాల్కే బయోపిక్ ను తెరపైకి తీసుకురాబోతున్నారు. భారతీయ సినీ నిర్మాత, దర్శకుడు, స్క్రీన్ ప్లే రచయితగా పేరు దక్కించుకున్న ఈయన దాదాసాహెబ్ ఫాల్కేగా ప్రసిద్ధి చెందారు. ముఖ్యంగా 1913లో తన మొదటి సినిమా తీసిన ఈయన.. తన జీవిత కాలంలో 95 ఫీచర్ ఫిల్మ్స్ నిర్మించి పేరు దక్కించుకున్నారు. ెూశ్రీంశీ =ఖుఃు - 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ ఇక ఈయన పేరు మీద గానే సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన అతి తక్కువ మందికి మాత్రమే దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందిస్తూ వారికంటూ ఒక స్థానాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ నేపథ్యంలోనే బాలీవుడ్ లో ఈ దాదాసాహెబ్ ఫాల్కే జీవిత కథ ఆధారంగా బయోపిక్ ను తెరకెక్కించడానికి సిద్ధం అయ్యారు. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్, రాజ్ కుమార్ హిరానీ. నిజానికి ఈ సినిమా స్క్రిప్ట్ ఎప్పుడో మొదలయ్యింది. కానీ కొన్ని కారణాలవల్ల స్క్రిప్ట్ ప్రక్రియ ఆగిపోవడంతో అభిమానులు కూడా కాస్త నిరాశ వ్యక్తం చేశారు. ెూశ్రీంశీ =ఖుఃు - నిర్మాతకు కారు.. ఓ ట్విస్ట్ ఇచ్చిన రావిపూడి అయితే ఇప్పుడు తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. రాజ్ కుమార్ హిరానీ , అమీర్ ఖాన్ ల సహకారం తిరిగి పట్టాలపైకి వచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు తిరిగి ప్రారంభమైనట్లు సోషల్ మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా దాదాసాహెబ్ ఫాల్కే జీవితం గురించి చెబుతూనే సమకాలీనంగా ప్రేక్షకులకు అనిపించాలని అమీర్ ఖాన్ భావిస్తున్నారట. అందులో భాగంగానే ఇప్పటి నేటివిటీకి తగ్గట్టుగా సినిమాను రూపొందించాలని అమీర్ ఖాన్, రాజ్ కుమార్ హిరానీ భావిస్తున్నారు. ఇక అన్నీ అనుకున్నట్లు జరిగితే మార్చి నుండి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజమౌళితో పోల్చడంపై అనిల్ ఏమన్నారంటే.. ముఖ్యంగా సున్నితమైన స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్ర బృందం చాలా జాగ్రత్తగా ముందుకు వెళుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా రాజ్ కుమార్ హిరానీ చివరిగా షారుక్ ఖాన్ తో ఢంకీ సినిమా చేశారు. అయితే ఈ సినిమాకి సోషల్ మీడియాలో వచ్చిన అభిప్రాయాలను ఆయన దృష్టిలో పెట్టుకొని.. ఇకపై సోషల్ మీడియాలో చర్చలకు ఛాన్స్ ఇవ్వకుండా ఈ సినిమాను తెరకెక్కించాలని భావిస్తున్నారట. మరొకవైపు అమీర్ ఖాన్ కూడా ఈ సినిమాపై ఎటువంటి విమర్శలకు చోటు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. బుక్ మై షో.. సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద ఎవరి జోరు ఎంత? ఇదిలా ఉండగా అమీర్ ఖాన్, హిరానీ గతంలో పీకే , 3 ఇడియట్స్ వంటి బ్లాక్ బాస్టర్ విజయాలను అందించారు. ఈ నేపథ్యంలోనే మళ్లీ ఇద్దరి కాంబినేషన్లో ఈ బయోపిక్ రాబోతుండడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ముఖ్యంగా రాజకుమారి హిరానీ సున్నితమైన విషయాలను తెరపై చూపించేటప్పుడు తరచూ వివాదాలు ఎదుర్కొంటున్నాడు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు ఒక బయోపిక్ కాబట్టి.. ఏదైనా తప్పు జరిగితే విమర్శలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందనే వార్తలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ప్రస్తుతం వీరిద్దరూ 3 ఇడియట్స్ సీక్వెల్ పై పనిచేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తవ్వగానే తిరిగి దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ ను ప్రారంభించనున్నట్లు

# మన శంకరవరప్రసాద్ గారు.. 2వ రోజు టోటల్ ఎంత వచ్చాయంటే..




సంక్రాంతి పండుగ బాక్సాఫీస్ వద్ద ఇప్పుడే అసలు సిసలైన జోరు మొదలైంది. మెగాస్టార్ చిరంజీవి తన వింటేజ్ మేనరిజమ్స్‌తో థియేటర్లలో చేస్తున్న రచ్చకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. అనిల్ రావిపూడి తన మార్క్ కామెడీతో చిరంజీవిని పర్ఫెక్ట్‌గా ప్రజెంట్ చేయడంతో, 'మన శంకర వరప్రసాద్ గారు' (మీ+) సినిమాకు ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా కేవలం అభిమానులకే కాకుండా, సామాన్య ప్రేక్షకులకు కూడా ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తోంది. ెూశ్రీంశీ =ఖుఃు - దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ కి సర్వం సిద్ధం.. కానీ! మొదటి రోజు నుంచే రికార్డు స్థాయి వసూళ్లను రాబడుతున్న ఈ సినిమా, రెండో రోజు కూడా అదే జోరును కొనసాగించింది. పండుగ సెలవులు ప్రారంభం కావడంతో అన్ని సెంటర్లలోనూ థియేటర్లు హౌస్ ఫుల్ బోర్డులతో కనిపిస్తున్నాయి. కేవలం సింగిల్ స్క్రీన్స్‌లోనే కాకుండా, మల్టీప్లెక్స్‌లలో కూడా ఈ మెగా ఎంటర్‌టైనర్‌కు టికెట్లు దొరకడం గగనమైపోతోంది. బుక్ మై షో వంటి ప్లాట్‌ఫారమ్స్‌లో టికెట్ల కోసం ఆడియన్స్ పోటీ పడుతున్నారు. ఇక అసలు వసూళ్ల విషయానికి వస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' రెండు రోజుల్లోనే భారీ మార్కును అందుకుంది. ఈ సినిమా కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 120 కోట్ల రూపాయల గ్రాస్‌ను వసూలు చేసి సరికొత్త రికార్డు క్రియేట్ చేసిందని మేకర్స్ పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. ఒక కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఈ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. అనిల్ రావిపూడి వరుసగా ఆరోసారి 100 కోట్ల క్లబ్‌లో చేరడం మరో రికార్డ్. 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ ఈ సందర్భంగా అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదికగా ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. తన కెరీర్‌లో ఈ సంక్రాంతి ఎంతో ప్రత్యేకమైనదని, కేవలం రెండు రోజుల్లోనే 120 కోట్లకు పైగా గ్రాస్ సాధించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రేక్షకులను నవ్వించడమే తన లక్ష్యమని, చిరంజీవి గారిని అలా సెలబ్రేట్ చేసుకోవడం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని ఆయన తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సినిమా సక్సెస్ మీట్‌లో కూడా అనిల్ తనపై వచ్చే ట్రోల్స్ గురించి చాలా స్పోర్టివ్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో తన గురించి వచ్చే మీమ్స్ చూసి తాను కూడా ఎంజాయ్ చేస్తానని, కానీ బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణే తన కష్టానికి దక్కిన ప్రతిఫలమని ఆయన చెప్పారు. ఇక ముందు ముందు పండుగ సెలవులు ఇంకా ఉండటంతో, ఈ సినిమా వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే 10 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైన ఈ చిత్రం, లాంగ్ రన్‌లో మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది. మెగాస్టార్ మ్యాజిక్ అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ తోడవ్వడంతో, 'మన శంకర వరప్రసాద్ గారు' ఈ సంక్రాంతికి అసలైన విన్నర్‌గా నిలిచారని ఫ్యాన్స్ చెబుతున్నారు.

# తొలి సినిమాతోనే విమర్శలు.. టాక్సిక్ టీజర్ బ్యూటీ షాకింగ్ నిర్ణయం!



ఇదిలా ఉండగా ఈ సినిమా నుండి హీరో యష్ పుట్టినరోజు సందర్భంగా.. ఆయన పాత్రను రివీల్ చేస్తూ విడుదల చేసిన టీజర్ ద్వారా భారీ పాపులారిటీ అందుకుంది బీట్రిజ్ టౌఫెన్ బాచ్. టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. ప్రముఖ లేడీ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో యష్ హీరోగా వస్తున్న చిత్రం ఇది.. నయనతార , హుమా ఖురేషి, కియారా అద్వానీ, తారా సుతారియా తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని వెంకట్ కే నారాయణ , యష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్ స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై మార్చి 19వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇకపోతే ఈ సినిమాలో ప్రముఖ హాలీవుడ్ బ్యూటీ కీలక బీట్రిజ్ టౌఫెన్ బాచ్ పాత్ర పోషించారు. దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ కి సర్వం సిద్ధం.. కానీ! ఇదిలా ఉండగా ఈ సినిమా నుండి హీరో యష్ పుట్టినరోజు సందర్భంగా.. ఆయన పాత్రను రివీల్ చేస్తూ విడుదల చేసిన టీజర్ ద్వారా భారీ పాపులారిటీ అందుకుంది బీట్రిజ్ టౌఫెన్ బాచ్. ఇందులో కారులో హీరో యష్ తో చేసిన బోల్డ్ సన్నివేశం సోషల్ మీడియాలో విమర్శలకు దారి తీసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈమెపై అణుచిత వ్యాఖ్యలు చేస్తూ చాలా మంది ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు సెన్సార్ చేయని ఈ టీజర్ కట్ పై కొనసాగుతున్న చర్చల మధ్య రాత్రికి రాత్రి సంచలనంగా మారిపోయిన ఈమెను ఇంస్టాగ్రామ్ ఖాతాలో కూడా చాలామంది విమర్శించారు. 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ అలా సోషల్ మీడియా వేదికగా తనపై పెరిగిపోతున్న వ్యతిరేకతకు విసిగిపోయిన ఈమె ఊహించని నిర్ణయం తీసుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. విషయంలోకి వెళ్తే తనపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో తన ఇంస్టాగ్రామ్ ఖాతాను డీ యాక్టివేట్ చేసింది. ముఖ్యంగా నెటిజన్స్ నుండి అనవసరమైన శ్రద్ధ, విమర్శలు ఎదుర్కోవడంతో వాటిని నివారించడానికి ఇలా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారగా ఇది చూసిన కొంతమంది యష్ అభిమానులు.. పాపం తొలి ఇండియన్ మూవీతోనే ఈమె విమర్శలు ఎదుర్కొంటోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. నిర్మాతకు కారు.. ఓ ట్విస్ట్ ఇచ్చిన రావిపూడి ఇకపోతే ఈ సినిమా టీజర్ లో చూపించిన అశ్లీలతపై ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ కి ఫిర్యాదు చేసింది. ఈ టీజర్ లోని దృశ్యాలు మహిళల గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని , కన్నడ సంస్కృతిని కించపరిచేలా ఉన్న ఈ టీజర్ ను వెంటనే తొలగించాలి అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ డిమాండ్ చేశారు. అటు దీనిపై స్పందించిన మహిళా కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. ఇక మరొకవైపు సామాజిక కార్యకర్త దినేష్ కళ్ళపల్లి కూడా అభ్యంతరకర దృశ్యాలపై సెన్సార్ బోర్డుకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన సెన్సార్ బోర్డు ఈ టీజర్ ను నేరుగా యూట్యూబ్లో విడుదల చేశారు. దీని అధికార పరిధికి వెలుపల ఉన్న దేనికైనా సరే సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేసే నిబంధన లేదు అని బోర్డ్ స్పష్టం చేసింది.